ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 357, పేజీలు : 10+4 వెల : 6.50

భారత్ జోడో యాత్రలో రాహుల్ డూప్: అసోం సిఎం 5లో

విజయ్ పొలిటికల్ ఎంట్రీ! త్వరలో కొత్త పార్టీ



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ

## కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు

**న్యూఢిల్లీ,జనవరి 26:** భారత రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం దేశమంతా ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో దేశ ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ ఉదయం జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని మోడీ సందర్శించడంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ≫2

# నియంతృత్వ ధోరణికి చరమగీతం



శుక్రవారం రిపబ్లిక్‌డే సందర్భంగా పబ్లిక్‌గార్డెన్స్‌లో ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళిసై

### రూ. 2 లక్షల రుణమాఫీకి బ్యాంకులతో సంప్రదింపులు

### ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యం సంక్షేమమే

### క్షేత్రస్థాయిలో ప్రజావాణి అమలు

### రిపబ్లిక్‌డే సందర్భంగా గవర్నర్ తమిళిసై ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి26:** మన రాజ్యాంగం ఎంతో మహోన్నతమైందని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందుచూపుతో వ్యవహరించి దానిని తయారు చేశారని చెప్పారు. అన్ని వర్గాల ఆశలు,ఆశయాల సాధనకు రాజ్యాంగం తోడ్పడిందని వివరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో శుక్రవారం ఉదయం జాతీయ పతకాన్ని ఆమె ఎగురవేశారు. అంతకు ముందు గవర్నర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,సిఎస్ శాంతికుమారి, అధికారులు స్వాగతం పలికారు. పోలీసులు, సైనికుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. మన దేశం,భిన్న జాతులు, మతాలు, కులాల సమాహారమని తమిళిసై అన్నారు. అందరినీ ఐక్యంచేసి ఒకేజాతిగా నిలబెట్టిన ఘనత రాజ్యాంగానిదేనని చెప్పారు.

74 యేళ్ల దిగ్విజయంగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశ ముందుకు సాగడం నిజంగా ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. ఈ ఘనత రాజ్యాంగ నిర్మాతలకు,ఈ దేశ ప్రజలకు దక్కుతుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించినప్పుడు ప్రజలే కార్యోన్ముకులై తమ పోరాటాలు, తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి ≫2

## 231 మంది ఖైదీలకు సర్కార్ క్షమాభిక్ష

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుధీర్ఘ కాలంగా జైల్లో మగ్గుతున్న ఖైదీలకు సర్కారు క్షమాబిక్ష ప్రసాదించింది. ఈ మేరకు హోం శాఖ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. సర్కారు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జైళ్లలో వున్న 231 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు విడుదల కాను న్నారు. వీరిలో జీవిత ఖైదు శిక్ష పడ్డ ఖైదీలు 212 మంది ఇతర కేసుల్లో శిక్ష పడ్డ వారు 19 మంది వున్నారు. సర్కారు ఆదేశాల ప్రకారం చర్లపల్లి జైలు నుంచి ఎక్కువ సంఖ్యలో ఖైదీలు విడుదల కానున్నారు. వీరి తరువాత చంచల్‌గూడ, వరంగల్ సెంట్రల్ జైలు నుంచి కూడా భారీగానూ ఖైదీలు విడుదల కానున్నారు. అయితే జీవిత ఖైదీలకు సర్కారు క్షమాబిక్ష ప్రసాదించిన తాలూకు ఉత్తర్వులు జైళ్ల అధికారులకు అధికారికంగా అందలేదు. శనివారం నాడు ఈ ఆదేశాలు అందే వీలుంది. ఆ తరువాత ఆదివారం లేదా సోమవారం నాడు ఖైదీల విడుదల అయ్యే అవకాశాలున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు 2016లో ఒకసారి, 2020లో మరోసారి సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు సర్కారు క్షమాబిక్ష ప్రసాదించగా రెండు సందర్భాలలో కలిపి 400 మంది వరకు ఖైదీలు విడుదలయ్యారు. ఆ తరువాత పలువురు రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రముఖులు, హక్కుల సంఘాల నేతలు పలుమార్లు ప్రభుత్వాన్ని ఈ విషయమై కోరినా అనేక కారణాల వల్ల ఇది అమలు కాలేదు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాబిక్ష ప్రసాదించాలని నిర్ణయించి ఈ మేర కు ఆదేశాలు జారీ చేసింది.

## 'సంక్షేమం' అమలుకు ద్విముఖవ్యూహం

- బడ్జెట్ ముందే మరో రెండు హామీలు
- పన్నుల భారానికి విముఖం
- సంపద సృష్టి-రాబడి పెంపు
- కొత్త సర్కార్ ఆర్థిక వ్యూహం

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** ఆదాయాన్ని పెంచి ప్రజలకు పంచాలని, ప్రజలకిచ్చిన గ్యారెంటీ హామీలను విడతల వారీగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సంపద పెంచి సంక్షేమ ఫలాల అందజేత దిశగా అధికారులకు ప్రభుత్వం దిశానిర్ధేశం చేస్తోంది. కీలక శాఖల్లో రాబడులను పెంచుకునేందుకు, ప్రజలపై ఎటువంటి భారం మోపకుండా ఉన్నంతలో ఆదాయ మార్గాలను విస్తృతం చేసుకోవాలనే వ్యూహంతో సరికొత్త ప్రణాళికలను అమలులోకి తెస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఇతర గ్యారంటీలను కూడా ప్రజాబాహుళ్యంలోకి తీసుకొచ్చి అమలు చేయాలని కసితో ప్రభుత్వం ఆదాయ వనరుల సమీకరణపై దృష్టి పెట్టింది. ఎన్నికలకు ముందే ఎంత కష్టమైనా మరో రెండు గ్యారెంటీలను అమలు చేసి తీరేందుకు వీలుగా ఆర్థికంగా ఖజానాను పరిపుష్టం చేసుకుంటోంది. ప్రజలకు భారంలేని రీతిలో ఖజానాకు రాబడిని చేర్చేందుకు పావులు కదుపుతోంది.

తాజాగా పలు శాఖల్లో ప్రజలపై భారంగా మోపకుండా రాబడులను పెంచుకునే వ్యూహాలకు ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు సత్ఫలితాలినిస్తున్నాయి. ఖజానాకు లీకేజీలు కట్టడితోపాటే ఇతర అక్రమాల కట్టడితో ఆదాయాన్ని పెంచుకునే లక్ష్యాలు విజియవంతమవుతున్నాయి. పన్నుల ఎగవేతల భరతం పడుతూ వాణిజ్య పన్నుల శాఖ ఆదాయం పెంచుకుంటోంది. పన్ను రాబడుల్లో అధునాతన, సాహసోపేత నిర్ణయాలను అమలు చేస్తోంది. వ్యాపారాలు చేయకుండానే చేసినట్లుగా చూపుతూ బోగస్ బిల్లులతో ఖజానాకు కన్నం వేస్తున్న దొంగ వ్యాపారులను గుర్తించి అక్రమ లావాదేవీలపై డేగ కన్ను మోపుతోంది. సరుకులు కొనకుండా, ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా రీఫండ్ పేరుతో ప్రభుత్వానికి టోకరా వేస్తున్న అక్రమార్కులను సీటీ అధికారుల ప్రత్యేక బృందాలు గుర్తించాయి. తద్వారా వందల కోట్ల పన్ను ఆదాయాలను ఖజానాకు చేర్చాయి. ఇటువంటి అర్కమాల గుర్తింపునకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు ఇప్పుడు కఠిన చర్యలతో అడ్డుకట్ట వేస్తున్నాయి. తాజాగా వాణిజ్య పన్నుల శాఖ నిర్విహించిన ప్రత్యేక నిఖీలు, అనుమానిత వ్యాపారులపై దాడుల్లో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి. సరుకులు కొనుగోలు చేసినట్లు వాటిని విక్రయించినట్లు సృష్టించిన బోగస్ బిల్లులను గుర్తించారు. ఇప్పటివరకు జీఎస్టీ వసూళ్లు, ఎగవేతలు,తనిఖీలు, రీఫండ్‌లపై పెద్దగా దృష్టిసారించని అధికారులు తాజాగా వచ్చిన ఫిర్యాదులతో అప్రమత్తమయ్యారు. కమిషనర్ టీకే శ్రీదేవి ఆదేశాలతో ఇందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

సరుకులు కొనకుండా, అమ్మకుండా, ఎటువంటి వ్యాపారం నిర్వహించకుండా కేవలం కాగితాలపై బిల్లులను సృష్టించి జీఎస్టీ రిఫండ్ పొందుతున్న వ్యాపారుల వివరాలను ఈ ప్రత్యేక బృందాలు గుర్తించాయి. ఎవరూ గుర్తించని ప్రాంతాలలో వ్యాపార కంపెనీల పేర్లు పెట్టి ఇలా రీఫండ్ వసూళ్లకు దరఖాస్తు చేసుకున్న సంస్థలను ఆయా ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా పరిశీలించిన సందర్భాల్లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. రూ. కోట్లలో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు టర్నోవర్ కాగితాలపై సూచిస్తూ పన్నుల రీఫండ్‌కు దరఖాస్తు చేసున్నట్లు గుర్తించారు. ఇలా పలు కంపెనీలను గుర్తించిన అధికారులు తక్షణ చర్యలకు దిగుతున్నారు. అటువంటి అక్రమాలకు పాల్పడిన కంపెనీలపై చర్యలు, వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. ఎగవేసిన మొత్తాలను పెనాల్టీతో వసూలు చేయడం, వ్యాపారాలు, సంస్థల లైసెన్సులపై చర్యలు తీసుకోవడం వంటి అంశాలను పరిశీలిస్తున్నారు.

రానున్న 2024 25 వార్షిక బడ్జెట్‌లో సొంత వనరుల ఆదాయంపై భారీ ఆశలు పెట్టుకునే అవకాశాల నేపథ్యంలో ఈ ఏడాది లక్ష్యం చేరేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. ఇక రానున్న బడ్జెట్‌లో సొంత వనరుల ఆదాయాలను 10శాతంపైగా పెంచుకోవాలని ఆర్థిక శాఖ లెక్కలు వేస్తోంది. అంచనాలను పెంచుతూ అందుకు వీలుగా వ్యూహాలను ఖరారు చేసుకోవాలని కరాబడి శాఖలకు ఆదేశాలు జారీ చేసింది.

ఈ క్రమంలో రాష్ట్రంలో గతంలో పేరుకుపోయిన ఇసుక రీచ్‌ల వేలం, వాటి రాయల్టీలను పెంచి పారదర్శకంగా ఆదాయం పెంచుకోవాలని భావిస్తోంది. గతంలో భూములు, ఇండ్లు, ప్లాట్లు, వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల మార్కెట్ విలువల సవరణ పట్టణాల్లో రెండేళ్లకు, గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ మూడేళ్లకోసారి సవరించేందుకు ఉన్న నిబంధనలను గత ృభుత్వం సవరించింది. దీంతో ఎప్పుడైనా మార్కెట్ విలువలను సవరించేందుకు ≫2

## ఫిబ్రవరి 17న జిఎస్ఎల్‌వి-ఎఫ్14 ప్రయోగం

### షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్



శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఫిబ్రవరి 17న జిఎస్ఎల్‌వి-ఎఫ్14 రాకెట్‌ను ప్రయోగిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సిఐఎస్ఎఫ్ దళాలచే గౌరవ వందనం అందుకున్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీహరికోటలో జరుగుతున్న వివిధ అంతరిక్ష కార్యక్రమాల గురించి వివరించారు. ఆ తర్వాత మీడియాతోను మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే జిఎస్ఎల్‌వి-ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కనీసం 10 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గతంలో ప్రకటించినట్లుగా 2024లో గగన్‌యాన్ నామ సంవత్సరంగా వివిధ పరీక్షలు, పరిశోధనలు విరివిగా చేస్తున్నామన్నారు. ప్రైవేటు స్టార్టప్‌లను ఎక్కువగా ఆహ్వానిస్తున్నామని, అందులో భాగంగా షార్ నుంచి అగ్నికుల్ ప్రయోగం త్వరంలోనే ఉంటుందన్నారు. స్కై రూట్ సంస్థ ఇప్పటికే తొలి ప్రైవేటు ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరిపిఉందని, ఆ సంస్థ మరో రాకెట్‌ను కూడా ఇక్కడినుంచి ప్రయోగి స్తోందన్నారు. షార్‌లో వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాలు ఏర్పాటవుతున్నాయని, దీనిద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నట్లు చెప్పారు.

**రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి..**

శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా భావిస్తున్న తమిళనాడుకు చెందిన కులశేఖర పట్టణంలో మరో రాకెట్ ప్రయోగ వేదికను రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు షార్ డైరెక్టర్ రాజరాజన్ చెప్పారు. అక్కడి నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మొదటిగా ప్రయోగిస్తామన్నారు. ఇప్పటికే ప్రయోగ వేదిక పనులు జరుగుతున్నట్లు ఆయన చెబుతూ భవిష్యత్‌లో కేవలం ఎస్ఎస్ఎల్‌వి వంటి చిన్నతరహా రాకెట్లు మాత్రమే కాకుండా భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలను కూడా కులశేఖరపట్టణం నుంచి ప్రయోగిస్తామని తెల్చారు. శ్రీహరికోటలోను ఎక్కువ రాకెట్ ప్రయోగాలు జరపడానికి మూడవ ప్రయోగ వేదికను సిద్ధం చేస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిందని ఆయన అన్నారు. చంద్రయాన్-4 ఉపగ్రహాన్ని కూడా ఇస్రో షార్ నుంచి ప్రయోగించనుందని రాజరాజన్ చెప్పారు. అయితే బెంగళూరు శాటిలైట్ సెంటర్‌లో ఈ ఉపగ్రహ తయారీ పూర్తయిన తర్వాత ప్రయోగ సమయం నిర్ధారణ అవుతుందన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి క్రూ మాడ్యూల్ తరహా ప్రయోగాలు, టెస్ట్ వెహికల్ ప్రయోగాలు శ్రీహరికోట నుంచి ముందస్తుగా జరిపి మానవ రహిత ప్రయోగం విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మానవ సహిత గగన్‌యాన్ ఉంటుందని చెప్పారు. ఈలోగానే అంతరిక్షంలో ఇస్రోకు సంబంధించిన స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటివి పూర్తి చేయాల్సి ఉందన్నారు.

## పాస్‌పోర్టుల్లో 'నకిలీ' ప్రకంపనలు

### ఐదు జిల్లాల్లో పాస్‌పోర్టుల తయారీ

### పెరుగుతూపోతున్న నిందితుల జాబితా

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి నకిలీ పాస్‌పోర్టుల వ్యవహారం ప్రకంపనలు రేపుతోంది. మూడేళ్ల క్రితం నిజామాబాద్ లోని బోధన్ కేంద్రంగా వెలుగు చూసిన తప్పుడు పాస్‌పోర్టు కుంభకోణం తీవ్ర సంచలనం రేపడం తెలిసిందే. నాటి ఘటనలో ఒక ఎస్ఐతో పాటు మరో ఎఎస్ఐ, ఏడుగురు బంగ్లాదేశ్ వాసులు అరెస్టు కాగా అప్పట్లో తప్పుడు పాస్‌పోర్టులతో వంద మందికి పైగా విదేశాలకు ఉడాయించగా వారి జాడ నేటికీ తెలియరాలేదు.

ఇక తాజాఘటనలో హైదరాబాద్‌కేంద్రంగా దాదాపు ఏడేళ్లకు పైగా కొనసాగుతున్న నకిలీ పాస్‌పోర్టుల స్కాంను సిఐడి అధికారులు రట్టు చేశారు. ఈ ఘటనలో ఎపి, తెలంగాణల నుంచి 12 మంది నేరగాళ్లతో పాటు హైదరాబాద్, కోరుట్లకు చెందిన ఇద్దరు స్పెషల్ బ్రాంచి అధికారులు అరెస్టయ్యారు. చెన్నైలో పట్టుబడ్డ మరో నేరగాడితో ఈ ముఠాకు సంబంధం వుందని తేలింది. ఈ స్కాంలో హైదరాబాద్, చైన్నైల నుంచి 200కు పైగా శ్రీలంకకు చెందిన వారు ఇంకొందరు నకిలీ పాస్ పోర్టులతో విదేశాలకు పారిపోయినట్లు వెల్లడయ్యింది. తాజా గోల్‌మాల్ వ్యవహారంలో ఒక్క హైదరాబాదే కాకుండా జగిత్యాల, కోరుట్ల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన వారి ప్రమేయం కూడా వుందని తేలింది. నకిలీ పాస్‌పోర్టులు తయారు చేసిన నేరగాళ్లకు ఈ ఐదు జిల్లాలకు చెందిన మరి కొందరు స్పెషల్‌బ్రాంచి అధికారులుకూడాసహాయం చేసినట్లు సిఐడి అధికారులకు సమాచారం అందడంతో ఆ దిశగా విచారణ సాగుతోంది. ఈ కేసులో నిందితుల జాబితా కూడా పెరుగుతోంది.

తెలంగాణలో నకిలీ పాస్‌పోర్టుల తయారీ ఆగడం లేదు. గతంలో హైదరాబాద్‌లోనే ఈతరహా నేరాలు జరగగా ఇప్పుడు ఇతర జిల్లాలకు ఇవి విస్తరించాయి. అప్పట్లో మయన్మార్ దేశానికి చెందిన రోహింగ్యా శరణార్థులు అనేక మంది తప్పుడు పాస్‌పోర్టులతో భారతీయులుగా చలామణి అవడంతో పాటు వీటి సహాయంతో విదేశాలకు పారిపోవడం తెలిసిందే. ఈ గోల్‌మాల్ కార్యకలాపాలకు స్పెషల్ బ్రాంచి అధికారులు కొందరు సహకరించడం అప్పట్లో సంచలనంరేపింది. అప్పట్లో పదుల సంఖ్యలో రోహింగ్యాలను తప్పుడు పాస్‌పోర్టులకేసులో అరెస్టవగా వీరికి సహకరిం ≫2



## 11కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం

### ఆర్‌టిసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆర్టీసి ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 11 కోట్ల మందికి పైగా మహిళలను గమ్యస్థానాలకు చేర్చినట్లు వెల్లడించారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం బస్‌భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ≫2

## పార్లమెంటులో బిఆర్ఎస్ వాణి

### రాష్ట్ర ప్రయోజనాలు, హక్కులే ముఖ్యం

### ఎవరితో సంబంధంలేకుండా పోరాటం

### పార్టీ ఎంపీలకు కెసిఆర్ దిశానిర్దేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి26:** పార్లమెంట్‌లో బిఆర్ఎస్ గళం గట్టిగా వినిపించాలనిఎంపీలకు ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలు,హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు బిఆర్ఎస్ ఎంపీలపైనే ఉన్నాయని, అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పనిచేసేది బిఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నించాలని ఎంపీలకు కెసిఆర్ సూచించారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టమే తప్ప లాభం లేదన్నారు. ఆపరేషన్ మ్యానువల్,ప్రోటోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు. బిఆర్ఎస్ క్షేత్ర స్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదామని పేర్కొన్నారు. త్వరలోనే తాను ప్రజల్లోకి రానున్నట్లు కెసిఆర్ తెలిపారు. విభజన చట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడతామని ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. కృష్ణా బోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం,బలం,దళం బిఆర్ఎస్ మాత్రమేనని ఎంపీ రంజిత్‌రెడ్డి తెలిపారు.

రాష్ట్రం కోసం ఏంచేయాలో కెసిఆర్ దిశానిర్దేశం చేశారన్నారు. ఈసమావేశంలో పార్లమెంటరీ కేశవ రావు, లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావుతో లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సమావేశాల సందర్భంగా ఉభయ సభల్లో పార్టీ తరఫున అనుసరించాల్సి న వైఖరి,వ్యూహంపై కెసిఆర్ దిశానిర్దేశం చేశారు. సర్జరీ అనంతరం కెసిఆర్ పార్టీ నేతలతో తొలిసారిగా సమావేశం నిర్వహించారు.

## యాసంగిలో వరినాట్లు ముమ్మరం 2లో

### 30.43 లక్షల ఎకరాల్లో సేద్యపు పనులు






శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో విశేషంగా ఆకట్టుకున్న యుపి బాలక్‌రామ్, ఇస్రో చంద్రయాన్, నౌకాదళ శకటాలు

# నియంతృత్వ ధోరణికి చరమగీతం

>> రాజ్యాంగం ఇచ్చిందన్నారు. రాజ్యాంగం మార్గదర్శకత్వంలో ముందుకెళ్లడం గర్వించదగ్గ విషయం. ఆ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు ముందుకెళ్తే ప్రజలు ఊరుకోరు. గడిచిన పదేళ్లలో అలాగే వ్యవహరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే రాష్ట్రం సాధించుకున్నాం. నియంతృత్వ ధోరణితో వెళ్లడాన్ని తెలంగాణ సమాజం సహించదు. ఎన్నికల్లో తీర్పు ద్వారా నియంతృత్వ ధోరణికి ప్రజలు చరమ గీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అహంకారం,నియంతృత్వం చెల్లదని విస్పష్టమైన తీర్పు ఇచ్చారు' అని పేర్కొన్నారు.

విధ్వంసానికి గురైన వ్యవస్థలను పునర్ నిర్మించుకుంటాం. రాజ్యాంగ స్ఫూర్తితో పరిపాలిస్తేనే పేదవాడికి అభివృద్ధి ఫలాలుమ అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు కొత్త ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యం. ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. 'మహాలక్ష్మి' కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరీమణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. మిగతా గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, గాడితప్పిన వ్యవస్థలను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడేలా ప్రణాళికలు రచిస్తున్నాం' అని తెలిపారు. 'బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 'సంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించేలా కొత్త ప్రభుత్వం పాలన ఉంటుంది. యువతకు ఉపాధి,ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాం. టిఎస్‌పిఎస్సీ ప్రక్షాళన పూర్తి కాగానే ఉద్యోగాల భర్తీప్రక్రియ చేపడతాం. దీనిపై ఎలాంటి అపోహలకు యువతకు లోనుకావొద్దు, దావోస్ సదస్సులో రూ.40వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. ఇందుకు సిఎం,ఆయన బృందాన్ని అభినందిస్తున్నాం. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రూ.2లక్షల రుణమాఫీకి బ్యాంకులతో సంప్ర దింపులు జరుగుతున్నాయి. ఒక పద్దతి ప్రకారం ఆ ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, రైతులకు ఇచ్చిన మాట నూటికి నూరుశాతం నిలబెట్టుకుంటామని మరొక్కసారి హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజల నుంచి పథకాల కోసం దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయన్నారు. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారీగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందుతోందన్నారు. గడిచిన పదేళ్ల పాలకుల వైఫల్యం ఫలితం, యువతకు ఉపాధి ఉద్యోగాల విషయంలో పూర్తి నిర్లక్ష్యం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమ సారథులైన యువత విషయంలో గతప్రభుత్వం పూర్తి నిర్ధయగా, నిర్లక్ష్యంగా వ్యవహరించిందని తెలిపారు. రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ఈ విషయంలో గట్టి దృష్టి పెట్టింద,టిఎస్పీఎస్సీ ప్రక్షాళన ప్రక్రియ ప్రస్తుతం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీల భర్తీ ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు లోను కావాల్సి న అవసరం లేదన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనం కోసం సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చు కోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం అనితెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రిని,వారి బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇది పారిశ్రామిక వృద్ధికి, తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుం దని విశ్వస్తున్నానని తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు ఒక విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నానని, గత ప్రభుత్వం ఏనాడూ సామాన్యులకు అందుబాటులో లేదని, పేదల కన్నీళ్లు తుడిచే నాదుడు లేని పాలన గతంలో చూశామన్నారు. మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ప్రతి మంగళ,శుక్రవారాలు ప్రజావాణిపేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందు బాటులో ఉంటున్నారన్నారు. ప్రజావాణి కార్యక్ర మాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమిత చేయకుండా క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేసే యోచనలో ఉన్నాం' అని గవర్నర్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగు ణమైన పాలన మొదలైందని, ప్రజల హక్కులను, స్వేచ్ఛను గౌరవించే పాలన తెలంగాణలో ఉందని చెప్పడానికి గర్విస్తున్నానని తెలిపారు.

# యాసంగిలో వరినాట్లు ముమ్మరం

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి జోరుగా సాగుతోంది. అయితే కొన్ని జిల్లాల్లో మాత్రం పంటల సాగు ఆశించిన స్థాయిలో సాగడం లేదు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ విస్తీర్ణంలో 77 శాతం మేర 42,21,985 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో అత్యధికంగా 30,43,290 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. గత ఏడాదితో దీన్ని బేరీజు వేసుకుంటే ఈ సీజనులో దాదాపు 4 లక్షల ఎకరాల్లో తక్కువగా వివిధ పంటలు వేశారు. గత ఏడాది ఇదే సమయానికి అన్ని పంటలూ కలిపి 45,96,657 ఎకరాల్లో సాగు చేయగా, ఇందులో 33,25,329 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ఈ వారం యాసంగి సాగు ప్రగతిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఈ నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం ప్రస్తుత యాసంగిలో వరి, మొక్కజొన్న, జొన్న,రాగి, కంది, శెనగలు, మినుములు తదితర ఆహార ధాన్యాలే 39,34,130 ఎకరాల్లో సాగయ్యాయి. మొక్కజొన్న 4,59,821 ఎకరాల్లోను, శెనగలు 2,50,452 ఎకరాల్లో, కంది 3,650 ఎకరాల్లో, మినుములు 30,649 ఎకరాల్లో, జొన్న 1,23,595 ఎకరాల్లో వేరుశెనగ 1,87,715 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. ఇక ఆయిల పంటల సాగుకు సంబంధించి వేరుశెనగ, సన్‌ఫ్లవర్ తదితర పంటల సాగు ఇప్పటి వరకూ 2,35,536 ఎకరాల్లో వేశారు. కాగా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే 4,41,345 ఎకరాలతో నిజామాబాద్ అగ్రస్థానంలో ఉంది.

## పూర్తి బడ్జెట్ స్థానంలో ఓట్ ఆన్ అకౌంట్

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** లోక్ సభకు త్వరలో ఎన్నికలు జరగబోతున్న దృష్ట్యా కేంద్రం 2024-25 మధ్యంతర బడ్జెట్ ప్రవేశ పెడుతుండటంతో, అదే దారిలో తెలంగాణ సర్కార్ కూడా వెళ్లాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్రం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తీసుకు రావడం అనివార్యం కావడంతో రాష్ట్రానికి ఏ మేరకు గ్రాంట్లు, నిధులు వస్తాయనేది పూర్తి స్థాయిలో తెలియక పోవడంతో తెలంగాణ ప్రభుత్వం 2024-25 కు సంబంధించి ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తీసుకురావాలని తొలుత భావించినా, తదుపరి పూర్తి స్థాయిలో తీసుకువస్తేనే మేలని నిర్ణయించింది. అయితే మళ్లీ తాజాగా కేంద్రం తరహాలోనే ఈసారి తాత్కాలిక బడ్జెట్ వైపే ముగ్గు చూపుతున్నట్లు తెలియవచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకోనప్పటికీ ఆర్థిక శాఖ అధకార వర్గాలు మాత్రం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉంటుందనే సంకేతాలుఇస్తున్నారు. కేంద్రం పూర్తి స్థాయిలో బడ్జెట్‌ను ప్రవేశపెడితే రాష్ట్రానికి గ్రాంట్లు, నిధులు, కేటాయించే మొత్తాలు ఏ మేరకు కేటాయింపులు ఉంటా యనేదానిపై ఒక స్పష్టత వస్తుంది.

## రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం



గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చిన తేనేటి విందుకు హాజరైన సిఎం రేవంత్, హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, సిఎస్ శాంతకుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి26:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై అతిథ్యం ఇవ్వగా... సిఎం రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీదర్‌బాబు, కొండా సురేఖలతో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, టిఎస్‌పి ఎస్సీ కొత్త చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి, ఎసిబి డీజీ సీవి ఆనంద్ తదితరులు హాజరయ్యారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావుతో పాటు పలువురు బిజెపి నేతలు హాజరయ్యారు. ఏటా స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనేటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్‌గానీ, ఆపార్టీ తరపున ముఖ్యనేత లెవ్వరూ హాజరు కాలేదు. శాసనమండలి చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నలు మాత్రమే తేనేటి విందుకు హాజరయ్యారు.

### తమ్మినేనిని పరామర్శించిన
# సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఉదయం పరామర్శించారు. ఈ సమయంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, తమ్మినేని తనయుడు సంఘమిత్రతోపాటు సీఎం సీపీఆర్‌వో అయోధ్యరెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులను తమ్మినేని ఆరోగ్య వివరాలను సీఎం తెలుసుకున్నారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితోపాటు ఇతర వైద్యులను అడిగి వైద్యం గురించి వివరాలను సేకరించారు. తమ్మినేనికి అందిస్తున్న చికిత్స పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేసినట్టు సీపీఎం నాయకులు తెలిపారు. తమ్మినేని వీరభద్రం త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇద్దరి మధ్య పలు రాజకీయ అంశాలు చర్చకు వచ్చినట్టు సిపిఎం నాయకులు తెలిపారు.

# నితీష్ మళ్లీ బిజెపితో టైఅప్

## ఎన్నికలముందు వేగంగా మారిన రాజకీయం

**పాట్నా, జనవరి 26:** బీహార్‌లో రాజకీయాలు మళ్లీ మారాయి. హటాత్తుగా బిజెపినుంచి వైదొలిగిన బీహార్ సిఎం నితీష్‌కుమార్‌మళ్లీ బిజెపితో చేతులు కలిపి ఏడోసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేయనున్నారు. ఈసారి ఇద్దరు డిప్యూటి సిఎంలకు ఛాన్స్ ఇస్తున్నారు. జెడియు రాజకీయాల పరంగాచూస్తే చిత్ర విచిత్రంగా మారుతున్నాయి. బిజెపి తనను అవమానిస్తోందంటూ, ముఖ్యమంత్రిగా కేవలం బొమ్మగానే ఉన్నట్లు భావించిన నితీష్ హటాత్తుగా ఆర్జెడితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ఈసారి కూడా అలాగే ఎలాంటి ఓటింగ్ ఉండదు, ఎలాంటి ఎన్నికలు ఉండవు నేరుగా ప్రమాణ స్వీకారం చేయడం మాత్రమేమిగిలి ఉంది. ఈపరిణామాలు ఇండియా కూటమికి భారీ షాక్‌నిచ్చాయి. అసలు కూటమి ఏర్పాటుకు మూల కారకుడు కూడా నితీష్‌కుమార్, అయనే స్వయంగా అందరు నాయకులతో కలిసి పర్యటనలుచేసి మంతనాలు జరిపారు. చివరకు ఇండియా కూటమి ఏర్పాటయి సీట్ల పంపకాలవద్దనే ఎవరికివారుగా వ్యవహరించారు. ఈలోపే హటాత్తుగా నితీష్‌కుమార్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవైపు బెంగాల్ దీదీ మమతా బెనర్జీ ఒంటరిగానే వెళతామని చెప్పింది. అలాగే పంజాబ్‌లో ఆప్‌కూడా అదే తీరును ప్రకటించింది.

కానీ బీహార్‌లో నితీష్‌కుమార్ మాత్రం ఒక్కసారిగా రాజకీయాలనే తిప్పేసారు. ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ జెడియు సీఎంగా ప్రమాణం చేయించనున్నారు. అలాగే బిజెపికి ఈసారి ఇద్దరు డిప్యూటి ముఖ్యమంత్రులను కేటాయించారు. అసెంబ్లీ రద్దుకాకుండా, వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగుతున్నప్పటికీ హటాత్తుగా ఈపరిణామాలు ఎవ్వరికీ అంతుబట్టకుండా జరిగిపోయాయి.

ఎంపి ఎమ్మె ల్యేలు ఉభయులు సమావేశం అయి డీల్‌ను ముగిం చేసారు. నితీష్‌కుమార్ గవర్నర్ అర్లేకర్‌ను ఈ సాయంత్రమే కలుస్తారు. ఎట్‌హోం ప్రాతిపదికన గవర్నర్ అర్లేకర్ రాజ్‌భవన్‌లో తేనీటి విందును ఏర్పాటుచేస్తారు. ఈపరిణామాల్లో కీలక మిత్రపక్షం అయిన ఆర్జేడినుంచి ఏ ఒక్కరు కూడా నితీష్ కుమార్‌తో లేరు. గడచిన 11 యేళ్లలో నితీష్ కుమార్ బిజెపితో రిగి సమన్వయం చేసుకోవడం వెనుక ఆయన పార్టీ పరంగా విఫలం కావడమేనని తెలుస్తోంది.

# టిఎస్‌పిఎస్సి చైర్మన్‌గా మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకారం



**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లికన సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డిజిపి ఎం మహేందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమిషన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కమిషన్ చైర్మన్‌గా మహేందర్ రెడ్డితోపాటు సభ్యులుగా విశ్రాంత ఐఎఎస్ అధికారిణి అనితా రాజేంద్ర, పాల్వాయి రజనీ కుమారి, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ ఎన్ యాదయ్య కూడా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ బాధ్యతలు చేపట్టిన తరువాత జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం కార్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బందితో మహేందర్‌రెడ్డి మాట్లాడారు. సభ్యులతో కలిసి

### మరో ముగ్గురు సభ్యులు కూడా...

రాబోయే కాలంలో కమిషన్ చేపట్టబోయే నియామకాలు పారదర్శకంగా జరిగేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కమిషన్ కొనసాగేలా అందరూ సహకరించాలన్నారు. గతంలో కమిషన్ నియామకాల సందర్భంగా ప్రశ్నాపత్రాల లీకేజీతో నిరుద్యోగుల్లో కమిషన్‌పై నమ్మకం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కమిషన్ ఏర్పాటు తరువాతనే నియామకాలు చేపట్టాలని భావించింది. దీంతో గతంలో పనిచేసిన చైర్మన్, సభ్యులు రాజీనామా చేయడంతో కొత్తగా చైర్మన్‌తోపాటు మరో 5 మంది సభ్యులను ఎంపిక చేశారు. వారిలో చైర్మన్‌తోపాటు మరో ముగ్గురు సభ్యులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వై రాంమోహన్ రావుతో పాటు అమీర్‌ఉల్లాఖాన్ బాధ్యతలు తీసుకోలేదు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కమిషన్ ముందుగా ఇప్పటికే పరీక్షలను నిర్వహించి పెండింగ్‌లో ఉన్న పరీక్షల ఫలితాలను విడుదల చేయడంపై దృష్టి పెట్టడంతోపాటు.. ఇప్పటికే దరఖాస్తులను స్వీకరించిన గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల నిర్వహణ తేదిలను ప్రకటించడం కోసం కమిషన్ ప్రయత్నాలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 27-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ రా.3.37, ఆశ్లేష మ.1.00
వ.రా.2.26-4.13
దు.ఉ.6.49-8.22, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.40-8.25
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్ప ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మధ్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేంద్ర, హైదరాబాద్

# ఉచిత ప్రయాణం

>> మాట్లాడుతూ నేటి తరంలో దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతీ రోజు ఉదయం 11 గంటలకు బస్ భవన్‌లో జాతీయ గీతాలాపన చేస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లోనే సమర్థవంతంగా అమలు చేశామన్నారు. ఈ స్కీమ్‌ను ప్రతీ రోజు సగటున 27 లక్షల మంది మహిళలు వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధి కారణంగానే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందనీ, ఇప్పటికే 1325 డీజిల్, మరో 1050 ఎలక్ట్రిక్ బస్సులను వాడకంలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. కొత్త బస్సుల్లో విధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్‌మెంట్ చేపడతామని చెప్పారు. కారుణ్య నియామకాల కింద 813 మంది కండక్టర్ల నియామక ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. 80 మంది ఆర్టీసీ కానిస్టేబుళ్ల ట్రైనింగ్ ప్రస్తుతం కొనసాగుతోందనీ, ఫిబ్రవరి మొదటి వారంలో వారంతా విదుల్లో చేరతారన్నారు. టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఏ ఛాలెంజ్‌ను తీసుకున్నా అధికారులు, సిబ్బంది విజయవంతం చేస్తున్నారని అభినందించారు.

ముఖ్యంగా సంక్రాంతికి సిబ్బంది ఎంతో కష్టపడి పని చేసి ఇన్సిడెంట్ ఫ్రీగా విధులు నిర్వర్తించారనీ, అదే స్ఫూర్తితో రాబోయే మేడారం జాతరకు పని చేయాలని సూచించారు.

# 'నకిలీ' ప్రకంపనలు

>> చినందుకు కొందరు పోలీసులు కూడా కటకటాల పాలయ్యారు. రోహింగ్యా శరణార్థులు ఇప్పటికీ ఈ తరహా నేరాలకు పాల్పడుతుండడం గమనార్హం. ఇక 2021లో నిజామాబాద్‌లోని బోధన్ కేంద్రంగా కొనసాగిన తప్పుడు పాస్‌పోర్టుల స్కాం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. బోధన్‌లోని ఒక ఇంట్లో 37 పాస్‌పోర్టులు కలిగిన వారు వుండడం మరింత సంచలనం రేపింది. బంగ్లాదేశ్‌కు చెందిన వారు అక్రమంగా పశ్చిమ బెంగాల్‌కు వచ్చి మిద్నాపూర్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలకు చెందిన వారుగా చెబుతూ ఒక పథకం ప్రకారం బోధన్‌కు వచ్చి భారతీయులుగా చెబుతూ తప్పుడు పాస్‌పోర్టులను పొందారు. వీరికి బోధన్‌కు చెందిన ఎస్ఐ మల్లేష్‌రావు, ఏఎస్ఐ అనిల్‌కుమార్ సహాయం చేసి నకిలీ పాస్‌పోర్టులు అందేలా చేశారని పోలీసుల విచారణలో తేలింది. 2021 జనవరి నెలలో శంషాబాద్ విమానాశ్రయంలో బంగ్లాదేశ్‌కు చెందిన వారు తాము పశ్చిమ బెంగాల్ వాసులుగా చెప్పుకుని బోధన్ కేంద్రంగా జారీ అయిన తప్పుడు పాస్‌పోర్టులతో విదేశాలకు వెళ్లేందుకు యత్నించి దొరికిపోవడంతో ఈ స్కాం రట్టయ్యింది. ఈ స్కాంలో ఏడుగురు బంగ్లాదేశీయులు, ఇద్దరు పోలీసు అధికారులు అరె స్టయ్యారు. అప్పటి స్కాంలో తప్పుడు పాస్‌పోర్టులతో విదేశాలకు వెళ్లినవారిని వెనక్కు పిలుస్తామని పోలీసు అధికారులు మీడియాకు తెలిపినా వారిని ఇంతవరకు పిలిపిం చక పోవడం గమనార్హం. ఇక తాజా ఘటన విషయానికి వస్తే అబ్దుస్ సత్తార్ అల్ జవహరి అనే నేరగాడు హైదరాబాద్ కేంద్రంగా నకిలీ పాస్‌పోర్టు స్కాంను ఏడేళ్లకు పైగా కొనసాగించాడు. ఇతగాడి స్నేహితుడు చెన్నైలో వుంటూ ఈ స్కాంకు సహకరించే వాడు. చెన్నైకి చెందిన నేరగాడు ఏజెంట్‌గా వ్యవహరించి తమిళనాడులో అక్రమం గా వుంటున్న శ్రీలంక పౌరులతో పాటు 92 మందిని తప్పుడు పాస్‌పోర్టులతో విదేశాలకు పంపాడు. హైదరాబాద్‌కు చెందిన అబ్దుస్ సత్తార్ తన మిత్రులు కోరుట్లకు చెందిన మహమ్మద్ ఖమ్రుద్దీన్, చాంద్ ఖాన్, అశోక్‌రావు, కరీంనగర్‌లోని తిమ్మాపూర్‌కు చెందిన శ్రీనివాస్, జగిత్యాలకు చెందిన గుండేటి ప్రభాకర్, అబ్దుల్ షకూర్, వే ములవాడకు చెందిన పోచంపల్లి దేవరాజు, భీంగల్‌కు చెందిన సుభాష్, హైదరాబాద్ కాలాపత్తర్‌కు చెందిన సయ్యద్ హాజీలతో నకిలీ ఆధార్ కార్డులు, ఓటర్ ఐడిలు, ఇతర పత్రాలు తయారు చేయించేవాడు. వీటి సహాయంతో చెన్నై ఏజెంట్ తన క్లయింట్లకు తప్పుడు పాస్‌పోర్టులను తన వద్దకు వచ్చే వారికి ఇచ్చేవాడు. ఈ కేసులో అబ్దు స్ సత్తార్‌కు ప్రతీ పాస్‌పోర్టుకు 75 వేల రూపాయలు అందేవి. ఇలా వచ్చిన డబ్బులతో అబ్దుస్ సత్తార్ హైదరాబాద్‌లో దండిగానే ఆస్తులు సంపాదించాడు. ఈ స్కాం లో వెలుగు చూడడానికి చెన్నై ఏజెంట్ బెంగళూరులో పట్టు బడడమే ప్రధాన కారణంగా చెప్పాలి. ఒక వేళ చెన్నై ఏజెంట్ బెంగళూరులో పట్టుబడక పోయి వుంటే ఈ స్కాం మరిన్ని రోజుల పాటు కొనసాగే వీలుండేది. మొత్తం మీద ఈ ముఠా హైదరాబాద్, తమిళనాడుల్లో 200కు పైగా నకిలీ పాస్‌పోర్టులను జారీచేయగా వీటి సహా యంతో విదేశాలకు పారిపోయిన వారు శ్రీలంకతో పాటు ఇతర దేశాలకు చెందిన వారు వున్నట్లు తేలింది. తాజా స్కాంలో కొందరు స్పెషల్ బ్రాంచి అధికారుల హస్తం వున్నట్లు సిఐడి అధికారులకు స మాచారం అందగా ఇందులో హైదరాబాద్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ (ఇతను 2017 నుంచి 2022 వరకు ఎస్‌బిలో పని చేసి ప్రస్తుతం సైదాబాద్ పోలీసు స్టేషన్‌లో వున్నాడు), జగిత్యాల రూరల్‌కు చెందిన ఏఎస్ఐ రవూఫ్‌లను అరెస్టు చేయగా మిగతా వారి పాత్రపై విచారణ సాగుతోంది. ఇదే కేసులో గురువారం నాడు ఎపిలోని అనంతపురం వాసులు పాస్‌పోర్టు ఏజెంట్లు మరో ఇద్దరు అరెస్టయ్యారు.

**బెంగళూరు పోలీసులు చెబితే కానీ ఇక్కడి పోలీసులకు సమాచారం తెలియని వైనం**

ఇక ఈ కేసులో బెంగళూరు పోలీసులు సమాచారం చెబితే కానీ హైదరాబాద్ పోలీసులకు ఎలాంటి తెలియక పోవడం విశేషం. ఒక ముఠా హైదరాబాద్ కేంద్రంగా ఏడేళ్లకు పైగా నకిలీ పాస్‌పోర్టులను తయారు చేస్తుండగా స్థానిక ఎస్‌బి అధికారులు కానీ శాంతి భద్రతల పోలీసులకు కానీ కనీస సమాచారం అందక పోవడం మరో ముఖ్యాంశం.

ఈ కేసులో హైదరాబాద్ కేంద్రంగా నకిలీ పాస్‌పోర్టులు తయారు చేసిన 10 మంది నేరగాళ్లతో పాటు ఇద్దరు స్పెషల్ బ్రాంచి సిబ్బందిని సిఐడి అధికారు లు అరెస్టు చేసినా దీనిపై అనేక శేష ప్రశ్నలు మిగిలే వున్నాయి. వీటికి ఇప్పట్లో సమాధానాలు దొరికే అవకాశాలు కనిపించడం లేదు.

# గణతంత్ర వేడుకలు

>> ఆ తరువాత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో రాష్ట్రపతి మళ్లీ ఈ బగ్గీని వినియోగించారు. ఈ తర్వాత శకటాల ప్రదర్శన ప్రారంభమైంది. పరేడ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసారి జాతీయ మహిళా శక్తితోపాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబేంచేలా వేడుకలు నిర్వహించారు. 'అవాహన్'తో పరేడ్‌ను మొదలు పెట్టారు. ఇందులో 100 మంది మహిళలు భారతీయ గీతాన్ని వినిపించారు.

# ద్విముఖవ్యూహం

>> అవకాశాలు విస్తృతమయ్యాయి. ఈ క్రమంలో ఇది తెరపైకి వస్తోంది. భూముల విక్రయాలతో గత ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించింది. పలు శాఖల్లో పేరుకుపోయిన బకాయిల వసూళ్లు, వన్‌టైం సెటిల్‌మెంట్లు, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న బకాయిలు తదితరాలపై అధ్యయనం చేస్తున్న ప్రభుత్వం ఆ దిశగా ఖజానాను బలోపేతం చేసుకొని రానున్న నెలరోజుల్లో రైతుబంధు, రుణమాఫీ వంటి వాటిపై ప్రజలకు భరోసానివ్వాలని భావిస్తున్నది. ఇందులో భాగంగా ఇప్పుడు అమలు చేస్తున్న గ్యారంటీలతోపాటు మరోరెండు గ్యారంటీలను బడ్జెట్‌లోపే అమలుచేసి తీరాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆర్థిక శాఖను అప్రమత్తం చేసింది.

# అవకాశవాద రాజకీయాలకు మారుపేరు అరుణ

## డికె 'దగాకోరు'గా కరెక్టుగా సెట్ అయింది

## సిడబ్ల్యుసి సభ్యుడు వంశీచంద్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తల్లిపాలు తాగి రొమ్ము గుద్దేరకం డి కె అరుణ, అసదుద్దీన్ పిలిస్తే ఎంఐఎంలోకి వెళ్తుంది అంటూ సిడబ్ల్యుసి మెంబర్ వంశీచంద్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ విలువలు లేని వ్యక్తి డికె అరుణ అని విమర్శించారు. అవకాశవాద రాజకీయాలకు డికె అరుణ మారుపేరని వంశీచంద్ ఆపాదించారు. డికె అరుణ కంటే దగకోరు అరుణ గా కరెక్టుగా సెట్ అవుతుందని వంశీ కొత్త భాష్యం చెప్పారు. 2019లో రూ.15కోట్లు ఇస్తే కాంగ్రెస్ నుంచి మహబూబ్‌నగర్ ఎంపిగా పోటీ చేస్తానని చెప్పిందని ఆరోపించారు.

ఏ రామ మందిరా నికైనా రమ్మను నేను వస్తాను డికె అరుణ డబ్బులు అడిగినట్లు ప్రమాణం చేయడానికి నేను రడీ అని ఆయన సవాల్ విసిరారు. జనవరి 28 ఉదయం 11గంటలకు రామాలయంకు వస్తా అని డికె నీవే తేది ఖరారు చేయమని చెప్పావు రా అని పిలిచాడు. పాన్‌గల్ జెడ్పీటిసిగా రాజకీయ బిక్ష పెట్టింది కాంగ్రెస్‌పార్టీ అని గుర్తుచేశారు. సమాజ్ వాది పార్టీ, టిడిపి, కాంగ్రెస్, ఇప్పుడు బిజెపిలో ఉన్నదని పూటకో పార్టీ మార్చే వ్యక్తి డికె అరుణ అనే పేరు పలకడానికి నాకు సిగ్గుగా వుంది. డికె అరుణ కాంగ్రెస్‌లో చేరక ముందే నేను ఏఐసిసి మెంబర్‌ను డికె అరుణ పిసిసి వైస్‌ప్రసిడెంట్‌గా ఉన్నప్పుడు నేను అఃల భారత కాంగ్రెస్ కార్యదర్శిని అని నాకంటే డికె అరుణది గొప్ప రాజకీయ చరిత్ర కాదని ఆయన తన చరిత్రను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీకి డికె అరుణ వెన్నుపోటు పొడిచిందని ఆయన ఆరోపించారు.

డికె అరుణ మొన్న అన్ని డబ్బులు తీసుకొని గద్వాలలో పోటీ చేయలేదని ప్రజల్లో చర్చ జరుగుతోందని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆమె బలపరిచిన వ్యక్తికి ఏడు వేల ఓట్లు వచ్చాయని నేను బలపరిచిన వ్యక్తి భారీ మెజార్టీతో గెలిచారని మీ పరపతి ఏంటిదో నా పరపతి ఏంటిదో గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలిందని ఆయన తెలిపారు. దేశంకోసం త్యాగంచేసిన కుటుంబమా మీది అని ఆయన అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే వూర్కొను అని హెచ్చరించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువలు కాపాడుకుందాం

## స్వాతంత్ర ఉద్యమంలో బిజెపి పాత్ర శూన్యం

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షణకు రాజ్యాంగ విలువలు కాపాడేందుకు ప్రతిపౌరుడు కంకణబద్ధుడు కావాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎంఎల్‌సి మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ చేసిన మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ నెహ్రూ, ఇందిరాగాంధీ,రాజీవ్‌గాంధీ చేసిన సంస్కరణల వలన మనం బతుకుతున్నామని ఆయన అన్నారు. స్వంతత్ర ఉద్యమంలో బిజెపి పాత్ర ఏమీ లేదని ఇప్పుడు మేమే అన్ని తెచ్చామని చెప్పుకుంటున్నాని ఎద్దేవా చేశారు.స్వాతంత్ర సమపార్జనకు మోతీలాల్ నెహ్రూ నుంచి మొదలు కొని మహాత్మాగాంధీ,జవహర్‌లాల్ నెహ్రూ ఇందిరాగాంధీలు కాంగ్రెస్ కార్యకర్తలకు ఉద్యమ దశదిశ నిర్ధేశిస్తూ పోరాటలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ భారతత్ న్యాయయాత్ర మొదలు పెట్టారని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ బలోపేతంకు ఓటును ఆయుధంగా వినియోగించాలని మహశ్‌కుమార్‌గౌడ్ పిలుపు నిచ్చారు.గాంధీభవన్‌లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరావు, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్సీ వెంకట్, ఎమ్మెల్యేలు వర్కింగ్ ప్రసిడెంట్లు, అంజన్‌కుమార్ యాదవ్, జగ్గారెడ్డి, వి.హనుమంతరావు, మల్లు రవి, మధుయాష్కీ, కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సివి ఆనంద్ ట్వీట్.. ఎక్సైజ్ శాఖలో చర్చ

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల్లో అవినీతి నెలకొందనీ ఏదైనా ముట్టజెప్పనిదే పనులు పూర్తి కావనే ఆరోపణలు తరచూ వింటూనే ఉంటాం. ప్రజలు, ప్రతిపక్షాలు ఈ ఆరోపణలు చేయడం సహజం. అయితే, ఏ ఐపీఎస్ అధికారి ప్రభుత్వ శాఖలో అవినీతి నెలకొందని పేర్కొనడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని అత్యంత అవినీతి శాఖల్లో కొత్తగా ఎక్సైజ్ శాఖ వచ్చి చేరిందని సోషల్ మీడియా ప్లాట్ పామ్ ఎక్స్ వేదికగా ఇటీవల ఆనంద్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు ఎక్సైజ్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ పోలీసు రవాణా శాఖలతో పాటు ఎక్సైజ్ శాఖ ఇందులో చేరిందని ఆయన ఈ ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఏసీబీ డీజీగా ఉన్న ఆనంద్ ట్వీట్ మతలబు ఏమిటో అనీ, ఆ శాఖలోని ఎవరైనా ఉన్నతాధికారులపై దాడులు జరుగుతాయా అన్ని చర్చించుకుంటున్నారు. కాగా, ఈ ట్వీట్ ఇప్పుడు రాజకీయంగానూ తీవ్రమైన చర్చకు దారితీస్తోంది.

# కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

## సినీనటి దివ్యవాణి

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:**పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే దేశంలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం లభిస్తుందని విద్వేషాలు లేని సమాజం నిర్మాణంకు లౌకికశక్తుల ఓట్లు చీలిపోకుండా ప్రజస్వామ్యాన్ని గెలిపించాలని సినీ నటి దివ్యావాణి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో శుక్రవారం మాట్లాడుతూ ఏపిసిసి అధ్యక్షురాలుగా షర్మిల నియామకం అవడం శుభపరిమాణం అని దివ్యావాణి చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం లో పది కోట్ల మంది మహిళలు ప్రయోజనం ఇప్పటి వరకు పొందారు. యాభై రోజుల్లో కాంగ్రెస్ పాలనలో మహిళలకు విశ్వాసం పెరిగింది అని ఆమె అన్నారు. ప్రగతిభవన్‌పేరు ప్రజాభవన్‌గా మార్పు చేశారని గుర్తు చేశారు. మాజీ మంత్రి కెసిఆర్ అనారోగ్యంతో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మానవీయ విలువలతో అక్కడికి వెళ్ళి పరామర్శించి రాజకీయ విలువలు పెంచారని అన్నారు. గాంధీభవన్‌లో మాజీ సిఎల్‌పి నాయకుడు జానారెడ్డిని, ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీని ఇతర కాంగ్రెస్ నాయకులను ఆమె సన్మానించారు.

# జిఒ 55ను వెంటనే రద్దు చేయాలి

## బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## ఝాన్సీపై దాడిచేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 26, ప్రభాతవార్త:** అగ్రికల్చర్ యూనివర్సిటీ భూముల్లో హైకోర్టు నిర్మాణం కోసం జారీ చేసిన జీవో 55 వెంటనే రద్దు చేయాలని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం నిరసన చేస్తున్న సమయంలో పోలీసుల దాడిలో గాయపడి కొత్తపేటలోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ ని శుక్రవారం రఘునందన్ రావు ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధారెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రబుత్వం ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పింది యూనివర్సిటీ విద్యార్థులేనని, అలాంటి విద్యార్థులకు మంచి విద్యను అందివ్వకుండా యూనివర్సిటీని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రబుత్వం కుట్ర చేస్తుందన్నారు. యూనివర్సిటీ భూములను హైకోర్టుకు ఇచ్చేందుకు వీసీ ఎలా సంతకం చేశారని, వారి కుర్చీలను కాపాడుకోవడం కోసమే ఇలాంటి సంతకాలు చేయడం తగదన్నారు. పశు, పక్షులు పర్యావరణ పరిరక్షణ కోసం ఆ ప్రాంతంలో విద్యార్థులు, లెక్చరర్స్, కాలనీవాసులు బయోడైవర్సిటీని ఏర్పాటు చేసుకున్నారని, అలాంటి బయోడైవర్సిటీని నాశనం చేసి కొత్తగా ఏర్పాటు చేయాలంటే సీఎం రేవంత్ రెడ్డికి పది సంవత్సరాలు పడుతుంది అన్నారు. కొత్త హైకోర్టు ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని అగ్రికల్చర్ యూనివర్సిటీలో కాకుండా మరోచోట ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులను విధుల నుంచి సస్పెండ్ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర డిజిపిని కోరారు. ఈ కార్య క్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు ధీరజ్‌రెడ్డి, పిట్ట ఉపేందర్‌రెడ్డి, రాములు యాదవ్, శ్రీశైలంయాదవ్, వెంకటేష్ యాదవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఝాన్సీని పరామర్శిస్తున్న రఘునందన్‌రావు, రాధా ధీరజ్‌రెడ్డి

# పోలీసు విభాగాల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా శుక్రవారం జరిగిన గణతంత్ర వేడుకలు నగరంలోని పోలీసు విభాగాల్లోనూ ఘనంగా జరిగాయి. డిజిపి కార్యా లయంతో పాటు నిఘా విభాగం, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లు, ఇతర విభాగాల్లో వేడుకగా నిర్వహించారు. నిఘా విభాగంలో అదనపు డిజిపి శివధర్ రెడ్డి జాతీయ పతాకం ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో నిఘా విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు. డిజిపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో రైల్వేస్ అదనపు డిజి మహేష్ భగవత్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా అక్కడి అధికారులు పాల్గొన్నారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన వేడుక ల్లో జాయింట్ సిపి (పరిపాలన) పరిమళ హన్నా నూతన్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

ఈ కార్యక్రమంలో సిటీ కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. నేరెడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ డిఎస్ చౌహాన్, గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో జరిగిన వేడుకల్లో కమిషనర్ అవినాష్ మొహంతి జాతీయ పతాకా లను ఆవిష్కరించారు. రెండు చోట్ల ఆయా కమిష నరేట్లకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

డిజిపి కార్యాలయంలో గల పోలీసు హౌసింగ్ కార్పొరేషన్‌లో జరిగిన వేడుకల్లో ఈ విభాగం ఎండి ఎం.రమేష్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. చంచల్ గూడలోని జైళ్ల శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఈ విభాగం డిజి డాక్టర్ సౌమ్యా మిశ్రా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జైళ్ల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దీంతోపాటు ఏసిబి, విజిలెన్స్, ఎస్‌పిఎఫ్ విభాగాల్లోనూ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.



బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్ తదితరులు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో..

# పోరాట యోధుల థీమ్‌తో ఆకట్టుకున్న తెలంగాణ శకటం

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో 75వ గణతంత్ర వేడు కలు కన్నులపండువగా సాగాయి. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధి తదితర అంశాలతో శకటాల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో భాగంగా తెలంగాణకు చెందిన శకటం విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణ పోరాట యోధుల థీమ్‌తో దీన్ని రూపొందిం చారు. గ్రామీణ ప్రాంతాల్లోని దొరల నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుల వారసత్వం థీమ్‌తో ఈ శకట ప్రదర్శన సాగింది. పల్లెటూరు వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఉన్న డిజైన్ వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

# రేవంత్ ప్రభుత్వం ప్రజల మధ్య ఉండటం సంతోషకరం

## మేధావులు, ప్రజాసంఘాల సూచనలతో సర్కారు నడవాలి

## అప్పులు, విద్యుత్ కొనుగోళ్లు భవిష్యత్‌కు ప్రమాదమని బిఆర్ఎస్‌ను హెచ్చరించా: మాజీ మంత్రి జానారెడ్డి

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి జానారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. నెలరోజుల పాలన చూస్తుంటే సంతోషంగా ఉందంటు సంతృప్తిని జానారెడ్డి వ్యక్తం చేశారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజా పాలన ఒరవడితో ముందుకు వెళుతుం దని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల మధ్యన ఉందన్న భావన కల్పిస్తుంద న్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలి. మేధావులు,ప్రజాసంఘాల,పార్టీ సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకెళ్ళాలని రేవంత్‌కు ఉద్బోదించారు.

రేవంత్ ప్రభుత్వం గత పదేళ్ల విధ్వంసం వల్ల గడ్డుపరిస్థితులను ఎదుర్కొం టున్నదని అయినా సమస్యలు అధిగమించేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఆయన అన్నారు. ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవడానికి రాత్రింబవళ్ళు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు. ఈ ప్రజా పాలనలో నావంతు పాత్ర నిర్వహిస్తా అని ఆయన అన్నారు. గతంలో నేను నాయకత్వం వహించినప్పటికి ఇప్పుడు కార్యకర్తగానే పనిచేస్తానని జానారెడ్డి తెలిపారు. నా పనితీరు ప్రతి కార్యకర్తకు ఆదర్శంగా ఉండేలా పనిచేస్తానని అన్నారు. నా అనుభవాన్ని, సలహాలను ప్రభుత్వానికి, ప్రజలకు ఇవ్వడానికి నేను ఎప్పుడూ సిద్ధమే అని జానరెడ్డి తన సంసిద్ధతను వ్యక్తీకరించారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై తాను పదేళ్ళ కింద చెప్పినవే ఇప్పుడు నిజమయ్యాయని గతాన్ని జానా నెమరేసుకున్నారు. అప్పులు,హామిలు, సంక్షేమపథకాలు, విద్యుత్ కొనుగోళ్ళు భవిష్యత్‌కు ప్రమాదమని నేను చెప్పింది నేడు నిజమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజలు తెలంగాణ ఇచ్చిన రుణం తీర్చుకున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ గెలిపించడానికి ప్రతి కార్యకర్త చేసిన కృషి అద్వితీయం అని ఆయన అన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి పార్లమెంట్‌లో కూడా అత్యధిక స్థానాలు గెలిపించి సోనియాగాంధీకి కానుకగా ఇద్దామని ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగ విలువల పరిరక్షణకు పునరంకితం అవుదాం

## 100 ఎకరాల విశాల ప్రాంగణంలో హైకోర్టు

## గణతంత్ర వేడుకల్లో హైకోర్టు సిజె అలోక్ అరాధే

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:**గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని భారత రాజ్యాంగ విలువలను పరిరక్షించుకునేందుకు పునరంకితం కావాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ వద్ద 100 ఎకరాల విశాల ప్రాంగణంలో హైకోర్టు క్యాంపస్ ఏర్పాటుకానుందని వెల్లడించారు. 75 వ గణతంత్ర వేడుకలు శుక్రవారం హైకోర్టు ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆనంతరం న్యాయవాదులు, న్యాయమూర్తులను ఉద్దేశించి మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సారధ్యంలో అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని చెప్పారు. రాజ్యాంగ హక్కులను సంరక్షించుకునే ప్రధాన బాధ్యత న్యాయవ్యవస్థదేనని నొక్కిచెప్పారు. ప్రతి పౌరుడికి భావ ప్రకటన ఒక హక్కుగా రాజ్యాంగం కల్పించిందని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు రాష్ట్రంలో కూడా కోర్టుల్లో మౌలిక సదుపాయాలను పెంపొందించుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటున్నామని తెలిపారు. ఫస్ట్ కోర్టును ఇప్పటికే పేపర్ లెస్ కోర్టుగా మార్చుకున్నామని, మిగతా కోర్టుల వ్యవహారాలను కూడా ప్రత్యక్ష ప్రసారం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. 23 జిల్లాల్లో ఉన్న కింది కోర్టులకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. రాజేంద్రనగర్ మండలంలో 100 ఎకరాల్లో హైకోర్టును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం భూమి కేటాయించిందని, అంతేగాక ఆ స్థలాన్ని కేటాయిస్తూ జీవో కూడా జారీ చేసిందని తెలిపారు. న్యాయనిర్మాణ్ డాక్యుమెంట్లను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.

ఈ - ఫైలింగ్ ప్రక్రియ ఇప్పటికే వరంగల్, హన్మకొండ, కరీంనగర్, వరంగల్, జగిత్యాలలో ప్రారంభిం చామని, త్వరలో 37 ఈ - సేవా కేంద్రాలను ప్రారంభించనున్నామని అలోక్ అరాధే వెల్లడించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ ఎ సుదర్శన్ రెడ్డి, అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, టిఎస్ కౌన్సిల్ చైర్మన్ ఎ నర్సింహారెడ్డి కూడా మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు పి స్యాంకోషీ, అభినందకుమార్ షావిలీ ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎంతోమంది త్యాగాల వల్లే స్వేచ్ఛగా జీవించగల్గుతున్నాం

## గణతంత్ర వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జనవరి 26, ప్రభాతవార్త:** ఎందరో మహనీయుల త్యాగఫలం వల్లే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. శుక్రవారం దేశ వ్యాప్తంగా 75వగణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది గణతంత్ర దినోత్సవం తనకు ఎంతో ప్రత్యేకమైనదని పద్మవిభూషణ్ అవార్డు ఇచ్చారని 2006లో తనకు పద్మవిభూషణ్ ఆవార్డు ఇచ్చినపుడు అదేఎంతో గొప్ప విషయంగా భావించానని ఇప్పుడు పద్మవిభూషన్ ఇస్తారని ఊహించలేదన్నారు.

ఈ పురస్కారానాకి తనను ఎంపిక చేసిందుకు కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాజకీయాలలో సినిమాలలో రెండు వేరు వేరు రంగాలలో ఎలాంటి నేపథ్యం లేకుండా అతి సామాన్యులుగా ప్రస్థానాన్ని ప్రారంభించి తమ స్వయంకృషితో అద్భుత ప్రతిభతో అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఇద్దరు అసామాన్యులైన తెలుగు తేజాలను పద్మవిభూషన్ పురస్కారం వరించింది. వారిలో ఒకరు మాజీ ఉపరాష్ట్రపతి, ముప్పవరపు వెంకయ్యనాయుడు, మరొకరు తెలుగు చిత్ర పరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న చిరంజీవి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 2024గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

# దేశాభివృద్ధిలో రైల్వే కీలక పాత్ర

## ద.మ.రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్

**హైదరాబాద్ (మెట్టుగూడ), జనవరి 26, ప్రభాతవార్త:** దేశాభివృద్ధిలో రైల్వే కీలక పాత్ర పోషిస్తుందని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శుక్రవారం గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన జీఎం అరున్ కుమార్ జైన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రైల్వే ప్రొటెక్షన్‌కు చెందిన వివిద బృందాలు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ భారత రాజ్యాంగం చిరస్థాయిగా నిలువెత్తు నిదర్శనమన్నారు. మొదటి తొమ్మిది నెలల్లో అత్యుత్తమ ఆదాయాలను దక్షిణ మధ్యరైల్వే నమోదు చేసిందన్నారు. స్థూల ఆదాయంలో రూ.14,738 కోట్లు సాధించిందన్నారు. గతేడాది కంటే రూ.950 కోట్లు అధికం అన్నారు. సరుకు రవాణాలో 100 మిలియన్ టన్నులను, రూ.10,000 కోట్ల ఆదాయాన్ని మనుపెన్నడు లేని విదంగా తక్కువ వ్యవదిలో అదిగమించడం జరిగిందన్నారు.

2023సంవత్సరంలో సుమారు 200 మిలియన్ల మంది ప్రయాణికులను వివిద గమ్య స్థానాలకు చేర్చడం ద్వార రూ. 4,286 కోట్ల ఆదాయంను అర్థించడం జరిగిందన్నారు. ఇదే అత్యుత్తమ పనితీరుకు నిదర్శనం అన్నారు. అదేవిదంగా ప్రయాణికుల రక్షణను పెంపొందించే దిశగా అపరేషన్ యాత్రి సురక్ష, ఆపరేషన్ అమానత్ వంటి వివిద ఆపరేషన్లను ప్రారంభించి ఆపరేషన్ నన్హే ఫరిష్తే, ఆపరేషన్ ఆహాట్ కింద చురుకైన ఆర్‌పిఎఫ్ సిబ్బంది 1500 మందికి పైగా పిల్లలను రక్షించారని, ఆపరేషన్ రైల్ సురక్ష కింద రూ. 1.27 కోట్ల రైల్వే ఆస్తులను స్వాదీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే ఉద్యోగులు, రైల్వే పాఠశాల, కళాశాల విద్యార్థులచే దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఆర్‌పిఎఫ్ కమాండోలు, భద్రత, మార్షల్, ఆర్ట్స్, బైక్ సాహస విన్యాసాలకు సంబందించిన వివిధ నైపుణ్యాలను ప్రదర్శించారు. డాగ్ స్క్వాడ్ వివిద విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.



సికిందరాబాద్ రైల్వే క్రీడా మైదానంలో మోటర్ సైకిళ్లపై విన్యాసాలు చేస్తున్న ఆర్‌పిఎఫ్ సిబ్బంది

# ఫిబ్రవరి 1 నుంచి గ్రాండ్ నర్సరీ మేళా

## ఐదురోజులపాటు ఆల్ ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షో

## నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** నేడు మొక్కలు నాటడం అంటే రాబోయే తరాలకు భవిష్యత్ ఇవ్వడమేనని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో 15వ గ్రాండ్ నర్సరీ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఖాలీద్ అహ్మద్ మాట్లాడుతూ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఆల్‌ఇండియా హార్టికల్చర్, అగ్రికల్చర్ షో ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఐదురోజులపాటు నిర్వహించే ఈషోలో హార్టికల్చర్ ఉత్పత్తులు, పండ్లు, కూరగాయల తోటలు, ఎరువులు, ఆర్గానిక్ ఉత్పత్తులు, అగ్రికల్చర్ ఎనర్జి సేవింగ్ టెక్నాలజీ, అగ్రికల్చర్ సైన్స్, ఎడ్యూకేషన్, ఫుడ్ ఇండస్ట్రీ ఉత్పత్తులు ప్రదర్శిస్తారన్నారు ఈషోకు దేశవ్యాప్తంగా 150కుపైగా నర్సరీ స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని ..ప్రధానంగా డార్జిలింగ్, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పూణే, షిర్డీ, చెన్నై, తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల నుంచి వచ్చిన ప్లాంట్సు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు.


సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# భారతావనిలో పౌష్టికాహారలేమి!


గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో చెబుతున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడుశాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించేహక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యత రాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారు? అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పోషకాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం2021లో పౌష్టికాహారలోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే 30శాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్య కాలంలో 30శాతం, భారత్‌లో 16శాతం, పాకిస్థాన్‌లో 17శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెప్తున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని(ఐసిడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. అయినా భారత్‌లో పోషకాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహారలోపం కారణంగా, ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు 30 శాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగినబరువు ఉండడం లేదు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు 15యేళ్ల బాలికల నుండి 50యేళ్ల లోపు ఉన్న మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తామని ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు 3వేల 354 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తికలిగించే విధంగా కనిపిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్ద కాలంగా ఆహారధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా లక్షల కోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండు పుటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరోకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నది. ఆ నివేదికను పట్టించుకునేవారే లేరు. ఇవి పాలకులకు తెలియంది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాలను చేరుకోగలుగుతాం.

వేలాది వ్యర్థమైన మాటల కన్నా విన్నంతనే శాంతిని కాంతిని ప్రసాదించే సార్థకమైన మాట ఒక్కటి చాలు.




గౌతమబుద్ధుడు

సంపద ఉప్పు నీటి లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

**తెలంగాణలో** రాష్ట్రంలో సమ్మక్క, సారక్క మహా జాతర రెండుసంవత్సరాలకుఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండు నెలల్లో ఈ జాతర ప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మనరాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకాపనులు ముందుకు సాగడంలేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతులులాంటి పనులుపూర్తి కావాల్సి ఉంది.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామ జిల్లా

### పుస్తక పఠనం అవసరం

**పుస్తకం** హస్త భూషణం అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానదీపంతో జీవితంలో వెలుగు నింపేది చదువుమాత్రమే. దానికి మన ముందుతరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించి శ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తక రూపంలో ఇంతకు మునుపు ఎన్నోపురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంలో చాలా వరకు మూతపడ్డాయి. టెక్నాలజీ పెరిగిన కారణంగాను, ఆసక్తి లోపించడం వల్ల పుస్తక పఠనం తగ్గిపోయింది. కారణంగా ఎన్నోప్రాపంచిక విషయాలకు మనం దూరంగా జరిగిపోవడం వల్ల వితండ వాదాలకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండాపోతుంది.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు

**రాష్ట్రంలో** మహిళలకు ఆర్.టి.సి బస్‌లలో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించింది. కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ పథకాన్ని పేద, మధ్య తరగతి మహిళలకు మాత్రమే వర్తింప చేయాలి. గవర్నమెంట్ ఉద్యోగాలు చేసే మహిళలకు ఈ పథకం అవసరంలేదు. అంతేకాక పనిపాటలేకుండా తిరిగే మహిళల సంఖ్య ఎక్కువైపోతుంది. దీంతో విద్యార్థులకు, ఉద్యోగం చేసేవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

-కె.రామచంద్రరావు, నల్గొండ జిల్లా

### ఉచితాలు వద్దు..

**నేటిరాజకీయ** నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు. అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వ్యవసాయదారులకు వడ్డీ లేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి. ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

### భారత్ న్యాయ యాత్ర

**ఇండియన్** నేషనల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో మారు భారతదేశ యాత్రకు సిద్ధమయ్యారు. ఇదివరకు భారత్ జోడో యాత్ర పేరుతో దక్షిణాది నుంచి ఉత్తరాదికి దాదాపు 4500 కిలో మీటర్లు పాదయాత్ర జరిపారు. దాదాపు ఐదు నెలలపాటు జరిగిన పాదయాత్రలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ యాత్ర దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు భారత న్యాయ యాత్ర పేరుతో ఉత్తరాది నుంచి పశ్చిమం వరకు మణిపూర్ నుంచి ముంబై వరకుదాకా 6,200కిలోమీటర్లు యాత్రకు సిద్ధమయ్యారు. మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల్లో భారత న్యాయ యాత్ర సాగనుంది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం కానుంది. గత పదేళ్లుగా అధికారంలో లేనందున ప్రజలను కలవడానికి యాత్ర ఎంతో ఉపయోగపడుతుంది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలి

**చాలాచోట్ల** గ్రామాలకు, అనుబంధ గ్రామాలు ఏవైతే ఉన్నాయో, ఆ గ్రామాలను గ్రామ పంచాయతీలు చేయాలని చాలా మంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు కావడం వల్ల తమ గ్రామానికే నిధులు వస్తాయి. అలాగే రేషన్ పంపిణీ, పెన్షన్ పంపిణీ జరుగుతుంది. గ్రామాలలో నిధులతో సిసిరోడ్లు నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ లాంటివి బాగుపడతాయి. కనుక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.

-అస్లాం షరీఫ్, జోగులాంబ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

**ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో ఉన్న ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోని ఏసిబిని కానీ, అటు కేంద్రపరిధిలోని సిబిఐ దాడులు అంటే పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతో ఇంతో భయభక్తులు ఉండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకు వెళితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు కూడా లేకుండాపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు.**

**దామెర్ల సాయిబాబ**

ఉల్లికొల్లివారుపోతారు, వందుకతిని మనం పోదాం అన్నట్టుగాఉంది అవినీతిపరులైన అధికారుల వ్యవహారశైలి. ఒకపక్క అవినీతి ఎక్కడ ఏరూపంలో ఉన్నా కూకటి వేళ్లతో పెకిలించి వేస్తామని పాలకులు అరిచికేకలు పెడుతున్నా అవినీతి అధికారులు అవేమీ పట్టించుకోవడంలేదు. అవినీతి యధేచ్ఛగా విజృంభించిపోతున్నది. పరాకాష్టకు చేరుకొంటున్నదని చెప్పొచ్చు. ఇంకొకపక్క అవినీతి అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన అక్రమాస్తులపై దాడులు చేసి సీజ్ చేస్తున్నారు. కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇది ఆగడంలేదు. తాజాగా హైదరాబాద్ రేరా కార్యదర్శిగా, మెట్రోరైలు ప్రణాళిక విభాగం అధికారిగా ద్విపాత్రాభినయం చేస్తున్న శివబాలకృష్ణ ఇంట్లో, ఆయన సమీప బంధువుల ఇళ్లలో ఏకకాలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు జరిపిన దాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు కోటి రూపాయలకుపైగా నగదు, కళ్లుచెదిరే ప్యాకింగ్‌లలో భద్రతపరిచిన బంగారు ఆభరణాలు, దాదాపు యాభైకిపైగా అత్యంత ఖరీదైన గడియారాలు, నలభై వరకు లాప్‌టాప్‌లు, ఐఫోన్‌లతోపాటు వివిధ బ్యాంకుల్లో కోట్లరూపాయల డిపాజిట్లు, విల్లాలు, ప్లాట్లు, భూముల పత్రాలు ఇలాంటివి ఎన్నో వెలుగు చూశాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి దాదాపు పద్నాలుగు బృందాలు మొదలుపెట్టిన ఈసోదాలు గురువారం కూడా కొనసాగాయి. ఇప్పటివరకు మార్కెట్ విలువ ప్రకారం వందకోట్ల రూపాయలకుపైగా విలువైన ఆదాయానికి మించిన ఆస్తులు కనుగొన్నారు. ఇంట్లోని బీరువాలోనే ఐదువందలు, రెండువందలు, వంద రూపాయల నోట్ల కట్టలు పెద్దఎత్తున లభించడంతో వాటిని లెక్కించేందుకుకౌటింగ్ మిషన్‌లు తెప్పించారు. ఆయన ఒక్కరే ఈ వ్యవహారాన్ని ఇంతకాలం ఎలా నడిపారు? ఇంత భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతుంటే పర్యవేక్షించాల్సిన పైఅధికారులు ఏం చేశారు? అందులో వారికి కూడా భాగస్వామ్యం ఉందా? ఆ పైవారికి కూడా ముడుపులు అందుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో కీలక పాత్ర వహించిన ఒక సీనియర్ అధికారి ఆయనకు సన్నిహితంగా ఉండడంతో ఆయన పేరుతో కూడా పెద్దఎత్తున లంచాలు వసూలు చేసేవారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు అందరూ కొలువుదీరి ఉన్నచోటే ఈ పరిస్థితి. ఇదేకాదు మొన్న ఆమధ్య కోటి రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడిన ఒక తహసీల్దారు జైలులోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగోతరగతి ఉద్యోగి ఒకరు వందకోట్ల రూపాయలకుపైగా ఆదాయానికి మించిన ఆస్తులతో పట్టుబడ్డాడు. ఇలా చెప్పుకుంటూపోతే ముఖ్యంగా భూముల విలువలు పెరిగిన తర్వాత అంతకు పదిరెట్లస్థాయిలో లంచాలు కూడా పెరిగిపోయాయి. ఎక్కడ పట్టుకున్నా, దాడులు చేసినా లక్షలు, కోట్లు దొరుకుతున్నాయి. ఈ దాడులు కానీ, జైళ్లు కానీ, చట్టాలు కానీ ఈ అవినీతి అధికారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి. అవినీతికి పాల్పడేవారి సంఖ్య దేశవ్యాప్తంగా చూస్తే కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని నేతలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, చివరకు ప్రధాన మంత్రితోసహా అందరూ పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. అవినీతిని నిర్మూలించే విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి బాహాటంగానే ప్రకటించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారీ అవినీతి దేశానికి పెనుసవాలు విసురుతుందని, చెదపురుగులా పట్టి తొలిచేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర

## ఒక్క మాట

మోడీ పలు సందర్భాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న ఆ మధ్య నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ విజిలెన్స్‌యాంటి కరప్షన్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ వారసత్వంగా మారిన కుంభకోణాలు, అవినీతి కొన్ని రాష్ట్రాల రాజకీయాల సంస్కృతిలో అంతర్భాగం అయిపోయాయని అక్రమాలకు పాల్పడినవారికి సరైనశిక్షలు పడకపోతే వచ్చేతరంమరింతగా రెచ్చిపోతుందని ఆయన హెచ్చరించారు. ఆయనే కాదు లాల్ బహదూర్‌శాస్త్రి, గుల్జారీలాల్‌నంద తదితర జాతీయ నాయకులు ఎందరో అవినీతిజిడ్డు తమకు ఏమాత్రం అంటకుండా ఎంతో ఆదర్శంగా ఉంటూ అవినీతిని నియంత్రించేందుకు తమవంతు కృషిచేశారని చెప్పొచ్చు. అయితే అవినీతిముందు వారు ఓడిపోయారని చెప్పలేం కానీ విజయం మాత్రం సాధించలేకపోయారు. ఫలితంగా పొగమంచులా విస్తరించిపోయింది. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అవినీతి కూడా అదేస్థాయిలో చొచ్చుకుపోతున్నది. గతంలో లేదనికాదు. ఇప్పుడది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బంధిపోటు దొంగలు కూడా దోపిడీకిదోపిడీకి కొంత వ్యవధి ఇస్తుంటారు. కానీ కొందరు అధికారులు ఆ సమయం కూడా ఇవ్వడం లేదు. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒక రకం మూడోమనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సందర్భాలను, వదంతులను, ఆరోపణలను, నిజనిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతులను బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి పటిష్టమైన వ్యూహాలతో వలపన్ని వెలికి తీస్తున్నారు. మరొక అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోతే అది సమాజానికి తూట్లు పొడుస్తుంది. ప్రస్తుతం లక్షలాది రూపాయల లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధికశాతం అధికారులు రెవెన్యూ, మున్సిపల్ తదితర ప్రభుత్వ శాఖలు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉండేవే. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న శాఖల్లో ఉన్న ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోని ఎసిబిని కానీ, అటు కేంద్ర పరిధిలోని సిబిఐ దాడులు అంటే పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతోఇంతో భయభక్తులు ఉండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకువెళితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు కూడా లేకుండాపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు. వీగిపోతున్న కేసులు ఇందుకు బలంచేకూరుస్తున్నాయి. పట్టుబడిన కేసులు ఏమవుతున్నాయి? న్యాయస్థానంలో రుజువుకాక శిక్షల నుంచి తప్పించుకొని నిర్దోషులుగా బయటపడి ఇంట్లో కూర్చొని జీతాలు మొత్తం ఎలా తీసుకోగలుగుతున్నారు? ఈ కేసుల వెనుక ఏం జరుగుతున్నది? యేళ్ల తరబడి విచారణలో ఎందుకు జాప్యం జరుగుతున్నది. ఎన్ని కేసుల్లో శిక్షలు పడుతున్నాయి? తదితర విషయాలు పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఎసిబికి చిక్కిన కేసుల్లో నుంచి బయటపడడమే కాదు కొందరు దర్జాగా ప్రమోషన్లు పొందుతున్నారు. ఈ దాడులు కానీ, చట్టాలు కానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నోసార్లు బయటపడింది. ఇదే అవినీతి విస్తరించడానికి ప్రధాన కారణమవుతున్నది. దీనికి రాజకీయ అవినీతి తోడవుతున్నది. ఉన్నత స్థాయిలో అవినీతిని నియంత్రించకుండా కిందిస్థాయిలో దాడులు చేయడంవల్ల పెద్ద ప్రయోజనాలు కన్పించడంలేదు. గతంలో రాజకీయ అవినీతిని నిరోధించేందుకు వెనుకాడబోమనే సంకేతాలు ఇచ్చేందుకు ఒక ముఖ్యమంత్రి తన క్యాబినెట్‌లోని ఒక మంత్రికే లంచం ఇప్పించి పట్టించి ఇంటికి పంపారు. అప్పట్లో అది సంచలనం సృష్టించింది. ఏదిఏమైనా అవినీతిని నియంత్రించకుండా ఆశించిన మేరకు అభివృద్ధి సాధించడం అసాధ్యం. కానీ అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించివేయడం అంత సులభంకాదు. దానికి ఎంతో ధైర్యం త్రికరణశుద్ధి వీటన్నింటిని మించి రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోగల్గిన గుండె కావాలి. ●

# యుద్ధాలు అన్ని అనర్థాలకు మూలం

**కనుమ ఎల్లారెడ్డి**

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పిలుపు చాలా వింతగా ఉంది. హింస వద్దు అని చెబుతూనే ఉన్నారు. బాగానే ఉంది. మరి దాదాపు రెండు సంవత్సరాలుగా సాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో ఎందరో సైనికులు, సామాన్య పౌరులు మరణించారు. యుద్ధాన్ని నివారించి ఉంటే నిజంగానే గుటేర్రస్‌ను పలువురు కొనియాడేవారు. ఆ అవకాశం ఆయనకు లేదు. ఇప్పటికే పశ్చిమ ఆసియా నిప్పుల కుంపటిలా ఉంది. గాజాలో దీన పరిస్థితులు పొడుచూపిస్తున్నాయి. ఈ దిశలో ఆయన పిలుపు, గాజాలో జరుగుతున్న మరణకాండ భద్రతా సమితి ముందు ఉంచారు. ఇజ్రాయెల్ దేశం అటు పాలస్తీనా, ఇటు లెబనాన్‌పై దాడులు చేస్తోంది. లెబనాన్‌పై దాడి ఎందుకు? ఇజ్రాయెల్ దాడిని ఖండించాలి. ఇప్పటికే నిత్యం పాలస్తీనీయులు ప్రాణాలుకోల్పోతున్నారు. ఆర్థిక వ్యవస్థ పతనమైంది. పాలస్తీనా పన్నులు, ఆదాయంలో అధిక వాటా ఇజ్రాయెల్‌కే వస్తోంది. ఫలితంగా పాలస్తీనాలో నిరుద్యోగం, పేదరికం పెరిగింది. అందుకే ఘర్షణాత్మక ధోరణి పెరిగింది. ఇటువంటి ప్రమాదకర పరిస్థితులు నివారించాలి. ఈ స్థితిలో గుటేర్రస్ పిలుపు ఇవ్వడం సహేతుకమే అయినా ఎక్కడాశాంతి లేకపోవడం దురదృష్టకరం. ఐక్యరాజ్యసమితి పుట్టిందే శాంతి కొరకు. విశ్వంలో ఎక్కడా ఏ దేశం కూడా యుద్ధ వాతావరణం సృష్టించకూడదు. కాని అందుకు విరుద్ధంగా జరుగుతోంది. నిత్యం పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోతున్నారు. దాడులు చేయడం ఇజ్రాయెల్ ఆపటం లేదు. మరో వంక ఉక్రెయిన్, రష్యా భీకర పోరాటం సాగిస్తూనే ఉన్నాయి. ఏ దేశంది పైచేయో అర్థం కాని దిశలో ఉంది. ఒక్కోసారి ఉక్రెయిన్‌ది పై చేయి అయితే మరోసారి రష్యాది పైచేయిగా ఉంటోంది. వీరి యుద్ధమే ప్రస్తుత సమస్యగా ఉంటే, తాజాగా ఇజ్రాయెల్ చేసే దాడులు కలవరపెడుతున్నాయి. శాంతి సాధించాలి అన్న గుటేర్రస్ పిలుపు నీటి మూటగానే మిగిలింది. ఇది ఆయనతో తేలే విషయం కాదు. అగ్రరాజ్యం నిబద్ధతతో రంగంలోకి దిగితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ గాజాపై చేసేదాడులు. ఇంకా ప్రపంచంలో అక్కడక్కడ జరిగే అశాంతి సంఘటనలు ఆగుతాయి. అయితే ఇక్కడ దేశాలు మా అంతరంగిక విషయాలపై జోక్యం చేసుకోకూడదు అంటాయి. అందుకే అమెరికా రంగంలోకి దిగకుండా ఐక్యరాజ్యసమితిని రంగంలోకి దింపాలి. సమితి కార్యదర్శి మాట వినని దేశానికి ఏ దేశం మద్దతు పలకకూడదు. ఎటువంటి సహాయ, సహకారం ఇవ్వకూడదు. ఇది కచ్చితంగా చేస్తే దేశాలు దారిలోకి వస్తాయి. ఐక్యరాజ్య సమితి బలహీనంగా ఉన్నందున ఇన్ని ఘోరాలు జరుగుతున్నాయి. కార్యదర్శి మాటకు తిరుగు ఉండకూడదు. శాంతిని నెలకొల్పడమే ఆయన విధి. ఆయన మాటకు విలువ లేకుండాపోతే ఐక్యరాజ్యసమితి ఎందుకు? దానికి కార్యదర్శి ఎందుకు? కార్యదర్శి చెప్పే మాటలు బాగానే ఉంటాయి. కాని ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదు. విశ్వం అంతా బిక్కు, బిక్కుమనే ఉంటోంది. ఏ దేశం ఎప్పుడు దాడిచేస్తుందో, ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో తెలీదు. ఈదిశలో మనకు ముస్సోలిని మాటలు 'అంతర్జాతీయ కులపిచ్చివాడు కనే కల' అనే మాటలు గుర్తుకు వస్తున్నాయి. అంటే ప్రతి దేశం ఇతర దేశాలను ఆక్రమించుకోవాలనే ప్రగాఢ కోరిక ఉంది. ముస్సోలిని మాటలు అక్షరసత్యం. నేడు అదే కనపడుతోంది. అంతా అశాంతే. ఇక ఎక్కడ ప్రశాంతత. ఇది ప్రశ్నగానే మిగిలిపోతుంది. దేశాలు, నాయకులు విజ్ఞతతో ఆలోచించాలి. యుద్ధాలు అన్ని అనార్థలకు మూలం అనే విషయాన్ని గ్రహించాలి. విశ్వశాంతి కొరకు ప్రతి చిన్న, చితక, పెద్ద దేశాలు ముందుకు రావాలి. ఈ దేశాలతో పాటే నాయకులు, దేశ పౌరులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు గళమెత్తితే శాంతి యావత్ ప్రపంచ శాంతిబాటలో పయనిస్తుంది. ఫలితంగా ప్రతిదేశం ప్రతిపౌరుడు సంతోషిస్తాడు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితికి ఎనలేని జవసత్వాలు సమకూరుతాయి. ప్రపంచ శాంతే మనమందరం కోరుకుందాం. ●

# ఆర్థిక, సామాజిక అసమానతలు తొలిగేదెలా?

**మేకిరి దామోదర్**

భారత ప్రజానీకం ఎవరిని నమ్మాలి. మానవ జీవన ప్రస్థానమంతా నమ్మకం మీదనే ఆధారపడి ఉంటుంది. అది మన కుటుంబవ్యవస్థ, వృత్తి, ఉద్యోగాలు వాణిజ్యం, పరిపాలన, అనుబంధాలు ఏమైనా నమ్మకం మీదనే ఆధారపడి ఉంది. నమ్మకం అమ్మకమైతే పతనమే. మనిషి నమ్మి మోసపోతే కలిగే బాధ అనుభవించే వాడికే తెలుస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పాలకులను నమ్మి ఓటేసి అధికార పీఠాన్ని అప్పగిస్తే? ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మనదేశంలో విలాసవంతమైన జీవితాల్లో నాయకులు, ధనికులు బీజీబీజీగా ఉన్నారు. జీవన భారం భరించలేక కడుపులు మాడ్చుకుంటూ పేదరికం కబంధహస్తాల్లో పేదలు నలిగిపోతున్నారు. వీరికి నిలువ నీడ లేదు. పూట గడవడం లేదు. దేశంలో అప్పులు పెరిగిపోతున్నాయి. ధనవంతుల ఆస్తులూ పెరిగిపోతున్నాయి. మరి ఎక్కడికిపోతుంది దేశ సంపద. స్వాతంత్ర్యం తరువాత ప్రజాపాలనలో దేశ సంపద ఎవరిపాలైందో ప్రభుత్వ గణాంకాలే రూఢీ చేస్తున్నాయి. ప్రజలకు సేవ చేస్తామని పాలనాపగ్గాలు చేపట్టిన వారు దేశంలో నింగి నుండి నేల వరకు అన్నింటి టోకున కార్పొరేట్, పారిశ్రామికులను కారుచౌకగా అమ్మేస్తున్నారు. మరోవైపు వారికి రాయితీలు, పన్నులు మినహాయిపులు, ఇస్తూ, ఆర్థిక ఎదుగుదలకు మనం ఎంచుకున్న పాలకులే తోడ్పడుతున్నారు. ఓటేసిన ప్రజల బాగోగులు విస్మరిస్తున్నారు. అలా దేశంలో గుప్పెడు మంది చేతిలో జాతి సంపద చేరడం అభివృద్ధి అని చెప్పడం ఈ నాయకులకుభావ్యమా! ఇది ఉంటే గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో దేశంలో పేదరికంలో ఎలాంటి మార్పులేదు. అంతేకాదు భారతదేశంలో పేదరికం తగ్గలేదని ప్రపంచ బ్యాంక్ తాజా నివేదిక చెప్పింది. ఇలా కేంద్ర ప్రభుత్వం తను అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా వాస్తవాలను కప్పి పెడుతుంది. అధికారిక సమాచారాన్ని తారుమారు చేస్తుంది. గణాంకాలను రాజకీయ ఆయుధాలుగా, ఓటు బ్యాంకుగా మార్చుకుంటూ ఎన్నికల ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తుంది. ఒకప్పుడు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టిన జాతీయ గణాంకాల వ్యవస్థ ఇప్పుడు ప్రభుత్వ చర్యల కారణంగా బలహీనపడి, విశ్వసనీయతను కోల్పోతున్నది. ఇలాంటి చర్యల మూలంగా వాస్తవాలు మరుగున పడుతున్నాయి. సర్వేల ఫలితాలు అటకెక్కుతున్నాయి. ఇలా అయితే వాస్తవాలు ప్రజలకు తెలిసేదేలా? ఇప్పుడు మన దేశంలో సాధారణ ఎన్నికలకు చేరువవుతున్న వేళ చివరి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివరినుంచి



పదిరోజుల పాటు జరగ బోతున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల అనంతరం ఏక్షణమైనా ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కావున కేంద్ర ప్రభుత్వం ఇంకొన్ని ఓటు బ్యాంకు కీలక నిర్ణయాలు తీసుకోవచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, నల్లధనం తెస్తామని ఉన్న కరెన్సీని రద్దుచేసి ఆ తర్వాత రిజర్వ్ బ్యాంక్ వేదికగా ధనికులకు పక్షపాతం వహిస్తూ దేశాన్ని అప్పుల పాలు చేసింది. బుల్లెట్ ట్రైన్ చూపిస్తూ, రైల్వేలనే అమ్మేసింది. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉద్యోగాలే లేకుండా చేశారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అని విద్యను ప్రభుత్వం ఆధీనంలో లేకుండా అమ్మేస్తూ, అశాస్త్రీయతను పెంచి పోషించారు. ఉపాధిలేమి, నిరుద్యోగం, రైతు ఆత్మహత్యలు, అధిక ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటివాటిపై పన్నులతో పాటు ఆకాశాన్నితాకుతుంటే, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల కారణంగా ప్రజల పరిస్థితి ఇప్పుడు 'మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా' మారింది. కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో పేద, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడుతున్నారు. తాజాగా బిల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు తీర్పు గుజరాత్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తప్పు పట్టిన తీరు ఇలాంటి పరిస్థితుల నుండి దేశ ప్రజలను దృష్టి మళ్లించడానికి మత రాజకీయాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి రాబోవు ఎన్నికల్లో లబ్ధికోసం ఓటు బ్యాంకు విన్యాసాలకు పూనుకుంటున్నారు. భారత రాజ్యాంగం మేరకు ప్రజలకు మత స్వేచ్ఛ ఉంది, కానీ ప్రభుత్వానికి లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటున్న రాజకీయ పార్టీకి, ప్రజల మత విశ్వాసాలకు సాధనంగా మారడాన్ని అనుమతించకూడదని స్పష్టం చేయాలి. ఇక పౌరులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్లిష్ట భావోద్వేగ పరిస్థితులను విచక్షణతో ఆలోచిస్తూ ఎన్నికల్లో ఓటుకోసం వచ్చిన వారిని నిలదీయాలి. సార్వత్రిక ఎన్నికల ముందు ఓటర్లు ప్రభుత్వాన్ని నిలదీసేలా అవగాహన పెంచుకోవాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించారా! ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ఏం చేసింది, చేస్తుంది? ప్రజలకు వైద్యం, ఆరోగ్యం, విద్య అందుబాటులో ఉంచేందుకు ఏం చేస్తుంది? ఇలా ప్రజల జీవన వికాసానికి, అభివృద్ధికి తోడ్పడే అంశాలను పక్కన పెట్టే ద్వంద్వ విధానాలను గురించి ప్రజలు విజ్ఞతతో అర్థం చేసుకోవాలి. పాలకులకు ప్రజల జీవన స్థితిగతులపై కనీస పరిజ్ఞానం ఉండి తీరాలి. ఎందుకంటే వారి జీవితాలను బాగు చేయాలంటే అవగాహన అవసరం. ప్రజలు ఎలా జీవిస్తున్నారు, వారు ఏం పని చేస్తున్నారు. ఎంత ఆర్జిస్తున్నారు. ఆదాయం- సంపదల్లో, సామాజిక లింగ పరమైన అసమానతలు, కనీస సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? విద్యా నైపుణ్యాలు ఏస్థాయిలో ఉన్నాయి వంటివాటిని ప్రభుత్వం వాస్తవాలు తెలియ జేయకుండా, వీటిపై దృష్టిసారించకుండా రెచ్చగొడుతూ మతాలకు రాజకీయ రంగు పులమడం ఎంతమాత్రం క్షేమం కాదు. ●



# గుర్రపు బగ్గీలో ఇరుదేశాధినేతలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఈ రోజు జనవరి 26న భారత రిపబ్లిక్ డే వేడుకలు దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ యేడాది భారత గణతంత్ర ఉత్సవాలకు విశిష్ట అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ విచ్చేశారు. కాగా మేక్రాన్ రాష్ట్రపతి భవన్ నుంచి భారత ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ముతో కలిసి ఓ ప్రత్యేక గుర్రపు బగ్గీలో రిపబ్లిక్ డే పరేడ్ వేదికగా నిలిచిన కర్తవ్యపథ్‌కు తరలివచ్చారు. ఆరు గుర్రాలు పూన్చిన ఈ వాహనం వెనుక ఎంతో చరిత్ర ఉంది. సాధారణంగా రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరయ్యే విదేశీ అతిథులను సాయుధ లిమోసిన్ వాహనంలో తీసుకువస్తారు. అయితే సుదీర్ఘ విరామం తర్వాత ఈ గుర్రపు బగ్గీని వినియో గించారు. ఇది బ్రిటిష్ పాలన నాటి వాహనం. అప్పట్లో దీంట్లో వైస్రాయ్ ప్రయాణించేవారు. అతి ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల్లోనే దీన్ని ఉప యోగించేవారు.అయితే స్వాతంత్ర్యం వచ్చాక దేశ విభజన జరగడం తెలిసిందే. భారత్, పాకిస్థాన్ విడిపోయే సమయంలో ఈ విలాసవంతమైన గుర్రపు బగ్గీ ఎవరికి దక్కాలన్న దానిపై పేచీ వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇరు దేశాల అంగీకారంతో టాస్ వేశారు. భారత్ తర పున కల్నల్ ఠాకూర్ గోవింద్ సింగ్, పాకిస్థాన్ తరఫున సైన్యాధికారి సహబ్ జాదా యాకూబ్ ఖాన్ టాస్‌లో పాల్గొన్నారు. అయితే ఆ నాటి టాస్ భారత్‌కు అనుకూలంగా పడడంతో అద్భుత వాహనం భారత్ సొంతమైంది. దీన్ని కొన్నాళ్ల పాటు రాష్ట్రపతి వినియోగించారు. పార్లమెంటులో పదవీ ప్రమాణ స్వీకారం కోసం రాష్ట్రపతి భవన్‌నుంచి పార్లమెంట్‌కు వెళ్లేటప్పుడు ఉపయో గించారు. రిపబ్లిక్ డేఉత్సవాల ముగింపు కార్యక్ర మం బీటింగ్ ద రిట్రీట్ లోనూ ఇది దేశాధ్యక్షుడి వాహనంగా వినుతికెక్కింది. మళ్లీ 2014లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ బీటింగ్ ద రిట్రీట్ కార్యక్రమానికి హాజరవుతూ దీంట్లోనే ప్రయాణించారు.





# గణతంత్ర పరేడ్‌ను నడిపించిన నారీమణులు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతా కాన్ని ఆవిష్కరించిన తర్వాత పరేడ్‌లో నారీ శక్తి వెల్లివిరిసింది. జాతీయ మహిళా శక్తితో పాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబేలా ఈసారి పరేడ్ ను నిర్వహించారు. చరిత్రలోతొలిసారిగా త్రివిధ దళాలకు సైతం నారీమణులు..మన సైనిక అమేయశక్తిని చాటా చెప్పారు.దేశభద్రతలో నారీ శక్తిని వీక్షించి భారతీయులు ఉప్పొంగి పో యారు. నాలుగు ఎంఐ-17వి హెలికాప్టర్లు ధ్వజ ఆకృతిలో విన్యాసాలు ప్రదర్శించాయి. ఈ సారి పరేడ్‌లో 90మంది సభ్యుల ఫ్రాన్స్ దళం కూడా పాల్గొంది. ఫ్రెంచ్ దళం ప్రదర్శన సమ యంలో రఫేల్ యుద్ధవిమానాలు గగనతలంలో విన్యా సాలు చేశారు.మహిళా అధికారులు దీప్తి, రాణా, ప్రియాంకసేవ్‌దా, ఆయుధ లొకేషన్ గుర్తింపు రాడార్,పినాక రాకెట్ వ్యవస్థలకు నేతృ త్వం వహించారు.చరిత్రలో తొలిసారి అందరూ మహి ళలే సభ్యులుగా ఉన్న త్రివిధ దళాలు పాల్గొ న్నాయి. అగ్నివీర్లు కూడా ఉన్నారు. ఆత్మనిర్భ ర్ నారీశక్తి థీమ్ నౌకాదళ శకటం కుదిరింది. ఎయి ర్‌ఫోర్స్ మార్చ్‌కి స్క్వాడ్రన్ లీడర్ రశ్మిఠాకూర్, సుమితా,యాదవ్,ప్రతిథి అహ్లువాలియా, ఫ్లైట్ లెఫ్టినెంట్ కీర్తి రొహైల్ నేతృత్వం వహించారు. 260 మంది సీఆర్పీ,బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ మహిళా సైనికులు 'నారీశక్తి' పేరుతో విన్యాసాలు చేశారు. 300 ఏళ్ల శాపర్స్ రెజిమెంట్ చరిత్రలో పురుషులే ఉన్న బృందానికి ఒక మహిళ నాయక త్వం వహించారు. 31ఏళ్ల మేజర్ దివ్యత్యాగికి ఈ అవకాశం దక్కింది. ఈ ఏడాది ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు అందుకు 19 మంది పరేడ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 16శకటాలు పరేడ్ లో పాల్గొన్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలం గాణ శకటాలున్నాయి. వీటితోపాటు సామ జిక, ఆర్థిక,శాస్త్రసాంకేతిక రంగానికి చెందిన మహి ళలు ప్రదర్శించిన 10శకటాలు ఆకట్టుకున్నాయి.



# భారత్ విద్యార్థులకు మేక్రాన్ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత విద్యార్థులకు 2030 నాటికి దాదాపు 30 వేలమంది విద్యా ర్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ప్రకటించారు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. మరింత ఎక్కువ మంది భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో చదువుకునేందుకు దిశా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 2030 నాటికి దాదాపు 30వేల మంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. భారత విద్యార్థులకు ఫ్రాన్స్ ఏవిధంగా తోడ్పాటునందించనుందో మెక్రాన్ వివరించారు. ఫ్రెంచ్ మాట్లాడలేని విద్యార్థులకోసం విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేకంగా అంతర్జాతీయ తరగతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ సంస్థ భాగస్వామ్యంతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టిస్తామని వివరించా రు. ఫ్రాన్స్‌లో చదివిన పూర్వవిద్యార్థులకు వీసా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. ఫ్రాన్స్‌లో చదివిన భారత విద్యార్థులకు వీసా ప్రక్రియ క్రమబద్ధీకరించబడుతుందని మెక్రాన్ వెల్లడించారు. భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం మెక్రాన్ ప్రత్యేక విమానంలో జైపూర్ నగరానికి చేరుకున్నారు.జైపూర్ శివారులోని అమెర్‌కోటను మెక్రాన్ సందర్శించారు. ప్రధాని మోదీ ఆయనకు రామమందిర నమూనాను కానుగోలు చేసి బహూకరించారు. నేతలిద్దరు సాహూ చాయ్ వాలా వద్ద మసాలా టీ సేవిస్తూ కబుర్లు చెప్పు కున్నారు. తర్వాత ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొ న్నారు.

# భారత్‌తో ఆటలొద్దు..పశ్చిమ దేశాలకు పుతిన్ హెచ్చరిక

**మాస్కో, జనవరి 26:** భారత్ అనుసరిస్తోన్న విదేశీ విధానంపై ప్రశంసలు కురిపించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలా పాటించడం నేటి ప్రపంచంలో అంతసులభం కాదన్నారు.ఆ దేశ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు బయ టి ఆటలు ఆడే ప్రయత్నాలకు భవిష్యత్తు ఉం డదన్నారు. 'రష్యన్ స్టూడెంట్ డే' సందర్భంగా కాలినిన్‌గ్రాడ్ ప్రాంతంలోని యూనివర్సిటీ విద్యా ర్థులతో ముచ్చటించిన పుతిన్ ప్రధాని మోదీని మరోసారి ప్రశంసించారు. స్వతంత్ర విదేశీ విధా నాన్ని భారత్ అనుసరిస్తోంది. నేటి ప్రపంచంలో అది అంత తేలికగా కాదు. సుమారు 150 కోట్ల జనాభా కలిగిన భారత్‌కు ఆ హక్కు ఉంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న దేశాల్లో భారత్ ఒకటి. అది కూడా ప్రస్తుత ప్రధాని మోదీ నాయకత్వం వల్లే ఆయన



సామర్థ్యం వల్లనే భారత్ ఇంతటి వేగం పుంజు కుంది. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా మోదీ నిర్ణయాలు తీసుకుంటారని ఊహించడం అసాధ్యం. ఈ క్రమంలో భారత్ ఆ దేశ నాయక త్వంపై రష్యా ఆధారపడవచ్చు అని పుతిన్ పేర్కొన్నారు. భారత్‌లో రాజకీయ పలుకుబడి కోసం ఆటలాడవద్దని బయటిశక్తులను హెచ్చరిం చిన ఆయన అటువంటి ప్రయత్నాలకు భవిష్యత్తు ఉండదన్నారు. భారత్‌కు గొప్ప సంస్కృతి ఉంది. వైవిధ్యంతో పాటు ఎంతో ఆసక్తిగా ఉంటుంది. జాతీయ టీవీ ఛానళ్లలో భారతీయ సినిమాలను ప్రసారం చేసే అతికొద్ది దేశాల్లోన రష్యా ఒకటి . ఇలా మరే దేశం చేస్తుందని అనుకోవడంలేదు. నరేంద్ర మోదీ నాయకత్వంలో మొదలైన మేక్ ఇండియా కార్యక్రమాన్ని రష్యాతోపాటు ఎన్నో దేశాలు విటున్నాయి. ఈ ప్రణాళికలన్నింటినీ ఆచరణలోపెట్టేందుకు భారత భాగస్వాములతో కలిసి ప్రయత్నిస్తున్నాం. 23 బిలియన్ డాలర్లతో రష్యాకు చెందిన రోజ్ నెఫ్ట్, ఓచమరు శుద్ధి కర్మాగారం కొనుగోలు, గ్యాస్ స్టేషన్లు, పోర్టులు తదిరత రంగాలోలన పెట్టుబ డులను ఆయన ప్రస్తావించారు.

# హౌతీలను కట్టడిచేయాల్సిందే ఇరాన్‌ను హెచ్చరించిన చైనా

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎర్రసముద్రంలో నౌకలపై దాడులు జరుగుతోన్న వేళ.. హౌతీలను నిలు వరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు కొంతకాలంగా నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. ఎర్రసముద్రంలో ఈ దాడుల్ని నిలువరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. చైనా ప్రయోజనాలకు ఏ విధంగా నైనా హాని కలిగితే.. ఆ ప్రభావం టెహ్రాన్‌తో ఉన్న వ్యాపార సంబంధాలపై పడు తుంది. అందుకే సమంయమనం పాటించాలని హౌతీలకు చెప్పండి అని డ్రాగన్ చెప్పినట్లు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొన సాగుతోన్న వేళ.. నౌకలపై వరుస దాడులు చోటు చేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్‌కు వెళ్తే, అక్కడి నుంచి వచ్చే నౌకలు, లేదా ఇజ్రాయెల్‌తో సంబంధమున్న నౌకలను తాము లక్ష్యంగా చేసుకుంటున్నట్లు హౌతీ రెబల్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌కు వస్తున్న ఓ నౌకను హైజాక్ చేయడంతో పాటు భారత్‌లో తయారైన జెట్ ఇంధనాన్ని తీసుకెళ్తోన్న ఆర్డ్‌మోర్ అనే నౌకపైనా దాడికి యత్నించారు.పశ్చిమాసియా, ఐరోపా మధ్య ఉన్న కీలక వాణిజ్య మార్గంలో ఎర్రసముద్రం ఉంది. అంతర్జాతీయ సాగర వాణిజనయంలో 12 శాతం ఈ మార్గం ద్వారానే సాగుతుంది. చమురు, సహజవాయువు, ఆహార ధాన్యాల నుంచి బొమ్మలు, ఎలక్ట్రానిక్స్ వస్తు వుల వరకూ అనేకం రవాణా అవుతుంటాయి. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలు తారకస్థాయికి చేరడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఫలితంగా ప్రపంచంలోని అతి పెద్ద షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గాన్ని వీడుతున్నాయి. ఈ సమయంలో చైనానుంచి హెచ్చరిక వచ్చింది. టెహ్రాన్‌తో తమ సంబం ధాలు ఎలా ప్రభావితమవుతాయనే దానిపై చైనా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఇరాన్ వర్గాలు తెలిపాయి. దశాబ్ద కాలంగా ఆ దేశానికి డ్రాగన్ అతి పెద్ద భాగస్వామిగా ఉంది. గత ఏడాది ఆ దేశముడి చమురు ఎగుమతుల్లో 90శాతానికి పైగా చూనా కొనుగోలు చేసింది.

# దౌత్యపరమైన వివాదాల్లోనూ 'రిపబ్లిక్‌డే' శుభాకాంక్షలు చెప్పిన కెనడా

**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత్ విషంలో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ నెపథ్యంలో కెనడా భారత్‌కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పింది. రిపబ్లిక్ డే వేడుకల ఘనంగా జరుగుతున్న వేళ ప్రపం చదేశాలు శుభాకాంక్షలు చెప్తున్నాయి. కెనాడా కూడా విషెస్ చెప్పింది. 'భారత్‌కు గణతంత్ర శుభాకాంక్షలు' అంటూ ఢిల్లీలోని హైకమిషనర్ కార్యాలయం హిందీ, ఇంగ్లీష్‌లో పోస్టు పెట్టింది. ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో చేసిన ఆరోపణలతో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్‌పేరు చేర్చి న



ట్రూడో ప్రభుత్వం ఈ ఉద్రిక్తలకు మరింత ఆజ్యం పోసింది. అమెరికా, అస్ట్రేలియా, రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి మనకు రిపబ్లిక్ డే సందేశాలు అందాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఈ వేడు కలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# ప్రపంచంలోనే తొలిసారి మరణశిక్షకు నెట్రోజన్ గ్యాస్!



**న్యూఢిల్లీ, జనవరి 26:** తొలిసారి స్వచ్ఛమైన నెట్రోజన్ గ్యాస్ వినియోగించిం ఓ ఖైదీకి అమెరి కాలో మరణశిక్ష అమలు చేశారు.1988లో ఓ మతాధికారి భార్య ఎలిజబెత్ సెనెట్‌ను హత్య చేసిన కేసులో కెన్నెత్ స్మిత్(58)కు దీనిని అమలు చేశారు. మరణశిక్షకు ముందు స్మిత్ మాట్లాడుతూ నేడు అలబామా మానవ్వాన్ని ఒక అడుగు వెనక్కితీసుకెళుతోంది.నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాల్లుఅని పేర్కొన్నారు. తర్వాత అతడికి అధికారులు మాస్కులు బిగించారు. దాని నుంచి నైట్రోజన్ గ్యాస్ పంపించడం మొదలు పెట్టారు. దాదాపు ఏడు నిమిషాల్లో అతడిశిక్ష అమలు పూర్తయిందని అధికారులు వెల్లడించారు. అతడి మరణాఇన్న అలబామా గవర్నర్ ధ్రువీకరించారు.ఎవ్యవస్థలో లోపాలను వాడుకుని దాదాపు 30ఏళ్లపాటు తప్పించుకున్నాడు. చివరికి తన నేరానిక బాధ్యత వహించాడు అని వ్యాఖ్యానించారు. డెత్‌పెనాల్టీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ప్రకారం ప్రపంచంలో స్వచ్ఛమైన నెట్రోజన్ గ్యాస్ వాడి మరణశిక్ష అట్మోర్‌లోని హోల్మన్ కరెక్షన్ ఫెసిలిటీకి తీసుకెళ్లారు. అలబామాలోని కొల్బెర్డ్ కౌంటీలో ఛార్లెస్ సెనెట్ అనే ఫాస్టర్ భారీగా అప్పులు చేశాడు. ఈ నేథ్యంలో భార్య ఎలిజబెత్ చనిపోతే ఆమె పేరిట బీమా సొమ్ము దక్కించు కోవాలని భావించి చంపేందుకు గ్రే విలియమ్‌స అనే వ్యక్తికి కాంట్రాక్ట్ ఇచ్చాడు. 1.000 డాలర్ల చొప్పున సుపారీ ఇచ్చి కెన్నెత్ స్మిత్,జాన్‌ఫ్రాస్ట్ పార్కును పురమాయించాడు. వారు 1988లో మార్చిలో ఎలిజమెత్‌ను హత్య చేశారు. ఈకేసులో పోలీసులు భర్త ఛార్లెస్‌ను అనుమానించి విచా రించారు. దర్యాప్తు అధికారుల బృందం నోటి నుంచి హంతకుల పేర్లు బయటకు వచ్చసరికి తాను దొరికి పోయినట్లు భావించాడు. విచారణ అనంతర చర్చికి వెళ్లి అక్కడ తనకుటుంబాన్ని కలుసుకున్నారు. నేరం చేసినట్లు వారికి చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎలిజబెత్ మరణించిన ఎనిమిదిరోజు ఈ ఘటన జరిగింది. దంపతుల మృతేదహాలను ఒకే చోట సమాధి చేశారు.గ్రేవిలి యమ్స్ జీవితఖైదు విధించగా జైలో మరణిం చారు. హంతకుల్లో ఒకడైన జాన్‌ఫ్రాస్ట్‌కు 2010 మరణశిక్ష అమలు చేశారు.

మరో నిందితుడు స్మిత్ మాత్రం తాను దాడిలో పాల్గొనలేదని న్యాయ పోరాటం చేశారు. చివరికి దోషిగా తేలాడు. 2022లో విషపూరిత ఇంజెక్షన్ ఇచ్చి మరణ శిక్షను అమలు చేయాలని కోర్టు నిర్ణ యించింది.డెత్ వారెంట్ ముగిసిపోయింది. చివరిక ఎన్నడూ పరీక్షించన మరణశిక్ష విధా నాన్ని ప్రయోగించాలని న్యాయమూర్తి సూచిం చగా తాజాగా అమలు జరిగింది.

# శబరిమల యాత్రికులలకు ఉచిత బస్సు

## కేరళకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**తిరువనంతపురం, జనవరి 26:** అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల వచ్చే భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు అనుమతి వ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో విశ్వహిందూ పరిషత్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచా రణకు చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కేరళ ప్రభుత్వానికి నోటీసు జారీచేసింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. గత యేడాది విహెచ్‌పి ఇటువంటి పిటిషన్‌ను దాఖలు చేయగా కేరళ హైకోర్టు కొట్టివేసింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడుపుతున్న బస్సులు సరిపోవడం లేదని, దీంతో భక్తులు అధిక సమయం నిరీక్షించాల్సి వస్తోందని విహెచ్‌పి వాదిస్తోంది. అందువల్ల ఉచితంగా బస్సులు నడపటానికి అనుమతించా లని విజ్ఞప్తి చేసింది. విహెచ్‌పి తరఫున వాద నలు వినిపించిన సీనియర్ లాయర్ వి. చితం బరేష్ భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. నీలక్కల్, పంబా మార్గంలో కాదా? అని ధర్మాసనం



ప్రశ్నించగా ఈ మార్గాన్ని దేవస్వం నిర్వహిస్తోం దని, తమ పథకం ఆ మార్గంలో కాదని సీనీ యర్ న్యాయవాది చెప్పారు. శబరిమల దిగువన ఉన్న పంబ వరకు యాత్రతికులను ప్రైవేట్ వాహనాల్లో వెళ్లేందుకు ఇప్పటి వరకు అనుమ తించాలని తెలిపారు. కొండలమీదుగా మరో 4 కి.మీ. నడుచుకుంటూ అయ్యప్ప సన్నిధానానికి చేరుకోవచ్చు. అయితే కొవిడ్ కారణంగా నీలక్కల్ వద్ద పంబకు 22 కిలోమీటర్ల ముందే ప్రైవేట్ వాహనాల ప్రవేశాన్ని నిలిపివేశారు. నీలక్కల్ నుంచి పంబకు వెళ్లేందుకు యాత్రికులు కెఎస్ ఆర్‌టిసి బస్సులపైనే ఆధారపడాల్సి వస్తోంది. కెఎస్ఆర్‌టిసి ఛార్జీలు, పండుగ ఛార్జీలను ఎక్కు వగా వసూలు చేస్తోంది. నీలక్కల్‌లోని డిపోలో యాత్రికులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. సుదీర్ఘ నిరీక్షణ కారణంగా ఈ సీజన్‌లో కొండపైకి వెళ్లే మార్గంలో ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయింది అని ధర్మాసనానికి వివరించారు. ప్రతిపాదిత ఉచిత సర్వీస్ బస్సు మధ్యలో ఆగదు లేదా పంబ వద్ద పార్కింగ్ ఉండదని చెప్పారు. అయితే దీనికి కేరళ హైకోర్టు అనుమతి నిరాకరించింది. కాంట్రాక్ట్ క్యారేజికి ప్రత్యేక అనుమతి ఇవ్వడం కారిడార్ పరిమితితో స్టేజ్ క్యారేజ్‌తో సమానమని అభిప్రాయపడింది.

# విజయ్ పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం

## అతి త్వరలో కొత్త పార్టీ ప్రకటన



**చెన్నై, జనవరి 26:** తమిళ నటుడు, ఇళ య దళ పతి విజయ్ రాజకీ యాల్లోకి వస్తున్నారంటూ, కొత్త పార్టీకి ఏర్పాటు చేయబోతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిపై ఆయన కూడా ఎప్పుడూ నోరు మెదపలేదు. అయితే తాజాగా మరోసారి ఈ అంశం చర్చనీయాం శమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి రంగం సిద్ధమైనట్లు టాక్ వినిప స్తోంది. ఇందులో భాగంగానే త్వరలో కొత్త రాజ కీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చెన్నైలోని పనయూర్‌లో గల కార్యాలయంలో విజయ్ మక్కల్ ఇయక్కం నిర్వా హకులతో విజయ్ సమావేశం నిర్వహించారు. చెన్నై, కోవై, తిరుచ్చి, మధురై సహా అన్ని జిల్లాల నుంచి 150 మంది నిర్వాహకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గతానికి భిన్నంగా రాజకీయాలపై చర్చించిన విజయ్ కొత్త పార్టీపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విజయ్ నిర్ణయంతో సభ్యులు రాజకీయ పార్టీ కోసం దరఖాస్తు కూడా చేసుకున్నట్లు తమిళ రాజకీయాల్లో టాక్ వినిపిస్తోంది. మరో నెల రోజుల్లోనే విజయ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలి సింది. ప్రకటన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలా? లేకపోతే ఏ పార్టీకైనా మద్దతు ఇవ్వాలా? అన్నది అప్పుడు నిర్ణయి స్తారని టాక్. ప్రస్తుతం ఈ వార్త తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది.

# అయోధ్య బాలక్‌రామ్‌కు 45 రోజులపాటు 100 మంది కళాకారులతో 'రాగసేవ'

**లక్నో, జనవరి 26 :** అయోధ్య రామమందిరంలో ఇటీవల బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభ వంగా నిర్వహించారు.

ఈ క్రమంలోనే ఆల యంలో శ్రీరాముడికి అంకితమిస్తూ 45 రోజు లపాటు భక్తి సంగీత ఉత్సవాన్ని నిర్వహిం చనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. 100 మందికిపైగా కళాకారులు ఈ వేడుకలో పాల్గొని శ్రీరామ రాగ సేవ' అందించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఈ సంగీత కార్య క్రమం మార్చి 10వరకు కొనసాగుతుం దన్నారు. దేశంలోని వివిధప్రాంతాలు, కళా సంప్రదాయాల కు చెందిన 100 మందికిపైగా ప్రసిద్ధ కళాకారులు రాముడి పాదాల చెంత 'రాగ సేవ' అందిస్తారు' అని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. హేమామాలిని, అనూప్ జలోటా, అనురాధ పౌడ్వాల్, మాలిని అవస్థీ, సోనాల్ మాన్‌సింగ్, సురేశ్ వాడ్కర్, పద్మా సుబ్ర హ్మణ్యం తదితరులు ఇందులో పాల్గొంటారని చెప్పారు.

# భారత్ జోడో యాత్రలో రాహుల్‌కు డూప్‌ను ఉపయోగిస్తున్నారు

## అసోం సిఎం సంచలన ఆరోపణలు



**దిస్పూర్, జనవరి 26:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్య క్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ఈశాన్య రాష్ట్రాల్లో కొనసాగు తోంది. అయితే అసోంలో యాత్ర సందర్భంగా అక్కడి బిజెపి ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి మధ్య ఉద్రిక్త పూరిత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సంచలన ఆరోపణలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీకి డూప్ ని వినియోగిస్తున్నారన్నారు. రాహుల్ చాలా వరకు తన బస్సులోనే ఉంటాడని కొందరు కాంగ్రెస్ నేతలు నాతో చెప్పారు. మరి యాత్రలో రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఎవరు? అని సిఎం హిమంత బిశ్వశర్మ ప్రశ్నించారు. బస్సులో కూర్చుని రాహుల్, టీ ఇతర చిరుతిండ్లను ఆస్వా దిస్తున్నట్లుంది అని వ్యాఖ్యానించారు. మధ్యప్ర దేశ్‌లోని భోపాల్ నగరానికి చెందిన రాకేశ్ కుశ్వాలా కాస్త రాహుల్ గాంధీని తలపించేలా ఉంటారు. రాకేశ్‌కుశ్వాలా కూడా రాహుల్ చేప ట్టిన భారత్ జోడోన్యాయ్ యాత్రలో పాల్గొంటు న్నారు. కుశ్వాలా స్పందిస్తూ దేశ ప్రజలు తనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాం ధీతో పోల్చడం సంతోషం కలిగిస్తోందని అన్నారు.

# ఐసిజె ఆదేశిస్తే కాల్పుల విరమణకు కట్టుబడతాం : హమాస్

**ది హేగ్, జనవరి 26:** ఐరాస అత్యున్నత న్యాయస్థానం (ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్) ఐసిజె ఆదేశిస్తే ఇజ్రాయెల్‌తో యుద్ధంలో కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటామని హమాస్ గురువారం ప్రకటించింది. అయితే, ఇజ్రాయెల్ సైతం దాన్ని అమలు చేయాలని షరతు విధిం చింది. ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనీ యులను విడుదల చేస్తే తమ వద్ద బందీలను విడిచిపెడతామని చెప్పింది. గాజాస్ట్రిప్‌పై కొనసా గుతున్న ఇజ్రాయెల్ దిగ్బంధనానికి ముగింపు పలకాలని కోరింది. ఈ భూభాగంలోకి మాన వతా సహాయం, పునర్నిర్మాణ సామగ్రిని అను మతించాలని విన్నవించింది. గాజాలో ఇజ్రాయెల్ మానవ హననానికి (యుద్ధ నేరం) పాల్పడు తోందంటూ దక్షిణాఫ్రికా చేసిన ఫిర్యాదుపై విచారణ జరిపిన ఐసిజె శుక్రవారం తీర్పు



వెలువరించనుంది. అయితే ఈ కేసు తేలడానికి యేళ్లు పట్టే అవకాశం ఉన్నందున కనీసం ఇజ్రా యెల్ దాడులను వెంటనే ఆపేలా ఆదేశాలి వ్వాలని దక్షిణాఫ్రికా కోరుతోంది. గాజాలో హమాస్‌పై ఇజ్రాయెల్ సైనికచర్య భారీ ప్రాణ నష్టానికి దారి తీస్తోందని, దానిని ఆపేందుకు మధ్యంతర ఉత్తర్వులైనా ఇవ్వా లని విజ్ఞప్తి చేసింది. ఐక్యరాజ్య సమితిని, అంతర్జాతీయ సంస్థల ను ఇజ్రాయెల్ పెద్దగా పట్టిం చుకున్న దాఖలాలు లేవు. తాజా మానవ హనన ఫిర్యా దుపై ఆ దేశం ఇప్పటికే తీవ్రంగా స్పం దించింది. దక్షిణాఫ్రికా కేసుకు లీగల్ ఫౌండేషన్ లేదని స్పష్టం చేసింది. ఆ దేశం రాజకీయ ఉద్దేశాలతో కేసు వేసిందని పేర్కొంది. ఐసిజె ఆదేశాలకు తాము కట్టుబడి ఉండబోమని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే స్పష్టం చేశారు. తమను ఎవరూ ఆపలేరని.. హమాస్‌ను అంత మొందించే వరకు తమ పోరాటం కొనసా గుతుందని తేల్చి చెప్పారు.

# నరక ప్రాయంగా గాజా: డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్!



**జెనీవా,జనవరి 26:** గాజాలో ప్రస్తుత పరిస్థితు లను గుర్తుచేసుకుంటూ డబ్ల్యూ హెచ్‌వో డైరెక్టర్ జనరల్‌టెడ్రోస్ అథనామ్ భావోద్వేగానిక గుర య్యారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి శాశ్వ త పరిపరిష్కారాన్ని వెతకాల్సిన అవసరం ఉం దని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అథనామ్ అన్నారు. గాజలో ప్రస్తుతం పరిస్థితులు నరకప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని శాంతియుతంగా పరిష్క రించుకోవాలిన డబ్ల్యూలహెచ్‌ఓ పాలక మండలి సమావేశంలో అన్నారు. ఇథియోపియాకు చెం దిన టెడ్రస్ చిన్నతనంలో స్వయంగా యుద్ధ పరిణామాలను చవిచూశారు. 1998-2000 మధ్య ఎరిత్రియాతో సరిహద్దు యుద్ధం సమ యంలో ఆయన పిల్లలూ బంకర్లలో తలదా చుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గాజాలోనెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఘర్షణలు, ద్వేషం, ఆవేదన, విధ్వంసం తప్ప..యుద్ధం ఎలాంటి పరిష్కారం ఇవ్వదని నా సొంత అను భవంతో చెబు తున్నా. అందుకే శాంతియుతంగా రాజకీయంగా ఈ వివాదాన్ని పరిష్క రించుకుందాం. పరిసిథతి ఇలాగే కొనసాగితే గాజలో ఆకలి,వ్యాధులతో మరింత మంది చని పోతారుఅని టెడ్రోస్ అన్నారు. టెడ్రోస్ వ్యాఖ్యలు నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి మీరవ్ ఐలాన్ షహర్ దుయ్య బట్టారు.

# కాళేశ్వరంపై దర్యాప్తునకు సిద్ధం

## హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన సిబిఐ

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంపై వచ్చిన ఆరోప ణలపై ఆదేశిస్తే దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) హైకోర్టుకు తెలిపింది. ఈ మేరకు 7 పేజీలతో కూడిన కౌంటర్‌ను దాఖలు చేసింది. హైకోర్టు లేదా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తే దర్యాప్తు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని సిబిఐ హైదరాబాద్ ఎస్‌పి డి కళ్యాణ్ చక్రవర్తి తమ కౌంటర్‌లో ఉన్నత న్యాయస్థానానికి నివేదించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం పిల్లర్లు కుంగిన ఘటనపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించాలని అభ్యర్థిస్తూ తాజాగా న్యాయవాది రామ్మోహన్ రెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) ను హైకోర్టు విచారించింది. ఈ వ్యాజ్యంలో ప్రతివాదిగా ఉన్న సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. దర్యాప్తుకు అవసరమైన వనరులు ఎ,సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది. ఒక అదనపు ఎస్‌పి, ముగ్గురు డిఎస్‌పీలు, 6 మంది ఇన్స్‌పెక్టర్లు, నలుగురు ఎస్ఐలు అవసరమైన సబార్డినేట్ సిబ్బంది, వాహనాలు, కార్యాలయం కేటాయించాలని కోరింది.

ఈ ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై నేరుగా విచారించే పరిధి తమకు లేదని, రాష్ట్ర ప్రభుత్వం లేదా హైకోర్టు ఆదేశిస్తే దర్యాప్తుకు సిద్ధమని సిబిఐ ప్రకటించింది. కేంద్ర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనే అంశాలపై దర్యాప్తుకు చేసేందుకు అభ్యంతరం లేదని కౌంటర్‌లలో పేర్కొంది. ఈ పిటిషన్‌ను ఫిబ్రవరి 2 న మరోసారి హైకోర్టు విచారణ చేపట్టనుంది. టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి నిరంజన్ కూడా ఈ ప్రాజెక్టు అక్రమాలపై సిబిఐ దర్యాప్తు కోరుతూ పిల్ దాఖలు చేశారు.

# మేడిగడ్డ పునరుద్ధరణకు సిడబ్ల్యుపిఆర్‌సి సలహా

**పూణెకు వెళుతున్న రాష్ట్ర ఇంజినీరింగ్ బృందం**

**శిథిలాల తొలగింపు.. నిర్మాణం కోసం మేడిగడ్డ**

**సందర్శించనున్న పూణె సాంకేతిక నిపుణులు**

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** మేడిగడ్డ పునరుద్ధరణ తెలంగాణ ప్రభుత్వం సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్ స్టేషన్ సలహా తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సమాయాత్తమైంది. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి నష్టనివారణ, మరమ్మతులు, వచే వర్షాకాలం నీటినిల్వపై సిడబ్ల్యుపిఆర్‌సి అభిప్రాయం తెలుసుకొంటున్నది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి సెకాంట్‌పైల్ విధానంతో నిర్మించడంతో దీనిపై భారత ఇంజినీరింగ్ అధికారులకు అంతగా అనుభవంలేదు. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి ఏడవ బ్లాక్‌లో 19,20,21 పిల్లర్లు కుంగి పోవడంతో మరమ్మతు చేయడానికి సిడబ్ల్యుపిఆర్‌సి సలహాలు తీసుకోవడానికి తెలంగాణ ఇంజనీర్లబృందం వెళ్ళుతున్నది. మేడిగడ్డ బ్యారేజి డిజైన్, డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు,జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక, రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ అథారిటీ పాండ్యన్ నివేదిక, నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి నిపుణుల అభిప్రాయాతో రూపొందించిన నివేదికను ఫోటోలతో ఇంజనీరింగ్ అధికారులు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్ స్టేషన్‌లో నిపుణుల సలహాలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ స్టేషన్ లో హైడ్రాలిక్ మరియుఅనుబంధ పరిశోధన చేయడంతో పాటు నీటినిల్వ, మరియునీటి ప్రవాహాల రవాణా హైడ్రాలిక్ నిర్మాణల డిజైన్‌లపై నిర్దిష్ట పరిశోధన చేసే నిపుణులు అక్కడ ఉంటారు. దీనితో మేడిగడ్డను వచ్చే వర్షకాలం వరకు పునరుద్దరణకు వీలవుతుందా ఒక వేళ పగుళ్ళుచెందిన ఏడో బ్లాక్‌లో పియర్స్‌ను డైమండ్ కటింగ్ ద్వారా తొలగించడం శ్రేష్ఠమా లేక ఇంకా ఏదైనా విధానం ఆచరించాలా అనే అంశాలపై వారు సలహాలు తీసుకునే అవకాశం ఉంది. ఏడవ బ్లాక్‌లో వుండే గేట్లు వచ్చే వర్షాకాలం తెరిచి వుంచి మిగితా గేట్లను మూసి వుంచి నీటి నిల్వలు నిర్వహించాలా లేక అన్ని గేట్లను ఓపెన్ చేయాలా అనే అంశంపై కూడా నీటి పారుదల ఇంజనీర్లు మల్లాగుల్లాలు పడుతున్నారు. విజిల్స్ అధికారులు ఇప్పటికే ఐదు ఆరు బ్లాక్‌ల నుంచి కూడా పెద్దసైజ్‌లోని దిమ్మెలు వంద మీటర్లు కొట్టకొని పోయాని నిర్ధారించడంతో నీటిని నిలపడంవల్ల దాని ప్రభాతం ఇతర గేట్లపై పడుతుందాలనే అంశంలో పూర్తిగా ఒక నిర్ణయంకు రావడానికి పూణే నిపుణుల సలహా తీసుకుం టున్నారు. అయితే మరో వైపు సిడబ్ల్యుపిఆర్‌సి ఇంజనీర్లు కూడా క్షేత్రస్థాయి సందర్శన చేసేందుకు ముందుకు వస్తే వారిని ఇక్కడికి తీసుకొచ్చి పూర్తి పరిశీలన చేయడానికి వీలవుతుందని భావిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజి పియర్లు దెబ్బతిన్న తీరుపై సర్వే అనేక బృందాలు ప్రభుత్వ ఏజన్సీలు సర్వే చేస్తూన్నాయి.మరో వైపు మేడిగడ్డపై జియాలోజికల్ సర్వేకూడా మరో నాలుగురోజుల్లో పూర్తి అవుతుంది. ఈ నివేదిక కూడా సిడబ్ల్యుపి ఆర్‌సి కినివేదించనున్నారు. మేడిగడ్డ బ్యారేజి ఏడో బ్లాక్ కుంగిపోవడమే కాకుండా గేట్ల దిగువన నీళ్ళుపడేచోట గ్లేసియర్స్ దెబ్బతిన్నాయి. పియర్స్ బాగా పాడవ్వడంతో నాణ్యతపై కూడా సిడ బ్ల్యు సిపిఆర్‌సి నిపుణులను ఈ ప్రాజెక్టు కొనసాగింపు చేయ డానికి వీలవుతుందా అంశంపై వారి సలహాలతో తీసుకొనే అవకాశం ఉంది.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ అభివృద్ధి



శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండాను ఎగరవేసిన ఎంపి లక్ష్మణ్

**బిఆర్ఎస్ అడుగుజాడల్లోనే**

**50 రోజుల రేవంత్‌రెడ్డి పాలన : బిజెపి ఎంపి డా.లక్ష్మణ్**

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మదర్ ఆఫ్ డెమోక్రసీగా భారతదేశం పేరు సాధిం చిందని బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ అన్నారు. శుక్ర వారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ వేడు కల్లో బిజెపి సీనియర్ నేతలు చింతా సాంబమూర్తి, కాసం వెంకటేశ్వర్లు, పొంగులేని సుధాకర్‌రెడ్డి, మర్రి శశిదర్‌రెడ్డి, బండ కార్తికరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన బాబా సాహెబ్ అంబేడ్కర్‌ను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బిఆర్ఎస్ అంబేడ్కర్ గౌరవార్థం ఐదున ప్రదేశాలను పంచతీర్థంగా అభివృద్ధి చేసి, స్మృతికేంద్రాలుగా తీర్చిదిద్దారరాన్నరు. అంత్యోదయ సిద్ధాంతంతో సమాజంలో చిట్టచివరి వ్యక్తి వరకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నారన్నారు.

భారతదేశాన్ని ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక దేశంగా తీర్చిదిద్దారన్నారు. నాలుగు కోట్ల పేద ప్రజలకు పక్కా ఇల్లు కట్టించిన ఘనత నరేంద్రమోడి ప్రభుత్వానిదే. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఏడేళ్ల కాలంలో 55లక్షల మంది పేదలకు ఇండ్లు కట్టించిన ఖ్యాతి మోడికి దక్కుతుందన్నారు. జనవరి 22న జరిగిన బలరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం ప్రపంచాన్ని అబ్బురపరిచిందన్నారు. నెహ్రూ నుంచి రాహుల్‌గాంధీ వరకు 82శాతం ఉన్న హిందువుల మనోభావాలను ముడిపడిన అంశాలను కాలరాస్తూ కుహనా లౌకికవాదంతో రాజకీయాలు నడిపారన్నారు. సోమనాథ్ ఆలయ నిర్మాణం చేపడితే ఆనాడు నెహ్రూ తిరస్కరించార న్నారు.

తెలుగు తేజాలకు పద్మభూషణ్, పద్మవిభూషణ్ దక్కడంలో మోడీ మార్కు ఉందని, ఎవరి సిఫారసులకు ఆస్కారం లేకుండా అవార్డులకు ఎంపిక చేశారన్నారు. 50 రోజుల రేవంత్‌రెడ్డి పాలన కూడా బిఆర్ఎస్ అడుగు జాడల్లో నడుస్తుందన్నారు. తెలంగాణ పరిస్థితి పెనం నుంచి పొయిలో పడ్డట్లు అయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో పెద్ద ఎత్తున బిజెపి ఎంపిలను గెలిపించాలన్నారు.

# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు జరిగాయి. హైదరాబాద్‌లోని ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ తమ బ్యాంకు సేవ, పారదర్శకత, నీతిగా తదితర వాటికి ప్రాధాన్యతనిస్తోందన్నారు. విజన్, మిషన్ కింద సరళమైన, వినూత్న బ్యాంకింగ్ పరిష్కారాలను అందించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. ఆర్థిక వృద్ధి, సాంకేతిక పురోగమానాలు, ఆవిష్కరణలు, సమాజ అభివృద్ధికి తమ బ్యాంకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా టాప్ 25 బలమైన బ్రాండ్‌లలో ఎస్‌బిఐ ఒకటిగా ఉందని తెలిపారు. వ్యాపార విభాగంలో ఇండియన్ ఆఫ్ ది ఇయర్-2023గా ఎస్‌బిఐ చైర్మన్ దినేష్‌ఖరా ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎస్‌బిఐ ఒక బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థగా అభివర్ణించారు. సిఎస్సార్ కింద మహిళా సాధికారితలో భాగంగా ఎన్జీవోకు 50 కుట్టుమిషన్లు విరాళంగా అందించారు. క్రీడలు, విద్యావేత్తలు, కళలలో ప్రతిభ కనపరచిన పలువురుకు అవార్డులను అందచేశారు.

# తెలంగాణ 190 శాతం పెరిగిన మూలధన వ్యయం

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మూలధన వ్యయం 190 శాతం పెరిగింది. అలాగే గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో మూలధన వ్యయంలో తెలంగాణ మొదటి, మూడు స్థానాల్లో నిలిచింది. ఈ మేరకు ఆర్థిక సమీక్ష నివేదిక ప్రకారం దేశంలోని 18 రాష్ట్ర ప్రభుత్వాల మూలధన వ్యయం గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2 శాతం పెరుగుదలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో 56 శాతం పెరిగింది. మూలధన వ్యయం పరంగా 142 శాతం పెరుగుదలతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలువగా, 87 శాతంతో ఒడిశా, 85 శాతం పెంపుతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు నిలచాయి. అయితే పొరుగున ఉన్న కర్నాటకలో ఇదే కాలంలో మూలధన వ్యయం 32 శాతం తగ్గింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో మూలధన వ్యయంలో 43 శాతం వృద్ధి లక్ష్యంగా కేంద్రం నిర్ణయించుకుంది.

అంతేకాకుండా ఏప్రిల్ నుండి సెప్టెంబరులో వార్షిక క్యాపెక్స్ లక్ష్యం దాదాపు 49 శాతంగా ఉంది. ఈ ఏడాది ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ వెల్లడించిన నివేదిక ప్రకారం తెలంగాణ మూలధన వ్యయం గత ఎనిమిదేళ్లలో ఐదు రెట్లు పెరిగింది.

## ఎల్ఐసి కార్యాలయంలో గణతంత్ర వేడుకలు




**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ఎల్ఐసీ కార్యాలయంలో రిపబ్లిక్ డే కార్యక్రమం జరిగింది. హైదరాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఎల్‌కే శ్యాంసుందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఐసీ అత్యుత్తమ సేవలను అందిస్తోందన్నారు. వినూత్న సాంకేతిక పురోగతితో పాలసీదారులకు పలు సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. వినియోగదారులకు సాధ్యమైనంత సమయంలో సేవలను పొందేందుకు వీలు కల్పించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. భవిష్యత్‌లో రాబోయే సవాళ్లను అధికమించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్‌బాబు, సతీస్‌బాబు, రవికుమార్, ఉతుప్ జోజెఫ్, రీజినల్ మేనేజర్లు తదతరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

**స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం**

**మహిళా సమాఖ్యలకు చెక్కుల పంపిణీ**

**స్టాళ్లను పరిశీలించిన అధికారులు**

**సూర్యాపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవాలు**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లా కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్లు, ఎస్పీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో. జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంకలు జాతీయ జెండాలను ఎగురవేశారు. జెండాల ఆవిష్కరణకు ముందు పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందని పోరాట యోధుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వానికి రాజ్యాంగం అవసరమని భావించి రూపొందించడం జరిగిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తయారు చేయడంలో ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన భారత జాతీయ కాంగ్రెస్ 1930లో పూర్ణ స్వరాజ్‌కై ప్రకటన చేసి జనవరి 26వ తేదీకి ఉన్న ప్రాముఖ్యం సదరు తేదీ నుండి భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందడం జరిగిందన్నారు. ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు కల్పించినట్లు పౌరులంతా దేశ సేవకు, అభివృద్ధికి పాటపడేలా భాద్యతలు కల్పించారన్నారు. భాద్యతలను విస్మరించకుండా ప్రతి పౌరుడు దేశాభివృద్దికి పాటుపడాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు జిల్లాలో 21,32,860 మంది ప్రయాణీకులు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారన్నారు. పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందించేందుకే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేసు_న్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో జిల్లా వ్యాప్తంగా 3,76,419 ధరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.



స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా సంక్షేమంలో కొత్త అధ్యాయాన్ని లిఃంచేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించే విషయమై దృష్టి సారించిందన్నారు. ఆరు గా్యరెంటీలను సమర్థవంతంగా అర్హులకు అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరు బాగస్వామ్యం కావాలన్నారు. జిల్లాలోని 216 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీకి రూ. 9.16 కోట్లు భానుపురి జిల్లా మహిళా సమాఖ్యలోని 7931 సంఘాలకు రూ. 508.97 కోట్లు, 2750 సంఘాలకు రూ. 90.59 కోట్ల చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా మహిళా సంఘాలకు అందజేశారు. పెరేడ్ గ్రౌండ్స్‌లో వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన 14 స్టాల్స్‌ను అధికారులు తిలకించారు. జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులు వెంకటరెడ్డి, గుడిపాటి అంజయ్య, టంగుటూరి కోటయ్య, బండ పుల్లారెడ్డిలను కలెక్టర్, ఎస్పీ ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను అధికారులు అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు పోలీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకటరెడ్డి, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, ఎఎస్పీ నాగేశ్వరరావు, డిఎఫ్‌వో సతీష్‌కుమార్, ఆర్‌డివో సూర్యనారాయణ, జగదీశ్వర్‌రెడ్డి, డిఎస్పీ నాగభూషణం, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, డిఆర్‌డివో కిరణ్‌కుమార్, సీపీవో వెంకటేశ్వర్లు, డిఎంహెచ్‌వో కోటా చలం, డిఈవో అశోక్, డిడబ్ల్యువో జ్యోతిపద్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి కోదండరామ్ భీష్మాచార్యుడు

**హరీశ్ వద్ద రూ. వేల కోట్ల కాళేశ్వరం సొమ్ము**

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో కోదండరామ్ భీష్మాచార్యుడి పాత్రను పోషించారు.. కోదండరామ్ డైరెక్షన్‌లో నేను ఒక్కడిని మాత్రమే అప్పుడు లేను.. కానీ ఉన్న వాస్తవం ఒప్పుకోవాలే అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కోదండరామ్‌ను మేం ఎమ్మెల్సీ చేయలేకపోయినా మీరు చేశారని అభినందించండి.. కెటిఆర్ ఇలా చిల్లర మాటలు మాట్లాడకు అని హితవు చెప్పారు. ఉద్యమకారుడిని గౌవరించారని బయటకు అభినందనలు తెలు పకపోయినా కనీసం మనసులోనైనా చెప్పుకో అని సూచించారు. రాష్ట్ర విభజన కోసం కాంగ్రెస్ పనిచేసిందని, ఉద్యమంలో కెసిఆర్ ఒక పావుగానే ఉన్నారని మా ఎంపిల పోరాట ఫలితంగానే తెలంగాణ వచ్చిందన్నారు. ప్రజాపోరాటం నుంచి జెఎసి ఏర్పడిందని అన్ని పార్టీలను ఒక ఛత్రి కింద ఉండాలనే కోదండరామ్ ఎన్నుకొన్నారని ఆయన చరిత్రను గుర్తుచేశారు. హరీశ్‌రావుకు, కెటిఆర్‌కు కోదండరామ్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. జెఎసి కన్వీనర్‌గా ఉన్న కోదండరామ్ ఇంటికి మీరు ఎన్నిసార్లు పోలేదు కెటిఆర్‌ను ఆయన పశ్నించారు. ఉద్యమ సమయంలో కోదండరామ్‌ను దేవుడు లెక్క చూశారని అన్నారు. కెసిఆర్ సిఎంగా ఉన్న 9 యేళ్లలో కోదండరామ్‌కు ఎప్పుడైనా కలవడానికి అవకాశం కల్పించారా అని ఆయన అడిగారు. తొమ్మిదేళ్ల నోరు మెదపని కెటిఆర్ ఇప్పుడు మేం ఎంఎల్‌సి ఇస్తే రాద్ధాంతం చేస్తున్నారని దుయ్య బట్టారు. కెసిఆర్ కుటుంబం కోదండరామ్‌ను అవమానించారు, మేం ఆయనను గౌరవిస్తున్నామని ఆయన అన్నారు. ఎంఎల్‌సిలుగా 9 యేళ్ల మీరు ఎవరిని నియమించారో అందరికి తెలుసు. గవర్నర్‌కు కృతజ్ఞతలు. మేం విలువలతో రాజకీయాలు చేస్తాం అని ఆయన అన్నారు. అయ్యా, కొడుకులు ఏం మాట్లా డుతున్నారో అర్థం కావడంలేదు. పొన్నంని బట్టలు ఇప్పుతా అన్నాడు.. అయితే కెటిఆర్‌కు పొన్నం గట్టి షాక్ ఇచ్చాడు. కెటిఆర్.. నువ్వు బట్టలు ఇప్పే అంత తీస్మార్క్ అనుకుంటున్నావా.. మజాక్ చేస్తున్నావా అని జగ్గారెడ్డి హెచ్చరించారు. మాటలు జాగ్రత్తగా రానీయ్ గౌరవం పోగొట్టుకోకు అని జగ్గారెడ్డి సలహా ఇచ్చారు. కెటిఆర్ నువ్వు ఒక చవట, హరీశ్‌రావు పెద్దచవట. మీరిద్దరు పనికిమాలిన వారంటే బాధ మీకు అనిపిస్తుందా లేదా అందుకే మీరు ఇతరుల పట్ల పరుష పదజాలలు వాడకండి అని ఆయన సలహా ఇచ్చారు. మేం తిట్టడమే మొదలు పెడితే డిక్షనరీలో ఉన్న మాటలన్నీ ఉపయోగిస్తామని అన్నాడు. బిజెపి, కాంగ్రెస్ ఫెవికాల్ బంధం అని పిచ్చోడు కూడా నమ్మడు అన్నారు. బండి సంజయ్‌ని అధ్యక్షుడిగా తీసివేయించింది మీ నాయకుడు కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి బద్ధశత్రువులం. ఫెవికాల్ బంధం మీది. రేపే కవిత జైలుకు పోతదని అన్నారు అరెస్టు ఎందుకు కాలేదో తెలియదా అన్నారు. మేము ఆరవై వేల కోట్లు ఇచ్చిపోతే మొత్తం బడ్జెట్ నాకేయడంతోపాటు ఆరులక్షల కోట్ల అప్పు ఇచ్చారని ఆయన అన్నారు. కెసిఆర్ హయాంలో సర్పంచ్‌ల హక్కుల నుంచి మొదలు కొని గవర్నర్ హక్కులను కూడా కాలరాశారు అని ఆయన అన్నారు. రేవంత్ గవర్నర్‌ను గౌరవిస్తున్నారు.. రాజ్యాంగాన్ని గౌరవించారు అని ఆయన తెలిపారు. నేను ఓడిపోయాక అందరు సానుభూతి తెలుపుతున్నరు.. ఎన్నికలపుడు ఎవరు సహకరించలేదు. హరీశ్‌రావు వద్ద నాలుగువేల కోట్ల కాళేశ్వరం డబ్బు ఉందని ఆరోపించారు.

## అడవుల రక్షణకు క్షేత్రస్థాయి సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి

**పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్**

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** అడవుల సంరక్షణ విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అటవీ శాఖ ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గణతంత్ర దినోత్సవం వేళ ప్రతి ఒక్కరు సరిహద్దులో వీర జవా నుల త్యాగాలను గుర్తుచేసుకోవాలన్నారు. వారి స్ఫూర్తితో అభివృద్ధికి పునరంకితం కావాలని కోరారు. అడవుల రక్షణ విషయంలో క్షేత్రస్తాయి సిబ్బంది మరింత అంకితబావంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా గత యేడాది కాలంలో పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

## రైల్వే ఆస్తుల రక్షణ.. ప్రయాణికుల భద్రతలో

# ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాత్ర అమోఘం

**డిఆర్ఎం లోకేష్ వైష్ణోయ్**

**హైదరాబాద్ (మెట్టుగూడ), జనవరి 26, ప్రభాత వార్త:** రైల్వే ఆస్తుల రక్షణ.. ప్రయాణికుల రక్షణ కోసం రైల్వేప్రొటక్షన్ ఫోర్స్‌పాత్ర ఎంతో గొప్పదని హైదరాబాద్ డీఆర్ఎం లోకేష్ వైష్ణోయ్ కొనియాడారు. మౌలాలి సెవన్త్ బిఎన్ ఆర్ ఆర్‌పి ఎఫ్ ఆవంణలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వ హించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హైద రాబాద్ డిఆంఎం లోకేష్ వైష్ణోయ్ జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆర్‌పిఎస్‌ఫ్ బృందం డిఆర్ఎంకు గౌరవ వందనం స్వీకరిం చారు. ఈ సందర్భంగా విధి నిర్వాహణలో ప్రతిభకనబర్చి ప్రయాణికులు ప్రాణాలు కాపాడిన, ఆస్తులను రక్షిణ కోసం కృషి చేసిన 32 మంది సిబ్బందికి కమాండేషన్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. అదేవిదంగా వివిద క్రీడా పోటీల్లో గెలుపొందిన ఆర్‌పీఎస్ఎఫ్ సిబ్బందికి బహుముతులు సర్టిఫికెట్లను అందజేశారు. సిబ్బంది పిల్లలో కోసం కూడా క్రీడాపోటీలు నిర్వహించారు. తగ్గాఫర్ క్రీడ విశేషంగా ఆకట్టుకకుంది. ఈ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ సురేంద్ర హోజా, ఆషాహోజా, అర్జెటెంట్ అధికారి డి.శ్రీనివాస రావు, ఏసీ..1 జి.శ్రీనివాస్, ఏసీ...2 జె.కె.శ్రీవాస్తవతో పాటు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మౌలాలి ఆర్‌పిఎఫ్ క్రీడా మైదానంలో క్రీడా పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి షీల్డ్ బహూకరిస్తున్న డిఆర్ఎం లోకేష్ వైష్ణోయ్

## 'పద్మవిభూషణుల' అభినందనల పర్వం

### వెంకయ్యనాయుడిని కలిసిన మెగాస్టార్ చిరంజీవి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 26:** పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆయన నివాసంలో మెగాస్టార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇద్దరికి ఒకేసారి పద్మవిభూషణ్ పురస్కారం రావడం పట్ల చిరంజీవి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు, చిరంజీవి ఒకరినొకరు అభినందనలు తెలుపుకున్నారు. కాసేపు సరదాగా మాట్లాడుకొని తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## చిరంజీవితో మంత్రి వెంకటరెడ్డి భేటీ



**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమల నుండి పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న మెగాస్టార్ కొణిదల శివశంకర వర ప్రసాద్ (చిరంజీవి)ని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. పద్మ విభూషణ్ అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం సినీ నిర్మాత వెలమకుచ వెంకట రమణారెడ్డి (దిల్ రాజు)తో కలిసి మంత్రి చిరంజీవి ఇంటికి వెళ్లారు. అనంతరం చిరంజీవికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమ నుండి చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు.

## విద్యుత్ సంస్థల్లో ఘనంగా రిపబ్లిక్ డే

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్), ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)లో రిపబ్లిక్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా కలిగిన ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సంస్థ డిసెంది ముషారఫ్ ఫరూఖీ, హన్మకొండ విద్యుత్ భవన్ కేంద్రంగా ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశాల్లో సిఎండీలు మాట్లాడుతూ వినియోగదారులకు సత్వర సేవలు అందించడంతో పాటు, నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. పంపిణీ సంస్థల నష్టాలను తగ్గించాలని, నిర్వాహణా సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. నిబద్ధత, నిజాయితీ, సమర్థత, సమగ్రతతో ప్రతీ ఉద్యోగి పనిచేయాలని తెలిపారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 26:** బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఆయన సతీమణి నీలిమపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. తప్పుడు పత్రాలతో భూ అక్రమణలకు యత్నించారని ఫీర్జాదిగూడకు చెందిన రాధిక ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు పల్లా దంపతులపై కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఏ1గా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఏ2గా భార్య నీలిమ, ఏ3గా మధుకర్‌రెడ్డి పేర్లను చేర్చారు. కొర్రెముల్ల సర్వే నెంబర్ 796లో ప్లాట్లు కబ్జా చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 38ఈ హోల్డర్స్ పేరిట రిజిస్ట్రేషన్ చేసి కబ్జాకు ప్రయత్నం చేశారని ఫిర్యాదులో తెలిపారు. పదేళ్లుగా 200 మందిని పల్లా రాజేశ్వర్‌రెడి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.

# జాన్‌పహాడ్ దర్గాను దర్శించిన మంత్రి ఉత్తమ్

### జనసంద్రమైన దర్గా

**పాలకవీడు, జనవరి 26, ప్రభాతవార్త :** మండలంలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద శుక్రవారం ముస్లిం సాంప్రదాయరీతిలో అత్యంత వైభవంగా ఉర్సు ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన గంధం ఊరేగింపు జరిగింది. వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుండి తెచ్చిన గంధంను గంధంను చందల్‌ఖానాలో ఉంచారు. గంధంను ప్రత్యేకంగా అలంకరించిన గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు. గంధం ఊరేగింపులో గంధం బిందెలను రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎత్తుకుని బయటి వరకు మోసుకువచ్చారు. అనంతరం సంప్రదాయబద్దంగా ముస్లింలు గంధం తీసుకుని కల్మెట్‌తండా, జాన్‌పహాడ్, చెరువు తండా గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు గురువారం అర్ధరాత్రి నుండి దర్గా వద్దకు చేరుకుని గంధం ఊరేగింపులో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు తరలిరాగా జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవం జనసంద్రమైంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లు చేసింది. గంధం ఊరేగింపు అనంతరం దర్గాను చేరుకునే సరికి భక్తుల సంఖ్య లక్షకు పైగా చేరుకుంది. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధంను అందుకునేందుకు భక్తులు ఉత్సాహాన్ని చూపించారు. ఊరేగింపుగా తీసుకువచ్చిన గంధం దర్గాలోపలికి తీసుకువచ్చి హాజరత్ సయ్యద్ మొహినుద్దీన్‌షా, జాన్‌పహాడ్ షహీద్ రెహమతుల్లా సమాధులపై ఎక్కించారు. గంధం ఎక్కించేటప్పుడు దర్గాలోని భక్తులను బయటకు పంపించి గంధాన్ని సమాధులపైకి ఎక్కించారు. దర్గా పరిసరాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో భక్తులు తొక్కిసలాట లేకుండా దర్శనం చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌శాఖ తగిన జాగ్రత్తలు తీసుకుంది. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డేలు దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవానికి విచ్చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కోటి రూపాయలతో జాన్‌పహాడ్ దర్గాను అభివృద్ధి చేస్తానన్నారు. జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగింది తప్ప గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని తెలిపారు. లిఫ్టుల ద్వారా మండలంలో ప్రతి ఎకరాకు నీరందించేలా కృషి చేస్తానన్నారు. నేరేడుచర్ల నుండి జాన్‌పహాడ్ రోడ్డు, మఠంపల్లి నుండి జాన్‌పహాడ్‌కు రోడ్డు వేసింది, కృష్ణా నది నుండి తాగు, సాగు నీరందించింది తన హయాంలో నేనని గుర్తు చేశారు. మిషన్ భగీరథ కోసం రూ. 40 వేల కోటు అప్పు చేసిన బిఆర్ఎస్ ఒక్క గ్రామానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. లిఃత పూర్వకంగా 99 శాతం గ్రామాల్లో నీరు ఇచ్చామని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 14 సీట్లు ఖాయమన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజలకు జాన్‌పహాడ్ సైదులు ఆశీస్సులు ఉండాలని, అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు వివిధ శాఖల ఆధ్వర్యంలో సమన్వయంతో చేయడం సంతోషంగా ఉందని అన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సిసి కెమెరాల సహాయంతో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవిన్యూ, వైద్య, ఆరోగ్య, ఎక్సైజ్, అగ్నిమాపక, పంచాయితీరాజ్, ఆర్టీసి తదితర శాఖలు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి భక్తులకు సేవలందించారు. భక్తుల కోసం మిర్యాలగూడ, కోదాడ డిపోల నుండి నేరేడుచర్ల, దామరచర్ల మీదుగా జాన్‌పహాడ్ దర్గా వరకు ప్రత్యేక బస్సులను నడిపించారు. ఆర్డీవో జగదీష్‌రెడ్డి, సిఐలు రామలింగారెడ్డి, రవి, ఎస్ఐ లింగయ్యతో పాటు నేరేడుచర్ల, మఠంపల్లి, గరిడేపల్లి, హుజూర్‌నగర్ ఎస్ఐలు, పాలకవీడు తహసీల్దార్ శ్రీదేవి, ఎంపిడివో వెంకటాచారిలతో పాటు 450 మంది పోలీస్ సిబ్బంది భక్తులకు సేవలందించారు.



దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

## రూ.8.15 లక్షలతో రాష్ట్రంలోనే రంగారెడ్డి రిచ్

### రూ.4 లక్షలతో రెండో స్థానంలో హైదరాబాద్

### తలసరి ఆదాయంలో రూ.1.5 లక్షలతో వికారాబాద్ లాస్ట్

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** ప్రస్తుత ధరల ప్రకారం తలసరి ఆదాయంలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కెల్లా రంగారెడ్డి జిల్లా అగ్రస్థానంలో ఉంది. తదుపరి రెండో స్థానంలో హైదరాబాద్ నిలిచింది. ఇక రాష్ట్రంలోనే తలసరి ఆదాయంలో చిట్టచివరి స్థానంలో వికారాబాద్ ఉంది. లాగే రాష్ట్రంలోని 14 జిల్లాల్లో తలసరి ఆదాయం 2 లక్షల రూపాయల కంటే ఎక్కువగా ఉంది. మరో 11 జిల్లాల్లో 2 లక్షల రూపాయల నుండి 2.5 లక్షల రూపాయల వరకూ తలసరి ఆదాయం చోటు చేసుకుంది. ఈ మేరకు వీటి వివరాలను తెలంగాణ ప్రణాళికా విభాగం అధికారులు తాజాగా వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలోని రంగారెడ్డి తలసరి ఆదాయం 8.15 లక్షల రూపాయలతో మొదటి స్థానంలో ఉండగా, 4 లక్షల రూపాయలతో హైదరాబాద్ రెండో స్థానంలోను, 3.08 లక్షల రూపాయలతో సంగారెడ్డి మూడో స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలోనే అత్యల్పంగా చిట్టచివరిగా 1.5 లక్షల రూపాయలతో వికారాబాద్ ఉంది. కరీంనగర్, మంచిర్యాల, వరంగల్, జనగామ, నాగర్‌కర్నూల్, నిర్మల్, ఆదిలాబాద్, ములుగు, వనపర్తిలో ప్రస్తుత ధరల ప్రకారం 1.98 లక్షల రూపాయల నుండి 1.7 లక్షల రూపాయల వరకూ తలసరి ఆదాయం నమోదయ్యాయి. నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్లా, గద్వాల్, నారాయణ్‌పేట్, జగిత్యాల, ఆసిఫాబాద్, హన్మకొండ జిల్లాలు 1.7 లక్షల రూపాయల నుండి 1.5 లక్షల రూపాయల వరకూ తలసరి ఆదాయంలో నిలిచాయి.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను పరామర్శించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ,జనవరి 26:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పరామర్శించారు. ఇటీవల గడ్డం ప్రసాద్ అనారోగ్యానికి గురి కావడంతో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రేపు తెలంగాణకు అమిత్‌షా

### ఒకేరోజు 3 జిల్లాల్లో పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 26:** తెలంగాణలో ఈనెల 28న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన ఖరారైంది. మధ్యాహ్నం 1.05 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన బేగంపేట విమానాశ్రయానికి రానున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరి నేరుగా మహబూబ్‌నగర్‌లో నిర్వహించే పార్టీ క్లస్టర్ సమావేశానికి హాజరవుతారు. పార్లమెంట్ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బిజెపి శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. 3.55 గంటలకు కరీంనగర్‌కు వెళ్లి కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారు. అనంతరం హైదరాబాద్‌కు చేరుకుంటారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బిజెపి నిర్వహించే మేధావుల సమావేశానికి ముఖ్యఅతిథిగా అమిత్‌షా హాజరవుతారు. ఈ సమావేశంలో పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చాల్సిన అంశాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. అదే రోజు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో రాత్రి 7.45 గంటలకు బయల్దేరి ఢిల్లీకి వెళ్తారు.

## పీపుల్స్ ప్లాజాలో దేదీప్యమానంగా భారత మాతా మహాహారతి

### కార్యక్రమం ప్రారంభించిన కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా లో భారత మాతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భారత మాతా మహా హారతి కార్యక్రమం వివిధ రకాలైన విద్యుద్దీపాల వెలుగులో దేదీప్యమానంగా వెలిగిపోతుంది. హుస్సేన్ సాగర్ తీరం అంతా కాషాయమయంగా మారింది. భారత్ మాతాకీ జై అంటూ చిన్నారులు, పెద్దలు చేసిన నినాదాలతో హుస్సేన్ సాగర్ తీరం మారు మోగింది. భారత మాతా మహా హారతి కార్యక్రమాన్ని కన్నులారా వీక్షించి తరించేందుకు జంట నగరాలకు చెందిన ప్రముఖులు, ప్రజలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పీపుల్స్ ప్లాజాకు తరలి వచ్చారు. దీంతో ఈ ప్రాంతం మొత్తం జన సమర్ధంగా మారిపోయింది. ముందుగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆయన సతీమణి కావ్యారెడ్డితో కల్సి భారత మాత విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన, పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోమాత్రకదేవరాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంట నగరాలలోని వివిద ప్రాంతాలకు చెందిన చిన్నారులు వివిధ రకాలైన వేష ధారణలతో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో ఈ ప్రాంతం మొత్తం సందడిగా మారిపోయింది. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి మాట్లాడుతూ ఈ రోజు గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలు జరుపుకునే శుభదినం అన్నారు. భారతదేశం వజ్ర సంకల్పంతో ప్రపంచానికి గురువుగా ఎదుగుతున్న అద్భుతమైన శక్తి సామర్థ్యాలకు ఈ రోజు ఒక మెట్టు అని అన్నారు. భాగ్య నగరంలో భారత మాతకు మహా హారతి ఇస్తూ మనందరి ప్రేమను జ్యోతిగా భారత మాత కు పాదాలకు సమర్పించేందుకు సంకల్పించి ఏడేండ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంగళాశాసనాలు తెలుపుతున్నాం అని త్రిదండి చినజీయర్ స్వామి అన్నారు. కేంద్ర మంత్రి కాక ముందు నుంచే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దేశం పట్ల ప్రేమ, శ్రద్ధను చూపుతూ భారత సంస్కృతిని చాటి చెబుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా దేశంలో ఎక్కడా లేని విధంగా భారత మాతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత మాతా మహా హారతి కార్యక్రమాన్ని దేశభక్తితో జాతీయ భావనతో నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలై విజయ వంత మైన హనుమాన్ చిత్ర యూనిట్‌ను కిషన్ రెడ్డి అభినందించారు.

## కోహెడ మార్కెట్‌ను విస్తరించాలి

### వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** భవిష్యత్ అవసరాలు, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని కోహెడ మార్కెట్‌ను మరింతగా విస్తరింప చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఇందుకు అదనంగా 50 నుండి 100 ఎకరాల స్థలం సేకరించేలా ప్రణాళిక చేపట్టాలన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ కార్యలకాలాపాలకు అవసరమైన వసతులను ఫేజ్ 1 నిర్మాణంలో కల్పించే విధంగా ఒక సంవత్సర కాలంలో పూర్తి చేయాలని చెప్పారు. కోహెడ్ మార్కెట్‌కు వచ్చిన ఆదాయాన్ని దాని అభివృద్ధికై నిధులు మంజూరు చేసిన కమిటీలకు తిరిగి రుణంగా చెల్లించాలని వివరించారు.

వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు కోహెడ మార్కెట్‌ను 2047 సంవత్సరం వరకూ ఏర్పడే అవసరాలకు అనుగుణంగా నిర్మిస్తున్నట్లు తెలియ చేశారు.

ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ డైరక్టర్ లక్ష్మీబాయి, సహకార శాఖ డైరక్టర్ హరిత తదతరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగ రాష్ట్రంలోని పలు ఉన్నత విద్యా సంస్థల్లోనూ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి అందరికీ హక్కులు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావుతోపాటు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. వందేళ్లకుపైగా చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ చారిత్రక ఆర్ట్స్ కాలేజీ ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. సాంకేతిక విశ్వవిద్యాలయమైన జేఎన్‌టీయూలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వీసీ ప్రొఫెసర్ సీతారామ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలన్నింటిలోనూ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## రైతుబంధు కింద రూ. 3,300 కోట్ల పంపిణీ

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** రైతు బంధు పథకం కింద ఇప్పటి వరకూ 3,300 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు తెలంగాణ సర్కార్ వెల్లడించింది. ప్రస్తుతం రెండు నుండి మూడు ఎకరాలు ఉన్న రైతులకు చెల్లింపులు జరుగుతున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తున్నట్లు తెలిపింది. ఒక్క గురువారం రోజునే భారీగా రూ.900 కోట్లలకు పైగా చెల్లింపులు చేసినట్లు వివరించింది.

## పర్యాటక రంగం అభివృద్ధికి కొత్త పాలసీ: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** తెలంగాణలో పర్యాకట రంగం అభివృద్ధికి విస్తారమైన అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగంలో ఉన్న అవకాశాలను తెలియజేసి పర్యాటకులను మరింతగా ఆకర్శించేందుకు త్వరలోనే కొత్త పాలసీని తీసుకు రానున్నట్లు వెల్లడించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మంత్రి జూపల్లి కృష్ణారావు తొలిసారిగా స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్రిడ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ టూరిజం, ట్రేడ్ ఫెయిర్‌లో వివిధ దేశాలలో అమలవుతున్న టూరిజం పాలసీలను తెలుసుకుని తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

## చందనవెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

### డిప్యూటీ సిఎం భట్టి హామీ

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** చందనవెల్లి భూ సేకరణలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసానతమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీనిచ్చారు. రంగారెడిడ్డ జిల్లా చేవళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ మండలం చందనవెల్లి గ్రామవలో జున్నా సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయనను భూ బాధితులు కలిసి వినతి పత్రం అందించారు. తమకు జరిగిన అన్యాయాన్ని వారు భట్టికి మొరపెట్టుకున్నారు. చందన్‌వల్లి గ్రామం సర్వే నెంబర్ 190లో చేసిన భూ సేకరణలో నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చ, ఊస్తానని ఆయన భూ బాధితులకు భరోసానిచ్చారు. ఎంజాయ్‌మెంట్ సర్వే పేరిట భూమిలేని వారిపేర్లను భూ సేకరణలో చేర్చి నిజమైన రైతులకు పరిహారం చెల్లించలేదని తన పాదయాత్రలో ఈ విషయం తనకు తెలిపారని భట్టి గుర్తు చేశారు. బోగస్ లబ్దిదారులకు ప్రయోజనం అందంఇచిన అంశంపై సమగ్ర విచారణ జరిపిస్తానని హామీనిచ్చారు.

## మతాలు, కులాలకు అతీతంగా మనిషి వ్యవహరించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఎగురవేసిన చాడ

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణ మనిషి మతాలకు, కులాలకు అతీతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతుందని, రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులు ఏ మేరకు అమలయ్యాయని చాడ వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలు ఏ మేరకు అమలయ్యాయి ప్రజాస్వామ్యం ఏ మేరకు పరిఢవిల్లుతుందన్నారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మతాల మధ్య విబేధాలు సృష్టించే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఇటీవల రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఎలాంటి అట్టహాసాలు జరిగాయో చూశామని అన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్‌లో రూ.3.50 లక్షల నిధులు దుర్వినియోగం

### ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

**హైదరాబాద్, జనవరి 26, ప్రభాతవార్త:** ఎస్సీ కార్పొరేషన్‌లో అక్రమాలకు పాల్పాడ్డారనే ఆరోపణలతో సాంఘిక సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి విష్ణు ఇద్దరూ నిధులు దుర్వినియోగం చేసినట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ నుండి 9 మంది లబ్దిదారులకు 31.50 లక్షల రూపాయలు మంజూరు కాగా వాటిలో 3.50 లక్షల రూపాయలను తమ సొంత ఖాతాలకు మళ్లించుకున్నట్లు కనుగొన్నారు. నిధుల మళ్లింపు విషయమై ఇద్దరు ఉద్యగుల బ్యాంకు ఖాతాలను సీజ్ చేసినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ రామ్ లాల్ తెలిపారు. అంతేకాకుండా ఈ ఇరువులు ఉద్యోగులపై విచారణ అధికారిని నియమించినట్లు చెప్పారు.

## జాతర పనులు త్వరగా పూర్తి చేయండి

### జంపన్న వాగు, ఆర్టీసి వైజంక్షన్, స్నానఘట్టాలు, పార్కింగ్ పనులు పరిశీలన

### నిర్మాణ పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయండి: మంత్రి సీతక్క ఆదేశం

**మేడారం, ప్రభాతవార్త:** జాతర పనులు తొందరగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్శించి, తొమ్మిది శాఖల అధికారులు భక్తుల కోసం చేపట్టిన పనులను పరిశీలించారు. జంపన్నవాగులో చేపట్టిన నాళ్ళల ఏర్పాటు, వాగులో ఇసుక చదును పనులను పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా బావులలో పూడిక తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఊరట్టం క్రాస్ వద్ద నడుస్తున్న సీసీ రోడ్ పనులను పరిశీలించారు. ఊరట్టం వైపు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, చెప్పట్టిన పనులు పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోను ఆదేశించారు. అంతేకాకుండా జంపన్న వాగు వెంబడి కన్నెపెల్లి, కొత్తూరు, ఏరియాలలో ఏర్పాటు చేస్తున్న పనులు తొందరగా అందుబాటులోకి రావాలన్నారు.



**కన్నెపెల్లి సారలమ్మ గుడి పరిశీలన, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి**

కన్నెపెల్లిలోని సారలమ్మ గుడిని మంత్రి సీతక్క అధికారులతో కలిసి సందర్శించారు. గుడి చుట్టు గల ప్రహరీ గోడకు రంగులు వేయాలని, భక్తులు వస్తున్నందున లైట్లు ఏర్పాటు చేయాలని, భక్తులు గుడి వద్ద విడిధీ చేస్తారని, త్రాగు నీరు, మరుగుదొడ్ల పనులను అందుబాటు చేయాలని అన్నారు. కన్నెపెల్లిలోని సారలమ్మ గుడి పరిసరాలలో చేపట్టిన పనులు అందుబాటులోకి తెస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా ఐ మాస్ లైట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. దారి పొడవున త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే దహం వేసినప్పుడు త్రాగు సరఫరా అందుబాటులో ఉంటుంది అన్నారు. ఏమైన సమస్యలు ఉన్నట్లయితే సారలమ్మ పూజారులు, అధికారుల దృష్టికి తేస్తే పరిశీలించాలని అన్నారు. మేడారంలో ఏర్పాటు చేసినట్లుగానే ఇక్కడ కూడా పనులు సమర్ధవంతంగా ఉండాలన్నారు.

**జనవరి చివరిలోగా పనులు పూర్తి కావాలి**

జాతర సందర్భంగా చేపట్టిన పనులన్ని ఆలస్యం కాకుండా జనవరి చివరిలోగా ప్రగతిలోకి రావాలని, ఆ పనులన్ని సెక్టోరియల్ అధికారులు చూసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, ఐటీడీఏ పీవో అంకిత్ ఈ పనుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులు తెలంగాణ ప్రాంతం నుంచే కాకుండా పోరుగు రాష్ట్రాల నుంచి బాగా వస్తున్నందున బుధ, గురు, ఆది వారాలలో కాకుండా మిగతా రోజులలో కూడా భక్తుల రద్దీ పెరుగుతుందని, సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఆమె వెంట ఐటీడీఏ ఏపీవో వసంతరావు, జిల్లా ఎస్పీ అంబరేష్, ములుగు డిఎస్పి రవీందర్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ఎండోమెంట్, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, డిపిఓ వెంకయ్య, ఇతర శాఖల అధికారులు వెంట ఉన్నారు.

# పద్మ విభూషణుడు మెగాస్టార్

## ఈ రిపబ్లిక్‌డే నాకెంతో ప్రత్యేకం: చిరంజీవి....

చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రిపబ్లిక్‌డే వేడుకలను ఘనంగా జరిగాయి... ఈవేడుకల్లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, హీరో వరుణ్‌తేజ్, సుష్మిత కొణిదెల, చిరంజీవి మనుమరాల్లు నవిష్క, సమరలతో పాటు అభిమానులు పాల్గొన్నారు. చిరంజీవికి ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించటంతో ఈ వేడుకలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.. జాతీయ జెండా



వందనం చేసిన అనంతరం చిరంజీవి మాట్లాడారు.. మహానుభావుల త్యాగఫలమే ఈ స్వేచ్ఛ అనాననరు. నా 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో నేను ఈసినీ కళామతల్లికి సేవ చేసుకున్నానని అన్నారు. అలాగే కళాకారులకు సామాజిక బాధ్యత కూడ ఉందని అనేదాన్నినా బాధ్యతగా భావించానని అన్నారు. అందులో భాగంగానే బ్లడ్‌బ్యాంకును స్థాపించామనాననరు.. ఇది ఎందరికో స్ఫూర్తినిచ్చిం దన్నారు. పాతకేళ్ల ముందు రక్తం కొరతతో ప్రాణాలను కోల్పోతున్నారు అనే మాట నుంచి ఇపుడు అలాంటి ప్రస్తావన రాలేదంటే నేను తీసుకున్న నిర్ణయం పట్ల గర్వపడుతున్నానని మెగాస్టార్ అన్నారు. దానికి ప్రధానకారణం నా అభిమానుల అన్నారు. తన సేవలను గుర్తించి 2006లో పద్మభూషణ్ అవార్డు ఇచ్చారని, అదేఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చిందన్నారు. అయితే ఇపుడు పద్మ విభూషణ్‌ను తాను ఊహించలేదన్నారు.. 2024లో నా కళ, సామాజిక సేవలను గుర్తించి పద్మవిభూషణ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం అనేది ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. దీనికి కారణమైన ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రకటించే పద్మ పురస్కారాల్లో తెలుగువారికిఎంతో ఆనందం కల్గించే విషయాలు చోటుచేసుకున్నాయి. సినిమా రంగం నుంచి మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డును కేంద్రం ప్రకటించింది..మెగాస్టార్ కళా రంగానికి చేసిన విశేష సేవలకుగాఊ ఈ అవార్డును ప్రకటించారు. వెండితెరపై తన విశ్వరూపం చూపించినచిరంజీవి 1978లోతన సినీ ప్రస్థానాన్ని స్టార్ట్‌చేశారు.. ఆయన తొలిసినిమా పునాదిరాళ్లు.. అయితే మొదటగా రిలీజ్ అయిన సినిమా ప్రాణం ఖరీదు.. ఆ తర్వాత ఆయనకు తొలి బ్రేక్ వచ్చి స్టార్‌డమ్ తెచ్చిన సినిమా ఖైదీ... 1983లోరిలీజ్ అయ్యింది. నాటి నుంచి ఆయన వెనక్కి తిరిగి చూడలేదు.. మెగాస్టార్‌గా ఆయనమూడు దశాబ్దాల క్రితమే సూపర్ స్టార్‌డమ్ సాధించారు.. 155 సినిమాలకు పైగా చేశారు.. చిరంజీవి చారిటబుల్ ట్రస్టును స్థాపించి ఎన్నో సేవాకార్యక్రమాలు చేశారు.. నటుడుగా, ప్రజా సేవకుడిగా మరోవైపు రాజకీయాల్లో కొన్నాళ్లపాటు రాణించి, కేంద్రమంత్రిగా పనిచేశారు.. మెగాస్టార్‌కు పద్మవిభూషణ్ అవార్డు దక్కటం పట్ల తెలుగుప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చిరంజీవితోపాటు 132 మందికి పద్మ అవారులను ప్రకటించటంతో సర్వత్రా ఆనందం వ్యక్తంచేస్తు న్నారు.. నటుడిగానే కాకుండా ప్రజాబాహుళనయంలో విశిష్ట సేవలకు ప్రదానం చేసిన రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో దీంతో పద్మవిభూషణుడుగా పద్మభూషణుడుగా దేశంలోనే అరుదైన గౌరవం అందుకున్న వ్యక్తిగా చిరంజీవి రికార్డుల్లోకి ఎక్కారు. 2006లో భారతీయ సినిమాకు ఆయన చేసినసేవలకు గానూ భారత దేశం మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌తో సత్కరించారు.





మెగాస్టార్ చిరంజీవిని కలిసి అభినందనలుతెలియజేస్తున్న సినీప్రముఖులు



## రవితేజ బర్త్‌డే స్పెషల్ పోస్టర్

గణతంత్ర దినోత్సవంతోపాటు మాస్ మహారాజా రవితేజ పుట్టినరోజు .. ఈ ప్రత్యేక సందర్భంలో రవితేజ హీరోగా బ్లాక్‌బస్టర్ హరీశ్‌శంకర్ దర్శకత్వంలో టాప్ ప్రొడక్షన్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రూపొందుతున్న మిస్టర్ బచ్చన్ నుంచి రవితేజను వింటేజ్ మాస్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు.. యాక్షన్ సీక్వెన్స్‌లో గూండాలు నేలపై పడిఉండటం చూడొచ్చు... కాగా రవితేజ తదితరులు పాల్గొంటున్న కొత్త షూటింగ్ కారంపూడిలో జరుగుతోంది.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. పనోరమా స్టూడియోస్, టిసిరీస్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. మిక్కీజె. మేయర్ సంగీతం అందిస్తున్నారు.



## 'ఈగల్' నుంచి పాట రిలీజ్

రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లోభారీ అంచనాలున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్.. రిలీజ్ డేట్ దగ్గరపడుతోంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈచిత్రం ఫిబ్రవరి 9న విడుదల కానుంది.. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా రవితేజ పుట్టినరోజు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేకర్స్ రాకింగ్ నంబర్ ఈగల్స్ ఆన్ హిస్ వే.. ను విడుదల చేశారు.. రవితేజపోషించిన సహదేవ్ ఆకా ఈగల్ పాత్ర వైల్డ్‌నేచర్‌ను తెలియజేస్తోంది. విజువల్స్ రవితేజను కిల్లర్ అవతార్‌లో చూపిస్తున్నారు. ఈచిత్రంలో ఆయన మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కన్పిస్తున్నారు. అనుపరమ పరమేశ్వరన్ హీరోయిన్.. కావ్యాథాపర్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. అన్ని సౌత్ ఇండియన్ భాషలతోపాటు హిందీలో కూడ గ్రాండ్‌గా విడుదలకానుందఇ.



## 'ఉత్సవం' ఫస్ట్‌లుక్ పోస్టర్

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా ప్రధాన పాత్రలు పోషిసునతన్న ఇంపాక్ట్‌ఫుల్ తెలుగు డ్రామా ఉత్సవం.. అర్జున్‌సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదలచేశారు.. హీరో పాత్ర పోషపించిన దిలీప్ ప్రకాష్ ఒక చేతిలో నటరాజ విగ్రమం, మరోచేతిలో కిరీటం పట్టుకుని నేలపై కూర్చునట్టుకన్పించారు.. తనచుట్టూ నాటక ప్రదర్శనలో వాడే వస్తువలు ఉన్నాయి. అతని



ముఖంలోని చిరునవ్వు కళ పట్ల అతని అభిరుచి, ఉత్సాహాన్ని సూచిస్తోంది. ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంది.. టీజర్‌ను జనవరి 28న విడుదల చేయనున్నట్టు తెలిపారు. లవ్, ఎమోషన్స్ భావోద్వేగాలు వినోదంతో కూడిన కంప్లీట్ ఫ్యామిటీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. నాజర్,రాజేంద్రప్రసాదన, బ్రహ్మానందం , ఆలీ, ప్రేమ తదితరులు నటిస్తున్నారు.

## 'టిల్లు స్క్వేర్' రిలీజ్ డేట్

స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ తన డిజె టిల్లు సినిమాతో టిల్లుగా ప్రేక్షకులపై పెద్ద ప్రభావాన్ని కల్గించారు. బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈచిత్రం ప్రేక్షకులను ఎంతగానో అలరించి, కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా పేరొందంది.. కాగా టిల్లు స్క్వేర్ లోసిద్ధు జొన్నలగడ్డను మరోసారి బిగ్‌స్క్రీన్‌పై



టిల్లుగా చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ విషయాన్ని రుజువు చేస్తూ, టిల్లు స్క్వేర్ కోసం రామ్ మిరియాల స్వరపరిచిన ఆల్బమ్‌లోని టికెట్టే కొనకుండా.. రాధిక వంటి పాటలు ఇప్పటికే వైరల్ అయ్యాయి.. మేకర్స్ నాణ్యత విషయంలోఏమాత్రంరాజీ పడకుండా ఒరిజినల్‌కు మించిన సీక్వెల్ చేయటానికి తగినంత సమయం తీసుకున్నారు.. కొన్ని అనుకోని కారణాలవల్ల ఫిబ్రవరి 9న అనుకున్న విడుదల తేదీని వాయిదా వేయాల్సి వచ్చింది.. ఇపుడు మేకర్స్ వేసవి శెలవులను దృష్టిలో పెట్టుకుని చిత్రాన్ని మార్చి 29న విడుదల చేయాలని నిర్ణయించారు. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సినిమాలోని ఆమె కిల్లర్ లుక్స్ ఇప్పటికే బాగా పాపులర్ అయ్యాయి. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలోసితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.

## వెంకయ్యనాయుడు సినీ ప్రముఖుల అభినందన

భారత మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించటం పట్ల ఎఫ్‌ఎన్‌సిసి అధ్యక్షుడు జి.ఆదిశేషగిరిరావు, ఉపాధ్యక్షుడు టి.రంగారావు, సెక్రటరీ



ముళ్లపూడి మోహన్, జాయింట్‌సెక్రటరీ వివిఎస్ఎస్ పెద్దిరాజు, ట్రెజరర్ బి.రాశేఖరరెడ్డి,కమిటీ సభ్యులు కాజా సూర్యనారాయణ, జె.బాలరాజు,ఏ.గోపాలరావు అభినందనలు తెలిపారు..

## బోయపాటి, అల్లు అరవింద్ కాంబినేషన్‌లో

ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత అల్లు అరవింద్ కాంబినేషన్‌కు మంచి పేరుంది.. 2016లో వీరిద్దరి కలయికలో అల్లు అర్జున్ హీరోగా సరైనోడు చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈచిత్రం మాసివ్ బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలిచి అత్యధిక




వసూళ్లు రాబట్టుకుంది.. తాజాగా ఈ బ్లాక్‌బస్టర్ కలయికలో మరోభారీ ఎంటర్‌టైనర్ రాబోతోంది.. భద్ర, తులసి, సింహా, లెజెండ్, సరైనోడు, అఖండ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన బోయపాటి శ్రీనుతో గీతా ఆర్ట్స్ చిత్రం అంటే మంచి క్రేజ్ ఏర్పడింది.. త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించనున్నారు.

## 'రాబిన్‌హుడ్' టైటిల్ ఫిక్స్

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల , ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో రూపొందిస్తున్న ప్రాజెక్టు కోసం రెండోసారి చేతులు కలిపారు. బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్టు అనౌన్స్‌మెంట్ రోజు నుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. రిపబ్లిక్‌డే సందర్భంగా టైటిల్‌ను రివీల్ చేశారు. ఈచిత్రానికి రాబిన్ హుడ్ అనే టైటిల్‌పెట్టారు.. నితిన్ పాత్రను పరిచయం చేస్తూ రివీల్ చేసిన టైటిల్ గ్లింప్స్ చాలా ఆసక్తికరంగా ఉంది. నితిన్ గెటప్,యాక్షన్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి.. దర్శకుడు వెంకీ కుడుముల సీనియస్ సన్నివేశాన్ని తనదైన శైలిలో వినోదాత్మకంగా చిత్రీకరించారు.. తన మొదటి రెండు సినిమాల్లో రెండు విభిన్నమైన సబ్జెక్టులను ప్రయత్నించిన వెంకీ మరోసారి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుతో వస్తున్నారు. టైటిల్ టీజర్ కట్‌లో తన మార్క్‌చూపించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# విన్యాసాలతో అదరగొట్టిన నారీమణులు

**మువ్వన్నెల జెండా ముచ్చటపడేలా.. ఎర్రకోట గర్వించేలా.. గణతంత్ర దినోత్సవ వేడుకలో.. త్రివిధ దళాలనూ మహిళలే ముందుండి నడిపిచ్చారు. గగుర్పొడిచే యుద్ధ విన్యాసాలతో.. రోమాలు నిక్కబోడుచుకునే కవాతుతో.. ప్రపంచ దేశాలకు భారత్‌ను అమే శక్తిగా చాటుతున్నారు ! దేశ భద్రతలో మేమేం తక్కువ కాదంటూ భారతీయులంతా ఉప్పొంగేలా చేస్తున్నారు..**

**త్రివిధ దళాలతో...** కర్తవ్యపథ్‌లో త్రివిధ దళాలు వేర్వేరుగా కవాతు చేయడం మనకు తెలిసిందే. కానీ ఈసారి మూడు దళాలూ కవాతు చేస్తున్నాయి. 144 మంది మహిళా బృందం ఒకేసారి మార్చ్ ఫాస్ట్‌కు సిద్ధమైంది. ఒక్కో దళంలో 48 మంది మహిళలు న్నారు. ఈ త్రివిధ దళానికి 26 ఏళ్ల కెప్టెన్ సంధ్య నాయకత్వం వహిస్తున్నారు.



2017 రిపబ్లిక్ డే పరేడ్ లో ఢిల్లీ డైరెక్టరేట్ నుంచి ఎన్‌సిసి క్యాడెట్‌గా పాల్గొన్న సంధ్య.. అదే ఆత్మవిశ్వాసంతో మూడుదళాలనీ నడిపించడానికి సిద్ధమవుతోంది. ఇందులో ఆర్మీ విభాగాన్ని నడిపిస్తున్న కెప్టెన్ శరణ్యారావు కర్ణాటక ప్రాంతంలోని కొడగు ప్రాంతం నుంచకి వచ్చారు. తల్లి లెక్చరర్. క్రీడల్లోనూ ముందుండే శరణ్య ఆల్‌రౌండర్.

**వాయుసేనతో....** స్క్వాడ్రన్ లీడర్ రష్మీఠాకూర్ నేతృత్వంలోని వైమానికదళం.. ప్రపంచ దేశాలకు భారత వైమానికి శక్తి సామర్థ్యాలనే కాదు మహిళాశక్తినీ చాటే ప్రయత్నం చేస్తోంది.



స్క్వాడ్రన్ లీడర్ సుమితాయాదవ్. ప్రతీతి అహ్లూవాలియా, కీర్తిరోహిల్ వంటి నిపుణులైన 15 మంది మహిళా పైలట్లు ఆకాశ విన్యాసాలు చేయనున్నారు. వీరంతా.. 29 ఫైటర్, 8 ట్రాన్స్‌పోర్ట్, 13 హెలీకాప్టర్‌స, ఒక హెరిటేజ్ విమానాన్ని ప్రదర్శించనున్నారు. వీరంతా.. 29 ఫైటర్, 8 ట్రాన్స్‌పోర్ట్, 13 హెలీకాప్టర్స్, ఒక హెరిటేజ్ విమానాన్ని ప్రదర్శించనున్నారు. 1971లో.. తూర్పు పాకిస్థాన్‌లో వేలాదిగా ఉల్కల్లాంటివి ఆకాశం నుంచి రాలడాన్ని అక్కడి సైనికులు గమనించారు. అవి గ్రహాంతరవాసులు ప్రయాణించే యూఎఫ్‌వోలు అయి ఉండొచ్చని కాసేపు భ్రమపడ్డారు. వాళ్లని అలా గందరగోళానికి గురిచేయడమే మన వైమానికదళం లక్ష్యం కూడా. అవి యూఎఫ్‌వోలు కాదు. పారాచూట్ల సాయంతో దిగిన మన సైనికులు. భారత్ నిర్వహించిన గొప్ప సైనిక ఆపరేషన్లలో ఇదీ ఒకటి. దీన్నే టాంగైల్ డ్రాప్ ఆపరేషన్ అంటారు. ఆనాటి ఆ విన్యాసాన్ని తిరిగి మన వాయుసైన్యం ప్రదర్శిస్తోంది.

**నౌకా దళంతో....** స్మగ్లింగ్, తీవ్రవాదుల చొరబాట్లకు అడ్డుకట్ట వేయడం, జాలర్ల భద్రత, సముద్ర జలాల పరిరక్షణ.. లాంటి ఎన్నో విధులు నిర్వర్తిస్తుంది. మన కోస్ట్‌గార్డ్ బృందం. ఆ భద్రతా బాధ్యతల్లో మహిళల పాత్రా కీలకమే. ఈసారి ఈ బృందాన్ని ముందుండి నడిపి స్తున్నారు అసిస్టెంట్ కమాండెంట్ చునౌతి శర్మ. గతంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి)లో భాగంగా కవాతు చేసిన ఈమె ఈసారి నాయకత్వ బాధ్యతలను చేపట్టారు. ఈ సారి ఈ పరేడ్ నాకు మరింత ప్రత్యేకం. ఒకప్పుడు సభ్యురాలిగా పాల్గొన్న చోటే సేనలను నడిపిస్తున్నా. మహిళా శక్తిని చాటడానికి ఇది మాకు మంచి అవకాశం. మావారు మేజర్ సరబ్‌జీత్ సింగ్.. ఇండియన్ ఆర్మీ సిక్కు దళానికి నేతృత్వం వహిస్తున్నారు. ఇలా ఇద్దరం నాయకత్వం వహిస్తుండటం గర్వంగానూ ఉంది అంటారు చునౌతి.



**బ్యాండ్‌లో శంఖం, నాదస్వరం...** రోమాలు నిక్కబోడుచుకునేలా మోగే మిలిటరీ బ్యాండ్, దానికి అనుగుణంగా సాగే కవాతు.. సాధారణంగా గణతంత్ర వేడుకల్లో కనిపించే దృశ్యమే ఇది! శంఖం, నాదస్వరం, నగాడా, డప్పు మొదలైన వాద్యాలతో పరేడ్ సాగింది. భారత చరిత్రలోనే తొలిసారిగా వీటిని మహిళలే వాయిస్తు న్నారు. దేశవ్యాప్తంగా వంద మంది మహిళా కళాకారులు ఈ బాధ్యతను తీసుకోవడమే కాదు. ఎముకలు కొరికే చలిలో సాధన చేశారు. మరో ప్రత్యేకత ఏంటంటే.. ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్‌నకూ తొలిసారిగా ఈశాన్య రాష్ట్రాల నుంచి ఆల్ గర్ల్ బ్యాండ్ పాల్గొననుంది. 15 ఏళ్లలోపు 45 మంది అమ్మాయిలు తమ సంప్రదాయ సంగీతం, నృత్యాలను ప్రదర్శిస్తూ, ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలను పరిచయం చేయడం వీరి ఉద్దేశం.



**కవాతులో జంటగా...** కుటుంబం నుంచి ఒక్కరు ఆ ఎర్రకోట ముందు నిలబడితేనే ఎంతో గర్వపడతారు. అలాంటిది భార్యాభర్తలిద్దరికీ ఆ అవకాశం వస్తే.. మేజర్ జెర్రీ బ్లెయిజ్, కెప్టెన్ సుప్రీతలు కర్తవ్యపథ్‌లో వేరువేరు దళాల తరపున ఒకేసారి చవాతులో పాల్గొంటున్నారు. గత జూన్‌లోనే వీరిద్దరికీ వివాహమైంది. ఈ ఏడాది మాకు దక్కిన గొప్ప అవకాశమిది. కలలో కూడా ఊహించలేదని చెబుతున్న సుప్రీతది కర్ణాటకలోని మైసూరు. తండ్రి తిరుమలేశ్ ఇన్‌స్పెక్టరు. ఎల్‌ఎల్‌బి చేసి ఎన్‌సిసిలో చేరిన ఈమె తండ్రి అందించిన స్ఫూర్తితో 2021లో భారత సైన్యంలో చేరారు. ప్రస్తుతం ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్నారు.



**వైద్య బృందంతో...** రక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వహించే క్రమంలో గాయాల పాలయ్యే జవానులెందరో! వారు కోలుకునేలా చేయడంలో మిలిటరీ వైద్య బృందం పడే శ్రమా ఎక్కువే. వారి కృషికీ ఈ గణతంత్ర వేడుకల్లో ప్రాధాన్యం దక్కింది. నర్సులు, వైద్యాధికారులు పాల్గొంటున్న వైద్య బృందానికి మేజర్ సృష్టి ఖుల్లర్ నేతృత్వం వహిస్తున్నారు. ఈవి పారాట్రూపర్, ఐ సర్జన్. సర్జికల్ పరికరాలను పట్టుకొనే చేత్తో ఈ సారి ఖడ్గాన్ని పట్టుకొని సేనలను నడపడం సవాలుతో కూడిన ఒక కొత్త అనుభూతి. నారీ శక్తిని చాటే అవకాశంగానూ భావిస్తున్నానంటారు సృష్టి. ❑



# ముఖానికి వ్యాయామం..



**ముప్పయ్యో పడిలోకి అడుగుపెట్టామో లేదో.. ముడతలు, వృద్ధాప్యఛాయలంటూ కంగారుపడే అమ్మాయిలెందరో. అందుకే క్రీములకు తెగ ఖర్చు పెట్టేస్తుంటాం. పూర్తిగా వాటిపైనే ఆధారపడక ఈ ఫేస్ ఎక్స్‌ర్‌సైజ్‌లనూ ప్రయత్నించమంటున్నారు నిపుణులు.**

- మెడ దగ్గర చర్మం ముడతలు పడినట్లు అనిపిస్తోందా? నెమ్మదిగా అది డబుల్ చిక్‌కీ దారి తీయొచ్చు. అలాంటప్పుడు.. నిటారుడగా నిల్చొని తలను వీలైనంత వెనక్కి వంచండి. నాలుకను పై పెదవికి ఆన్చి కొద్దిసేపు అలాగే ఉంచండి. మెడ నొప్పి అనిపించగానే యధాస్థితికి వచ్చేయాలి. ఇలారోజూ ఐదు సార్లు చేస్తే సరి.
- నుదుటిమీద గీతల్ని తగ్గించు కోవాలా? అయితే ఆశ్చర్యపోండి. ఏం లేదూ.. కళ్లను వీలైనంత పెద్దగా చేసి,వీలైనంత సేపు ఉంచండి. ఇలా రోజుకు 8–10 సార్లు చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.
- ఉబ్బిన కళ్లు, కంటి చివరన గీతలు.. వృద్ధా ప్యఛాయలకు సంకేతాలే. వీటిని తగ్గించాలంటే, మధ్య వేళ్లను కనుబొమ్మల వద్ద ఉంచి రెండు చూపుడు వేళ్లతో కను కొనలవద్ద ఒత్తినట్లుగా ఉంచాలి. తలను నిటారుగా ఉంచి, పైకి చూడటం, గట్టిగా కళ్లు మూయడం లాంటివి చేయాలి. ఇలా 6–10 సార్లు చేసి చూడండి. ఫలితం కనిపిస్తుంది.
- నోరు తెరచి పెదాలను లోపలికి ముడవాలి. తలను పైకెత్తి గడ్డం దగ్గర వేలితో గట్టిగా లాగి పట్టి ఉంచాలి. నెమ్మదిగా నోరు మూయడం తెరవడం చేయాలి. ఇలా అయిదుసార్లు చేశాక పళ్లు కనిపించకుండా నవ్వినట్లుగా చేయాలి. దీన్ని రోజూ అయిదారుసార్లు చేస్తే సరి. బుగ్గల దగ్గర సాగినట్లుగా తయారవుతున్న చర్మానికి చెక్ పెట్టేయొచ్చు. ❑

**చెలి చిట్కా** వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑

# పిల్లల్లో నిద్ర రుగ్మతలు -2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కాంప్లికేషన్స్ :** ఒంటరి తనాన్ని ఇష్టపడడం, అనవసరంగా బాధపడడం, నల్గురిలో వెళ్లాలంటే భయం, గాయపడతామన్న భయంతో ఆడుకోలేకపోవడం, ఎప్పుడూ టెన్షన్‌గా, కోపంగా ఉండడం, చిరాకు, అలసట, నిస్సత్తువ, జీర్ణకోశ సమస్యలు.ఆకలి సరిగా లేకపోవం వంటి కాంప్లికేషన్స్ ఉంటాయి. ఇవేగాక ఏకాగ్రత లేకపోవడం, చదువులో వెనుకబడిపోవడం, తెలివితేటలు తగ్గడం ఉంటుంది.

**నిర్ధారణ :** ఇఇజి పాలి సోమ్నాగ్రఫీ, మల్టీపుల్ స్లీప్ లాటెన్సీ టెస్ట్, యాక్టిగ్రఫీ, రక్తపరీక్షల ద్వారా నిద్ర రుగ్మతల్ని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు చికిత్స :** స్థిరమైన నిద్ర, ఆహారపు అలవాట్లను అనుసరించాలి. ఐరన్, ఫోలిక్ ఆసిడ్, విటమిన్ల లోపం లేకుండా చూడాలి. పిల్లల్లో భయాందోళనలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలి. బెడ్‌రూమ్ చీకటిగా ఉంచకుండా రాత్రిళ్లు బెడ్‌లైట్ ప్రక్కన సపోర్ట్ కోసం దిండు లేదా టెడ్డీబెర్ బొమ్మ ఉంచాలి. 10–30 నిమిషాలు నిద్రపోయే ముందు పిల్లలకి కేటాయించాలి. బెడ్ సౌకర్యవంతంగా ఉండాలి. రాత్రిళ్లు టి.వి. వీడియోగేమ్స్ సెల్ చూడకుండా వారికి మంచి కథలు, మంచి పద్ధతులు నేర్పించాలి. రాత్రిళ్ళు అధిక భోజనం, కాఫీ, టీలు, త్రాగించరాదు. వెచ్చని స్నానం, గ్లాసు గోరువెచ్చని పాలు త్రాగించాలి. ఎలర్జీ చికిత్స, సైకో సోమాటిక్ మానసిక చికిత్స, రిలాక్సేషన్ పద్ధతి, స్టిమ్యులస్ కంట్రోల్ థిరపీ, ఎక్స్‌ర్‌సైజ్‌లు చేయించడం మంచిది. నిద్రా సమస్యలు నెలపైన ఉంటే జాగ్రత్తగా గమనించి కారణాన్ని బట్టి సరిదిద్దవచ్చు. వారిలో ఆత్మ స్థైర్యాన్ని కల్గించి ఒత్తిడిని తగ్గించాలి. నిద్రపోయే అలవాట్లు ఒకరిలో ఉన్నట్లు మరొకరిలో ఉండవు కాబట్టి తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి.

**హోమియో చికిత్స:** బెల్లడోనా : చిన్న శబ్దాలకు కూడా మెలకువ వస్తుంది. అర్థరాత్రి ముందు నిద్ర సరిగా పట్టదు. ఆటలాడి అలిసిపోయినా నిద్రపట్టదు. కలవరింతలతో లేచి ఏడుస్తుంటారు. నిద్రలో మూలుగుతుంటారు. కాళ్ళు చేతులు అదురుతుంటాయి. నిద్రలో చెమటలు నుదటి మీద పడతాయి. నిద్రలో కదలడం, పళ్ళు నూరడం, గురక పెట్టడం ఉంటుంది.

**ఆర్స్ ఆల్బ్ :** భయాందోళనలు, అశాంతి, అస్థిమితం, నిద్రలో మాట్లాడడం, కాళ్ళు చేతులు ఆడించడం, ఒంటరిగా ఉండలేక అరవడం, బెడ్ వెట్టింగ్, గొణగడం, నిద్రలో నడవడం, లేచి కూర్చోవడం ఉంటుంది. తల్లి పక్కలో పడుకుంటేనే నిశ్చింతగా ఉంటారు. తల మీద చేతులు పెట్టుకొని నిద్రపోతుంటారు.

**బైరాటాకార్బ్ :** టాన్సిల్స్, ఎడినాయిడ్, సమస్యల వల్ల నిద్రపట్టక బాధపడుతుంటారు. నిద్రలో మాట్లాడడం, నవ్వడం, అరవడం ఉంటుంది. కండరాలు అదరడం,బిడియం, భయం, అశాంతితో అర్థరాత్రి వరకు నిద్ర పట్టిక దొర్లుతుంటారు. చదువు వంటపట్టదు. ఎవ్వరితో కలవరు. నిస్సత్తువుగా మొండిగా ఉంటారు. ఏదో ఒకటి తింటుంటే హాయిగా ఉండే పిల్లలకిది మంచి మందు.

**లైకోపోడియం :** పగలు ఎక్కువగా నిద్రపోయి రాత్రి నిద్రపోకుండా విసిగిస్తారు. వెల్లకిలా పడుకోబెడితేనే నిద్రరాదు. కలల్లో రక్తం మంటలు, నల్లని ఆకారాలు కన్పించి, తల్లిని, లేదా పక్కనున్న వారిని కాళ్లతో, చేతులతో తన్నడం, నిద్రలో ఉలిక్కిపడి ఏడ్వవడం, ఆకలి కావడం ఉంటుంది.



**ఫాస్పరస్ :..** వెలుతురు లేని గదిలో పడుకోలేరు. అటు ఇటు కదులుతుంటారు. తల ఆడిస్తూంటారు. ఆలస్యంగా నిద్రపోయి తెల్లవారే లేస్తారు. పగలు నిద్ర మత్తుగా ఉంటుంది. మధ్య మధ్య నిద్ర పట్టినా మెలకువ వస్తుంటుంది. నిద్రలో లేచి నడవడం మాట్లాడడం, భయాందోళనలు, ఉరుములు, చీకటిలో బెడ్ వెట్టంగ్, శ్వాసకోశ సమస్యలతో బాధపడే పిల్లలకిది ఇవ్వదగ్గ మందు.

ఇవేగాక నిద్ర రుగ్మతల్ని, లక్షణాల్ని బట్టి కాష్టికం, మూరియాటిక్ ఆసిడ్ కాలీఫాస్, ఫెర్రంమెట్, ఇగ్నేషియా, కాఫీ, ఆర్నికా, మాగ్ కార్బ్ మందుల్ని వాడుకోవచ్చు. ❑

# మురిపించే ముత్యాల నగలు

వెన్నెల కాంతుల్ని మురిపించే ముత్యాలంటే మనసు పడని మగువలుండరు. సాధారణంగా గుండ్రంగా, బియ్యపు గింజను పోలినవే మనకి ఎక్కువగా కనిపిస్తాయి. అయితే, ఇందుకు భిన్నంగా ఎన్నెన్నో ఆకృతులూ, రంగుల్లో కేశీ ముత్యాలు దొరుకుతాయి. ఇవి కూడా ఆల్చిప్పల్లోనే ముత్యంతో పాటూ రూపుదిద్దుకుంటాయట. ఇప్పుడు వీటిదే హవా. చవిపోగులూ, హారాలూ, బ్రేస్‌లెట్‌లూ.. ఒకటేమిటి అన్ని రకాల నగల్లోనూ ఇమిడిపోయి సందడి చేస్తున్నాయి. ఆధునిక యువతుల్ని మెప్పిస్తున్నాయి. వాటినోసారి మీరూ చూసేయండి.






















# చెక్క గరిటెలు వాసనొస్తుంటే.



చెక్క గరిటెలు చూడ్డానికి బాగుంటాయి. తేలి గ్గానూ ఉంటాయి. కానీ వాటి శుభ్రత విషయంలో కొన్ని అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకపోతే అవి వాసన వచ్చే అవకాశం ఉంది.

- పనయ్యాక చెక్క గరిటెల న్నింటినీ వేడినీటిలో వేసేయండి. అలాగే నాలుగైదు చుక్కల లిక్విడ్‌సోప్‌ని కూడా వేయండి. ఇలా చేయడం వల్ల కలప అదనపు నీటిని గ్రహించకుండా.. పట్టిఉన్న ఆహారపదార్థాలను కూడా సులభంగా వదిలిస్తుంది.
- చెక్క గరిటెలకు పట్టిఉన్న మొండిమరకలను వాసనను తొలగించడానికి, నిమ్మచెక్కతో బాగా రుద్దికడగాలి. బేకింగ్ సోడాలో కొద్దిగా నీటిని కలిపి పేస్టులా చేసి.. మరకలున్న చోట స్క్రబ్బర్‌తో లేదా మెత్తని స్పాంజ్‌తో రుద్ది గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే మరి.
- చెక్క గరిటెలను ఎక్కువ సేపు నానబెడితే.. పగలిపోతాయి. కడిగి.. నీడలో పొడిగా ఉన్న ప్రాంతంలో ఆరనివ్వాలి. తర్వాత మినరల్ ఆయిల్ లేదా ఫుడ్ గ్రేడ్ బీస్‌వాక్స్ కండిషన్ చేయాలి. ఇవి చెక్క తేమను కోల్పోకుండా కాపాడతాయి. ❑

# పంచముఖ ఆంజనేయస్వామి

ఆధ్యాత్మికం

శ్రీరామభక్తుడైన ఆంజనేయ స్వామిని స్మరిస్తే సకల భూత, ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. స్వామివారి ఆరాధనలో పంచముఖ ఆంజనేయస్వామి ప్రార్థనకు విశిష్టత వుంది. శ్రీ హనుమాన్ మాలా మంత్రాన్ని జనిస్తే అన్ని వ్యాధులు, పీడలు తొలగిపోతాయని పరాశర సంహితలోని ఆంజనేయచరిత్ర వివరిస్తోంది. ఐదు ముఖాల తో వుండే స్వామివారి ఒక్కొక్క ముఖానికి ఒక్కో గుణముంది. హనుమాన్ ప్రధానముఖంగా వుంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్టసిద్ధి కలుగుతుంది. నారసింహునికి అభీష్టసిద్ధి, గరుడునికి సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి వుంటుంది. కుడివైపు చివరన వుండు వరాహ ముఖం దానప్రపత్తిని ఎడమవైపు చివరన వుండే హయగ్రీవ ముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకనే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి.



తుంగభద్ర నదీతీరంలో స్వామి వారి కోసం తపస్సు ఆచరించిన శ్రీరాఘవేంద్రస్వామికి ఆంజనేయస్వామి పంచముఖ ఆంజనేయులుగా ప్రత్యక్షమైనట్లు తెలుస్తోంది. పంచముఖ హనుమాన్‌కు వున్న పదిచేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చేవిపత్తులనుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. ❑

# ఇవి ఆరోగ్య సిరి



రేగు పళ్లలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువ. వీటిలో విటమిన్ సి,కె, పొటాషియం అధికం. వీటితో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటివి దూరమవుతాయి. ఒత్తిడిగా ఉన్నప్పుడు నాలుగు పండ్లు తింటే ఫలితం ఉంటుంది. రేగులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. కాలేయం పని తీరును మెరుగుపరుస్తుంది. మనికి అవసరమయ్యే 24 రకాల అమైనో ఆమ్లాలలో 18 రేగులో లభిస్తాయట. వీటిల్లోని సుగుణాలు.. చర్మానికి మేలు చేస్తాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మలబద్ధకం ఉండదు. ఆకలిని పెంచుతుంది. నీరసంగా ఉన్నప్పుడు కొన్ని రేగు పళ్లు తిని చూడండి. వీటిల్లోని ఎనర్జీ బూస్టర్లు తక్షణ శక్తినిస్తాయి. పిల్లలకు చాలా మంచివి. మందమతులుగా ఉన్న పిల్లలచేత రోజూ కాసిన్ని రేగపండ్లు తినిపిస్తే బుద్ధి వికసిస్తుందట. ఈ చెట్టు ఆకులు, బెరడు, గింజల్లో కూడా ఔషధ గుణాలున్నాయి. ఆకు పసరును పండ్లకి పై పూతగా వాడితే త్వరగా తగ్గుతాయి. వీటిఓల్నాఇ క్యాల్షియం పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు కండరాలనూ, దంతాలనూఐ, ఎముకల్నీ దృఢంగా మారుస్తాయి. రక్తం శుద్ధి అవుతుంది. గొంతునొప్పిని, ఆస్తమా, కండరాల నొప్పిని తగ్గించే గుణం వీటిలో ఉంది. రేగు గింజలను పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.



**చెరకు గడలు...** దీనిలో గ్లూకోజ్ శాతం ఎక్కువ. శరీరంలో తేమ కోల్పోయినప్పుడు డీ హైడ్రేట్ అవుతుంది. ఈ గడల్లో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఇనుము, మాంగనీసు ఉంటాయి. ప్రొటీన్లూ ఎక్కువే. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లూ, మంట, నొప్పి వంటి సమస్యలతో బాధపడేవారు గ్లాసు చెరకు రసంలో కొద్దిగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ కలిపి తీసుకోవడం మంచిది. ఇవి శరీరంలోని రకరకాల ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ కూడా శుభ్రపడుతుంది. ❑

# రెండోరోజు చెలరేగిన రోహిత్‌సేన

## ఆటముగిసే సమయానికి 421/7

## 175 పరుగుల ఆధిక్యంలో భారత్




**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లండ్‌తోజరుగుతున్న తొలిటెస్టులో భారత్ పట్టుబిగించింది. రెండోరోజు ఆటపూర్తయ్యేసరికే ఏడు వికెట్ల నష్టానికి 421 పరుగులుచేసిన భారత్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తంగా తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది మంది బ్యాటింగ్‌చేయగా అందులో అశ్విన్‌మినహా మిగతా వారంతా రెండంకెల స్కోరుచేసారు. ముగ్గురు బ్యాటర్లు 80కిపైగా రన్స్‌చేసారు. భారత పిచ్‌లపై సత్తాచాటే లక్ష్యంతో ఏకంగా ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లను బరిలోకి దించిన ఇంగ్లీష్‌జట్టు రెండోరోజు పూర్తిగా తేలిపోయింది. పార్ట్‌టైమ్ స్పినర్ జోరూట్ ఆజట్టుకు ప్రధాన బౌలర్‌గా మారాడు. యశస్విజైస్వాల్, శ్రీకర్‌భరత్‌ను ఔట్‌చేసాడు. మిగిలిన బౌలర్లు వికెట్లకోసం తీవ్రంగాశ్రమించారు. తామ్ హార్ట్లీ 25 ఓవర్లలో 131 పరుగులు సమర్పించుకున్నాడు. రెహాన్ అహ్మాద్ 23 ఓవర్లలో 105 పరుగులు ఇచ్చాడు. ఓవర్‌నైట్ స్కోరు 119/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది.

వన్డే తరహాలో బ్యాటింగ్‌చేస్తున్న యశస్విజైస్వాల్ 80 పరుగులుచేసాడు. మరొక నాలుగు పరుగులు మాత్రమే జోడించి రూట్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు వెళ్లాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపూ గిల్ పేలవమైన ఫామ్ కొనసాగించాడు. 66 బంతుల్లో 23పరుగులుచేసి ఔట్ అయ్యాడు. తర్వాత రాహుల్,శ్రేయస్ అయ్యర్, ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. అయితే లంచ్‌నుంచి వచ్చిన కాసేపటికే భారత్‌కు మరోషాక్ తగిలింది. భారీషాట్‌కు యత్నించి అయ్యర్ 35 పరుగులకు ఔట్ అయ్యాడు. తర్వాత రవీంద్ర జడేజా వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరు బోర్డు పరుగులు పెట్టించాడు. టీబ్రేక్‌కంటే ముందే భారత్ ఇంగ్లండ్ స్కోరును దాటేసి ఆధిక్యంలోకి వచ్చింది. టీబ్రేక్‌కు ముందు రాహుల్ 86 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. భారత్ 309/5 తో నిలిచింది.

ఈస్థితిలో జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసిన రవీంద్రజడేజా శ్రీకర్‌భరత్ 41తో కలిసి ఆధిక్యం మరింత పెంచాడు. ఈక్రమంలోనే జడ్డూభయ్యా అర్ధశతకం చేసాడు. స్వల్ప వ్యవధిలోనే భరత్, అశ్విన్ రనౌట్ కావడంతో భారత్ ఒకదశలో ఏడు వికెట్లనష్టానికి 358 పరుగులుచేసింది. ఇక జడేజాకు తోడయిన అక్షర్‌పటేల్ ఇంగ్లీష్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఇద్దరూ8వ వికెట్‌కు అజేయంగా 63 పరకుగులుజోడించారు.

దీనితో భారత్ రెండోరోజు ఆటముగిసేసమయానికి 421/7తో నిలిచింది. క్రీజులో రవీంద్రజడేజా 81, అక్షర్ పటేల్35 పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం భారత్‌జట్టు 175 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్ హార్ట్లీ రెండు, జోరూట్ రెండు, జాక్ లీచ్‌ఒకటి, రెహాన్ అహ్మాద్ ఒకటి వికెట్లుతీసారు.



## సెమీస్‌లో జకోవిచ్‌కు షాక్

### ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ గెలుపు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరోసంచలనం నమోదయింది. ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు ఊహించని షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో డిఫెండింగ్ ఛాంపియన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. మెల్‌బోర్న్ పార్కులో జరిగిన హోరాహోరీపోరులో ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ చేతిలో ఓటమి చెందాడు. 6-1, 6-2, 6-7 స్కోరుతో సిన్నర్ గెలుపొందాడు. దాంతో ఈగ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెర్బియా స్టార్ జైత్రయాత్రకు బ్రేక్‌పడింది. సిన్నర్ దెబ్బతో 2195 రోజుల తర్వాత జకో తొలి ఓటమి ఎదుర్కొన్నాడు. పదిసార్లు ఛాంపియన్ అయిన జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓ పెన్ ఆటగాడిగా 22 ఏళ్ల సిన్నర్ చరిత్ర సృష్టించాడు. రెండో సెమీఫైనల్ డానిల్ మెద్వెవేద్ అలెగ్జాండర్ జ్వెరేవ్‌లు తలపడతారు. ఈ మ్యాచ్ విజేతతో సిన్నర్ టైటిల్‌పోరులో తలపడతాడు. దాంతో ఈసారి కొత్త ఛాంపియన్‌ట్రోఫీ తీసుకోవడం ఖాయమయిపోయింది. ప్రతిష్టాత్మక డేవిస్‌కప్ టోర్నీలో కూడా సిన్నర్ జకోవిచ్‌కు ముచ్చెమటలు పట్టించాడు. అప్పుడుకూడా సెమీస్‌లోనే నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌ను ఈస్టార్‌ప్లేయర్ ఓడించాడు. తద్వారా ఐటిపి ఫైనల్స్‌లో జకోచేతిలో ఎదురయిన ఓటమికి సిన్నర్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో ఇటలీని విజేతగా నిలిపాడు. దాంతో నలభై ఏండ్ల తర్వాత ఇటలీ డేవిస్‌కప్ ఛాంపియన్‌గా అవతరించింది.

## షోయబ్ మాలిక్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు!




**కరాచి:** పాకిస్థాన్‌మాజీ క్రికెటర్ షోయబ్‌మాలిక్ వివాదాల్లో చిక్కుకుంటున్నాడు. మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణలతో బంగ్లాదేశ్ ప్రీమియర్‌లీగ్ కాంట్రాక్టును నష్టపోయాడు. షోయబ్‌మాలిక్‌తో ఒప్పందాన్ని రద్దుచేసుకుంటున్నట్లు ఫ్రాంచైజీ ఫార్చ్యూన్ బరిషల్‌ప్రకటించింది. బంగ్లా లీగ్‌లో బరిషల్ ఫ్రాంచైజీ తరపున మాలిక్‌ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఖుల్నా రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షోయబ్ మాలిక్ ఆటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. స్పిన్ బౌలింగ్‌లో ఆతడు ఒకే ఓవర్‌లో మూడు నోబాల్స్ వేశాడు. దీనితో ఆతడు మ్యాచ్‌ఫిక్సింగ్‌తో ఇలాచేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. సాధారణంగా స్పిన్నర్లు నోబాల్స్ వేయడం చాలా అరుదుగా ఉంటుంది. కానీ ఒకే ఓవర్‌లోమూడు నోబాల్స్ వేయడం బంగ్లా ప్రీమియర్‌లీగ్‌లో కలకలం సృష్టించింది. నోబాల్స్ వివాదం నడుస్తున్న సమయంలో షోయబ్‌మాలిక్‌మెల్లగా జారుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు ప్రకటించి దుబాయ్‌కు వెళ్లిపోయాడని చెపుతున్నారు. మరోవైపు ఫార్చ్యూన్ ఆతడి కాంట్రాక్టును రద్దుచేసింది. షోయబ్ మాలిక్ ఆటపరంగానే కాకుండా వ్యక్తిగత నిర్ణయాలతోనూ విమర్శల పాలయ్యాడు. ఇటీవల మాలిక్ మూడో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సానియా మీర్జాను 2010లో ప్రేమించి పెళ్లిచేసుకున్న షోయబ్‌కు అప్పటికే రెండో వివాహం. తొలిభార్య ఆయేషా సిద్దికితో విడాకుల తర్వాత సానియాను పెళ్లిచేసుకున్నాడు. ఇపుడు మళ్లీ పాక్‌ప్రముఖనటి సనాజావేద్‌ను మాలిక్ పెళ్లిచేసుకున్నాడు. ఆమెకు సైతం ఇది రెండో వివాహం కావడం గమనార్హం.




## వెస్టిండీస్ వుమన్ క్రికెటర్లకు ఫీజులు పెంపు!

**పోర్ట్ ఆఫ్ ప్రిన్స్:** వెస్టిండీస్‌క్రికెట్‌లో కొత్తశకం మొదలయింది. ఇకపై మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్‌ఫీజు చెరల్లిస్తారు. శుక్రవారం వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు, వెస్టిండీస్‌ప్లేయర్లఅసోసియేషన్ చరిత్రాత్మక ఒపనపందంచేసుకున్నాయి. రానున్న నాలుగేళ్లలో ఇరువురికీ సమానంగా సొమ్ములు చెల్లించేందుకు వెస్టిండీస్ బోర్డు సిద్ధమైంది. 2023 అక్టోబరు ఒకటినుంచి 2027 సెప్టెంబరు 30వరకూ ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. జాతీయ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే మహిళా క్రికెటర్లకు ఇకపై సమాన ఫీజు చెల్లిస్తాం. కెప్టెన్లకు ఇతర సౌకర్యాలు కల్పిస్తాం. అంతర్జాతీయ వేదికలపై గెలిచిన ప్రైజ్‌మనీ, ప్రాంతీయ టోర్నీల్లో వచ్చిన నగదు బహుమతికి కూడా ఈ నియమం వర్తిస్తుంది. విండీస్ క్రికెట్‌లో ఇది చరిత్రాత్మకరోజు అని క్రికెట్‌పురోగతి దిశగా కీలకమైన అడుగు వేసామని, ఇకపై పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ఒకే ఫీజు అమలుచేస్తామని, విండీస్‌బోర్డు అధ్యక్షుడు కిశోర్ షాల్లో అన్నాడు. భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌బోర్డులు ఈక్వల్ పే రూల్‌ను అమలుచేస్తున్నాయి.

## సంతోషంతో కెవిన్ సింక్లెయిర్ గాల్లో పల్టీలు!



**బ్రిస్బేన్:** అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం మ్యాచ్ అంటే ఎవరికైనా స్పెషల్. బ్యాటర్ అయినా, బౌలర్ అయినా అందరికి మంచి ఉత్తేజం ఇస్తుంది. అర్ధసెంచరీ కొడితే హిటు. బౌలర్ అయితే వికెట్‌పడితే పట్టలేనంత సంతోషంతో ఉంటాడు. వెస్టిండీస్ బౌలర్లు అయితే తమదయిన స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకుంటారు. తాజాగా కరీబియన్ యువ స్పిన్నర్ కెవిన్ సింక్లెయిర్ అచ్చం అదేచేసాడు. ఉస్మాన్ ఖవాజాను టెస్టుల్లో తొలివికెట్‌గా ఔట్‌చేసాడు. సంతోషంతో గాల్లో రెండు పల్టీలు కొటి సంబరాలుచేసుకున్నాడు. అర్ధసెంచరీతో జోరుమీదున్న ఖవాజా 75 పరుగులవదనద కెవిన్ బౌలింగ్‌లో స్లిప్‌లో అలిక్ అథనాజే చేతికి చిక్కాడు. ఆక్షణం కెవిన్ గాల్లో తేలిపోయాడు. మైదానంలో పల్టీలు కొడుతూ సెలబ్రేట్‌చేసుకోవడం కెమేరాలో రికార్డయింది. ఆసీస్ గడ్డపై జరుగుతున్న తొలి టెస్టులో చిత్తుగా ఓడిన వెస్టిండీస్ రెండో టెస్టులో పోరాటంచేస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ ఓపెనర్లు క్రెగ్ బ్రాత్‌వైట్, నరైన్‌చందర్‌పాల్‌లు ఆచితూచి ఆడుతున్నారు. ఒకరు మూడు మరొకరు నాలుగుపరుగులేచేసారు. ప్రస్తుతం విండీస్ 35 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆధిక్యానికి మరో 22 పరుగులమొందే తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసాడు. రెండోరోజు మూడో సెషన్‌లో 289 పరుగులవదనద నాథన్ లియాన్ తొమ్మిదవ ఇకెట్‌గా వెనుదిరగ్గానే ఆతడు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేస్తున్నట్లు తెలిపాడు. ఇంకా 14 ఓవర్ల ఆట ఉన్నందున రెండుమూడు వికెట్లుతీసి విండీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని కమిన్స్ ఆలోచన. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 311 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.

## పన్నుపరిమితి ఐదు లక్షలకు పెంచాలన్న డిమాండ్

### కొత్తబడ్జెట్‌లో నిర్మలమ్మ తాయిలాలపై ఆశలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2024-25ను సమర్పించనున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఈ సారి మధ్యంతర బడ్జెట్‌పై ఆచితూచి వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించడంతో పాటు పన్ను ప్రయోజనాల రూపంలో కొంత ఉపశమనాన్ని ప్రకటించాలని ప్రజలు భావిస్తున్నారు. ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణాన్ని ఎలా నియంత్రిస్తారు అనే దానిపై అందరి దృష్టి ఉంది. ఈ సారి బడ్జెట్‌లో వీటిపై నిర్ణయాలు తీసుకుంటే సామాన్యులకు మేలు జరుగుతుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు అవేంటో చూద్దాం. ప్రస్తుత పన్ను శ్లాబ్‌లో వ్యక్తి గత పన్ను చెల్లింపుదారులకు రూ.3 లక్షల ప్రాథమిక మినహాయింపు పరిమితి ఉంది. దీని అర్థం ఈ పరిమితి కంటే తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవలసిన అవసరం లేదు. రాబోయే బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని కేంద్రం రూ.5 లక్షలకు పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేలనుంచి రూ.లక్ష వరకు రెట్టింపు చేయాలని పన్ను చెల్లింపు దారులు భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెరుగుతున్న జీవన వ్యయం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కోసం ప్రామాణిక మినహాయింపు పరిమితిని రెట్టింపు చేయాలని వాదన కూడా ఉంది. భారత్ తన ఆర్థిక లోటు లక్ష్యాన్ని 50.7 బేసిస్ పాయింట్ల మేర అంటే దాదాపు రూ.9.07 లక్షల కోట్లు తగ్గించుకోవచ్చని అంచనా. కేంద్ర ప్రభుత్వం మూలధన వ్యయాన్ని కొనసాగిస్తూ సంక్షేమ వ్యయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఉపాధి, గృహనిర్మాణంపై దృష్టిపెట్టే అవకాశం ఉన్నట్లు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. అయితే ఈ సారి మధ్యంతర బడ్జెట్ కావడంతో ఈ మేరకు నిర్ణయాలపై కొంత సందిగ్ధం ఏర్పడనుందని కొందరు చెబుతున్నారు.




### 40శాతం వాటా సాధించిన బైజూస్ రంజన్..

**ముంబై, జనవరి 26:** బైజూస్‌కు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో పాటు చట్టపరమైన చర్యలు కంపెనీ విలువను అమాంతం పాతాళానికి తీసుకొచ్చాయి. కరోనా కాలంలో స్కూళ్లు మూతపడడం పెద్ద వ్యాపార అవకాశాన్ని కల్పించడంతో కంపెనీ విపరీతంగా కొత్త కొనుగోళ్లకు దిగింది. విదేశాలకు కూడా విస్తరించిన వేళ కంపెనీ లాభదాయకతను అందుకోవడంలో మాత్రం వెనక పడింది. దీంతో వేల సంఖ్యలో ఉద్యోగులను కూడా తొలగించిన విషయంవిదితమే. కొన్ని నెలల కిందట ఉద్యోగుల వేతనాలు చెల్లించేందుకు వ్యవస్థాపకుడు ఏకంగా తన సొంత ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టాల్సిన పరిస్థితికి కంపెనీ దిగజారింది. కంపెనీ వ్యాపారాన్ని నడిపించేందుకు అవసరమైన ఫండ్స్ లభించకపోవడంతో బైజూస్ అల్లాడిపోతోంది. ఈ వారం కంపెనీ తన 2022 ఆర్థిక ఫలితాలను అత్యంత జాప్యం తర్వాత ప్రకటించింది. వేగంగా విస్తరించాలని, మార్కెట్ విలువను పెంచుకోవాలని చేసిన అడ్వర్టైజింగ్, ప్రమోషన్ ఖర్చులు కంపెనీ వద్ద ఉన్న నగదు నిల్వలను వేగంగా కరిగించేశాయి. ఇలాంటి క్రమంలోనే మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్‌గ్రూప్ చైర్మన్ రంజన్‌భాయ్ రంగంలోకి దిగారు.




వివాదంలో ఉన్న యుఎస్ ఆధారిత డేవిడ్‌సన్ కెంప్‌నర్ కేపిటల్ మేనేజ్‌మెంట్ ఆకాష్ ఎడ్యుకేషన్‌లో కలిగి ఉన్న నాన్-పెర్ఫార్మింగ్ బాండ్‌లను కొనుగోలు చేయడానికి బైజూస్ 2023లో దాదాపు రూ.1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. ఈ పెట్టుబడి ద్వారా ఆకాష్ షేర్లలో రంజన్ భాయ్ 40 శాతం వాటాను పొందారు. ప్రస్తు తం బైజూస్ క్యాష్ కౌ అయిన ఆకాష్ కంపెనీలో కీలక వాటాదారుగా మారడం మణిపాల్ సంస్థకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. వాస్తవానికి 2021లో ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌ని బైజూస్‌కు చెందిన బైజు రవీంద్రన్ 950మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. కానీ ఇప్పుడు రంజన్ భాయ్‌తో 750 మిలియన్ డాలర్ల విలువ అంచనా విలువతో షేర్ల మార్పిడి జరిపారు. ప్రస్తుతం రంజన్‌భాయ్ ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లో 40శాతం వాటాతో అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉన్నారు.

### వంటనూనె ధరలు తగ్గింపు దిశగా కేంద్రం..

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం తర్వాత పెరిగిన వంటనూనె ధరలు ఇప్పటికీ అధికంగానే కొనసాగుతున్నాయి. దేశ ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా కుక్కింగ్ ఆయిల్స్ రేట్ల తగ్గుదలకు అనుగుణంగా తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాలని భారత ప్రభుత్వం వంట నూనె తయారీ సంస్థలను ఆదేశించింది. అయితే ఇది వెంటనే సాధ్యం కాదని వంట నూనెల కంపెనీలు ప్రభుత్వానికి వెల్లడించినట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. ఆవాల పంట కోతలు ప్రారంభమయ్యే మార్చి వరకు చిల్లర ధరల తగ్గింపు సాధ్యం కాదని పరిశ్రమల నిర్వాహ కులు పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యధికంగా వెజిటబుల్ ఆయిల్స్ దిగుమతి చేసుకునే దేశం భారత్ కావడం విశేషం. శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని గతేడాది జూన్‌లో 17.5శాతం నుంచి 12.5శాతానికి తగ్గించారు. ఇండియా ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటుంది. అర్జెంటీనా నుంచి సోయాబీన్‌తో సహా తక్కువమొత్తంలో క్రూడ్ సాఫ్ట్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుంది. అలాగే దేశం ఉక్రెయిన్, రష్యా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. సోయాబీన్, సన్‌ఫ్లవర్, పామాయిల్ వంటి నూనెలపై ఎంఆర్‌పిని అంతర్జాతీయంగా ధరలు తగ్గినంతగా తగ్గించలేదని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# వాణిజ్యం

## విద్యుత్ వాహన రంగంపైనే చైనా కంపెనీల ఫోకస్: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 26:** అంతర్జాతీయ వాణిజ్యంపై నియంత్రణలు లేకపోతే, చైనా వాహన తయారీ సంస్థలు ఇతర దేశాల వ్యాపారాన్ని పూర్తిగా కొల్లగొడతాయని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. పరోక్షంగా విద్యుత్ వాహన రంగంలో బివైడి వంటిచైనా సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు బివైడి ప్రణాళికలు రచిస్తున్న తరుణంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. టెస్లాతో పోలిస్తే బివైడి తక్కువ ధరకే విద్యుత్ కార్లను తీసుకొస్తోంది. గత త్రైమాసికంలో టెస్లాను అధిగమించి అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించిన సంస్థగా నిలిచింది. పోటీని తట్టుకునేందుకు టెస్లా భారీస్థాయిలో ధరల్ని తగ్గించినప్పటికీ, అగ్రస్థానాన్ని నిలబెట్టుకోలేకపోయింది. చైనా కార్ల కంపెనీలు ఆ దేశం వెలుపల మంచి విజయాన్ని అందుకుంటాయని అనలిస్ట్‌లతో జరిగిన సమావేశంలో మస్క్ అన్నారు. అంతర్జాతీయంగా వాణిజ్య నియంత్రణలు లేకపోతే ప్రపంచవ్యాప్తంగా ఇతర కంపెనీల వ్యాపారాన్ని అవి పూర్తిగా కొల్లగొడతాయని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు ఇప్పటికీ తమకు ఎలాంటి అవకాశాలు కనిపించడం లేదని మస్క్ అన్నారు. తమ సూపర్‌ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ఇతర కంపెనీలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీని సైతం ఆఫర్ చేయడానికి సుముఖంగా ఉన్నామన్నారు. తమకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర సాంకేతికతల లైసెన్స్ ఇవ్వడానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్వచ్ఛ ఇంధన విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. టెస్లా కార్లకు చైనాలో క్రమంలో గిరాకీ క్షీణిస్తోంది. నాయకులు, అధికారులు ఈ కార్లను వాడడంపై ప్రభుత్వం ఆంక్షలు విధించడమే అందుకు కారణం. ఫలితంగా టెస్లా పలు దఫాల్లో ధరల్ని గణనీయంగా తగ్గించింది. అయినప్పటికీ బివైడి నుంచి ఎదురవుతున్న పోటీని మాత్రం అధిగమించలేకపోయింది. ఐరోపా దేశాల్లోనూ ధరల్ని కుదించాల్సి వచ్చింది.




## లక్ష అమ్మకాలు దాటిన 'మారుతి ఫ్రాక్స్'

**ముంబై, జనవరి 26:** దేశీయ దిగ్గజ ఆటోమొబైల్ తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా తన ఫ్రాంక్స్ మోడల్ అమ్మకాలలో కీలక మైలు రాయికి చేరుకుంది. ఫ్రాంక్‌మోడల్ విడుదల చేసిన 10 నెలల కాలంలో రికార్డు స్థాయిలో దాదాపు ఒక లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను నమోదు చేసినట్లు తాజాగా ప్రకటించింది. ఈ మోడల్‌ను కంపెనీ ఏప్రిల్ 24, 2023న ఇండియా మార్కెట్లోకి విడుదల చేసింది. కేవలం 10నెలల్లో లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను జరిపి ఇండస్ట్రీ రికార్డుగా నిలిచిందని అధికారులు తెలిపారు. సెమీ కండక్టర్ కొరత ఉన్నప్పటికీ కూడా కస్టమర్లకు సమయానికి డెలివరీ చేశామని, ఈ మోడల్ కస్టమర్లలో ఎక్కువగా 35యేళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారని కంపెనీ తెలిపింది. ఫ్రాంక్ ప్రస్తుతం ఎస్‌యువి మార్కెట్లో 12శాతం వాటాను కలిగిఉంది. ప్రారంభంలో మార్కెట్ వాటా 17 ఉండగా, ఇది 30 శాతానికి చేరుకుంది. ఇప్పటి వరకు కంపెనీ దాదాపు 9వేల యూనిట్ల ఫ్రాంక్ మోడళ్లను లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ మార్కెట్లకు ఎగుమతి చేసింది. అలాగే బాలెనో మోడల్‌అమ్మకాలు కూడా ఐదు శాతానికిపైగా పెరిగాయని అధికారులు పేర్కొన్నారు.




## అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలకు యేడాది

**ముంబై, జనవరి 26:** అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి యేడాది గడిచింది. దేశ స్టాక్ మార్కెట్లో తీవ్ర కుదుపునకు కారణమైన ఈ ఉదంతంతో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు భారీ పతనాన్ని చవిచూశాయి. పదింటిలో ఇప్పటికీ ఏడు సంస్థల షేర్లు మునుపటితో పోలిస్తే దిగువనే ట్రేడవుతున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల డేటా ప్రకారం, హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ముందు రూ.19.23 లక్షలకోట్ల వద్ద అదానీ గ్రూప్ మార్కెట్ విలువ రికార్డు గరిష్టానికి చేరింది. 2024 జనవరి 24న స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి ఈ విలువ రూ.14.52 లక్షల కోట్లుగా ఉంది. అంటే గరిష్టం నుంచి ఇంకా 24 శాతం పుంజుకోవాల్సి ఉంది. అదానీ గ్రూప్‌లోని మొత్తం పది నమోదిత సంస్థల్లో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అంబుజా సిమెంట్స్ షేర్ల ధరలు మాత్రమే మునుపటి స్థాయికి చేరాయి. గత యేడాది వ్యవధిలో అదానీ పవర్ 89శాతం, అదానీ పోర్ట్స్ 47శాతం, అంబుజా సిమెంట్స్ షేర్లు 5శాతం రాణించాయి. మిగిలిన కంపెనీల షేర్లన్నీ ఇంకా దిగువ స్థాయిల్లోనే ట్రేడవుతున్నాయి. 2024 జనవరి 24 ముగింపు ధరలను పరిగణనలోకి తీసుకుంటే అదానీ టోటల్ గ్యాస్ షేర్లు 74శాతం, అదానీ విల్మర్ 38శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 15శాతంచ అదానీ గ్రీన్ ఎనర్జీ 14శాతం, ఎన్‌డిటివి 6శాతం, ఎసిసి 4శాతం మేర పుంజుకోవాల్సి ఉంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబి దర్యాప్తు, ఆరోపణలపై ఇతర సంస్థల విచారణ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల వంటి పరిణామాలూ షేర్లు కనిష్టాల నుంచి పుంజుకోవడానికి దోహదం చేశాయి. హిండెన్‌బర్గ్ ఆరోపణలు గత యేడది వ్యవధిలో తమని మరింత దృఢంగా మార్చాయని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఈ అనుభవం తమకు విలువైన పాఠాలు నేర్పిందని తాజాగా ఒక నివేదిక పేర్కొన్నారు. సాధారణంగా షార్ట్ సెల్లర్ల ఆరోపణలు కేవలం ఫైనాన్షియల్ మార్కెట్లకు మాత్రమే పరిమితమవుతాయన్నారు. కానీ అదానీ గ్రూపుపై వచ్చినవి మాత్రం రాజకీయ రంగు కూడా పులుముకున్నాయని ఆరోపించారు. నిరాధార ఆరోపణల వల్ల వేలాదిమంది రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోవడం తనను తీవ్రంగా బాధించిందని గౌతమ్ అదానీ అన్నారు. తమపై ఆరోపణలు గుప్పించిన వారి ప్రణాళికలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదన్నారు. లేదంటే దేశంలో చాలా కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులపై పెను ప్రభావం ఉండేదని వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు తమకు కొత్త కాదని, ఇకపై ఆగుతాయన్న భ్రమలోనూ లేమని చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.